# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శనివారం | 15-11-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:288 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## ప్రముఖ నటి కామిని కౌశల్ కన్నుమూత

ముంబై: 1946లో క్లాసిక్ “నీచా నగర్” సినిమాతో తన కెరీర్‌ను ప్రారంభించి, 2022 వరకు అనేక చిత్రాలలో నటించిన హిందీ సినిమా తొలి మహిళా తారలలో ఒకరైన నటి కామిని కౌశల్ముంబైలోని తన ఇంట్లో మరణించారని కుటుంబ సన్నిహితురాలు ఒకరు తెలిపారు. ఆమె వయసు 98 సంవత్సరాలు. ఒకప్పుడు పరిశ్రమలో అత్యధిక పారితోషికం పొందిన నటీమణులు, కౌశల్ దిలీప్ కుమార్, దేవ్ ఆనంద్, రాజ్ కపూర్ త్రయం సరసన నటించారు.




## తెలంగాణను వణికిస్తున్న
# చలి పులి

- చలికి గజగజ వణుకుతున్న ఉమ్మడి ఆదిలాబాద్
- తిర్యాణిలో 8.2 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రత
- రాష్ట్రంలోని 29 జిల్లాల్లో పెరిగిన చలి తీవ్రత
- రానున్న మూడు రోజుల్లో మరింత పెరగనున్న చలి

హైదరాబాద్,నవంబర్14,(నిజం చెప్తుతాం)
తెలంగాణ రాష్ట్రం చలితో గజగజ వణికిపోతోంది. ముఖ్యంగా అడవుల జిల్లాగా పేరున్న ఉమ్మడి ఆదిలాబాద్‌పై చలి పంజా విసురుతోంది. రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రత కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని తిర్యాణి మండలంలో 8.2 డిగ్రీలుగా నమోదైంది. గత కొద్ది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు నమోదైన వివరాల ప్రకారం తిర్యాణి తర్వాత రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో 9.1 డిగ్రీలు, ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలో 9.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్
# ఘన విజయం

- మాగంటి సునీతపై నవీన్ యాదవ్ జయకేతనం
- 24,729 ఓట్ల మెజార్టీతో నవీన్ యాదవ్ ఘన విజయం
- తొలి రౌండ్ నుంచి చివరి రౌండ్ వరకు కాంగ్రెస్ ఆధిపత్యం
- ఈసీ నుంచి వెలువడిన అధికారిక ప్రకటన




హైదరాబాద్,నవంబర్14,(నిజం చెప్తుతాం)
అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో అధికార కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేసింది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తన సమీప ప్రత్యర్థి, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఓట్ల లెక్కింపు ప్రారంభమైన తొలి రౌండ్ నుంచి చివరి వరకు నవీన్ యాదవ్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శిస్తూ ఏకపక్ష విజయాన్ని నమోదు చేశారు. శుక్రవారం జరిగిన ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు 98,988 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు 74,259 ఓట్లు పోలయ్యాయి. భారతీయ జనతా పార్టీ అభ్యర్థి దీపక్ రెడ్డి 17,061 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. లెక్కింపు ప్రక్రియలో ఏ దశలోనూ బీఆర్ఎస్ అభ్యర్థి కాంగ్రెస్‌కు పోటీ ఇవ్వలేకపోయారు. రౌండ్ రౌండ్‌కు మెజార్టీని పెంచుకుంటూ నవీన్ యాదవ్ తన గెలుపును సులభతరం చేసుకున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన ఈ కీలక ఉప ఎన్నికలో విజయం సాధించడం కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. ఈ గెలుపు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రాజకీయంగా మరింత బలాన్ని చేకూర్చింది.ఫలితాలు వెలువడిన వెంటనే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరాల్లో మునిగిపోయారు.



## రాహుల్ గాంధీకి
# 95వ ఓటమి

- అవార్డులు ఉంటే అన్నీ ఆయనకే దక్కేవి!: బీజేపీ నేత ఎద్దేవా
- రాహుల్ గాంధీ కీలక స్థానాన్ని చేపట్టినప్పటి నుంచి కాంగ్రెస్ 95 సార్లు ఓడిందన్న మాలవీయ

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలమైంది. దేశవ్యాప్తంగా జరిగిన పలు ఉప ఎన్నికల్లోనూ ఆశించిన ఫలితాలు సాధించలేకపోయింది. అయితే, తెలంగాణలోని జూబ్లీహిల్స్, రాజస్థాన్‌లోని అంటా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహాఘట్‌బంధన్ ఓటమి పాలుకావడమే కాకుండా, కాంగ్రెస్ కేవలం 5 స్థానాలకే పరిమితమైంది.




## ప్రజలు అద్భుత
# తీర్పు ఇచ్చారు

- వికసిత్ భారత్‌పై విశ్వాసం పెట్టుకున్నారన్న అమిత్ షా
- కూటమి ప్రభుత్వం పట్ల విశ్వాసంతో ప్రజలు గెలిపించారన్న జైశంకర్

న్యూఢిల్లీ,నవంబర్14,(నిజం చెప్తుతాం:)
బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తదితరులు ‘ఎక్స్’ వేదికగా స్పందించారు. రాష్ట్ర ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారని ప్రధానమంత్రి మోదీ పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రయోజనాల కోసంపోరాటం
# కొనసాగిస్తాం

- జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ ఓటమిపై స్పందించిన కేటీఆర్
- కార్యకర్తలు, మాగంటి సునీత ఎంతో కష్టపడ్డారన్న కేటీఆర్
- ఉప ఎన్నిక ఎలా జరిగిందో అందరికీ తెలుసని వ్యాఖ్య
- రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాడుతున్నది కేవలం బీఆర్ఎస్సే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,నవంబర్14,(నిజం చెప్తుతాం)
జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ ప్రయోజనాల కోసం ప్రతిపక్షంగా తమ పాత్రను కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. నిర్విరామంగా కృషి చేసిన కేసీఆర్ బృందానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో కష్టాలకోర్చి పనిచేసిన కార్యకర్తలకు ఆయన నమస్సులందించారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ గెలుపొందాలని స్థానిక నాయకత్వం ఎంతో శ్రమించిందని ఆయన కొనియాడారు. రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయం తామేనని ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ఇకపై ప్రజా సమస్యలపై తమ పార్టీ పోరాటం చేస్తుందని ఆయన ఉద్ఘాటించారు. వ్యక్తిగత సమస్యలు ఉన్నప్పటికీ పార్టీ కోసం కార్యకర్తలు, నాయకులు ఎంతో ఉత్సాహంగా పనిచేశారని కేటీఆర్ అన్నారు.

## ఏపీలో భారీ పెట్టుబడులకు
# రిలయెన్స్ గ్రీన్ సిగ్నల్

- సీఐఐ సదస్సులో రిలయెన్స్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు భేటీ
- రాష్ట్రంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు రిలయెన్స్ అంగీకారం
- ఏఐ డేటా సెంటర్, సోలార్ ప్లాంట్, ఫుడ్ పార్క్ ఏర్పాటుకు ప్రకటన



అమరావతి,నవరంబర్14,(నిజం చెప్తుతాం)
ఆంధ్రప్రదేశ్‌లో భారీ పెట్టుబడులు పెట్టేందుకు రిలయెన్స్ ఇండస్ట్రీస్ ముందుకొచ్చింది. విశాఖ నగరంలో సీఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో రిలయెన్స్ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ భేటీ అనంతరం రాష్ట్రంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్, సోలార్ పవర్ ప్లాంట్, గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది.రిలయెన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎంఎస్ ప్రసాద్, ఆర్ఐఎల్ సౌతిండియా మెంటార్ మాధవరావు ముఖ్యమంత్రితో భేటీ అయి రాష్ట్రంలో పెట్టుబడులపై కీలక అంశాలను చర్చించారు.గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఉన్న రిలయెన్స్ ఏఐ డేటా సెంటర్‌కు అనుబంధంగా ఏపీలో ఈ సెంటర్ పనిచేస్తుంది. ఈ రెండు కేంద్రాలతో ఆసియాలోనే అత్యంత బలమైన ఏఐ నెట్‌వర్క్‌లలో ఒకటిగా రిలయెన్స్ అవతరించనుంది.



## భారత్‌తో భాగస్వామ్యం
# ప్రపంచానికే లాభం

- భారత్‌తో భాగస్వామ్యం ప్రపంచానికి మేలు చేస్తుందన్న పీయూష్ గోయల్
- విశాఖ సీఐఐ సదస్సులో పాల్గొన్న కేంద్ర మంత్రి, సీఎం చంద్రబాబు

బలమైన ఆర్థిక బంధాలను ఏర్పరుచుకుంటున్న తరుణంలో భారత్‌తో భాగస్వామ్యం కావడం ద్వారా ప్రపంచ దేశాలు ఎంతో ప్రయోజనం పొందుతాయని, ఇది ప్రపంచవ్యాప్తంగా ఉమ్మడి శ్రేయస్సుకు దారితీస్తుందని కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. శుక్రవారం విశాఖపట్నంలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు.

## ఏపీలో వ్యాక్సిన్
# తయారీ యూనిట్

### కీలక రంగాలపై మంత్రి నారా లోకేశ్ ఫోకస్



ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామిక ప్రగతి పథంలో పరుగులు పెట్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ విశాఖపట్నం కేంద్రంగా పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహించారు. వ్యాక్సిన్ల తయారీ నుంచి అత్యాధునిక రక్షణ పరికరాలు, పునరుత్పాదక ఇంధనం, డేటా సెంటర్ల వరకు కీలక రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా ఈ చర్చలు జరిగాయి.

## ఈ గెలుపు మరింత బాధ్యతను పెంచింది

- కేసీఆర్ రాజకీయాల్లో క్రియాశీలకంగా లేనందువల్ల ఆయన గురించి మాట్లాడబోనన్న రేవంత్
- కేటీఆర్‌కు అహంకారం పోలేదని, హరీశ్ రావు అసహనం తగ్గించుకోవాలని సూచన
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,నవంబర్14,(నిజం చెప్తుతాం)
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు తమ బాధ్యతను మరింతగా పెంచిందని అన్నారు. రెండేళ్లు పూర్తి చేసుకున్న తమ పాలనకు ప్రజలు ఆమోదం తెలిపారని పేర్కొన్నారు.కేసీఆర్ క్రియాశీలకంగా లేరు..రాజకీయాల్లో కేసీఆర్ క్రియాశీలకంగా లేనందున తాను ఆయన గురించి మాట్లాడనని స్పష్టం చేశారు. ఆరోగ్యం అంతంత మాత్రంగా ఉన్న నాయకుడిని విమర్శించడం భావ్యం కాదని అన్నారు.

# గ్రామీణ అభివృద్ధికి సహకార బ్యాంకు ఆకర్షణీయమైన పథకాలు

సంస్థాన్ నారాయణపురం,నవంబర్14,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో సహకార దినోత్సవం జరుపుకున్నారు.గ్రామీణ ప్రజలకు ఆర్థిక సహాయం,సామాజిక అసమానతలను తగ్గించడం ఎన్డిసిసిబి ముఖ్య ఉద్దేశం అని వారు తెలియజేశారు.సహకార దినోత్సవ సందర్భంగా తమ సంస్థ ఇతర సంస్థల కంటే కూడా ఎక్కువ వడ్డీ రేటుతో అందిస్తున్న పథకం సహకార కుబేర డిపాజిట్ స్కీం 222 రోజులకు 7.65 శాతం వడ్డీ.సీనియర్ సిటిజన్లు 8.15 శాతం వడ్డీ అందిస్తున్నారు.బంగారంపై వేగవంతమైన రుణ సేవలు,హౌసింగ్ లోన్,పథకం ద్వారా గరిష్ట రూపాయలు 40 లక్షల వరకు రుణ సౌకర్యం అందుబాటులో ఉందని తెలిపారు. బ్యాంకులో ఏటీఎం,లాకర్,యూపీఐ, సౌకర్యాలు అందిస్తున్నామని తెలియజేశారు.ఈ సదుపాయాలను గ్రామీణ ప్రజల




వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని బ్రాంచ్ మేనేజర్ శేఖర్ రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది సుష్మ,కర్ణ శ్రీ, గోల్డ్ అప్రైజర్ కూరెళ్ళ జలందర చారి,తదితరులు,పాల్గొన్నారు.

# బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అన్నదనం

**- గాదే రాజు-నాగమణి దంపతులు**

చౌటుప్పల్,నవంబర్14(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం చిన్నకోండూరు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో నవంబర్14 బాలల దినోత్సవ సందర్భంగా గ్రామానికి చెందిన బిజెపి 8 వ బూత్ ఇన్చార్జ్ గాదె రాజు-నాగమణి దంపతులు విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.పాఠశాల యజమాన్యం బాలల దినోత్సవ సందర్భంగా రాజుని అడగగానే వెంటనే స్పందించి ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.అనంతరం రాజు మాట్లాడుతూ.. భావితరాలకు ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎంతోమంది ఉన్నత స్థానాలకు ఎదిగారని,అలాగే మీరు కూడా ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానానికి చేరాలని కోరారు.అంతేకాకుండా తన నలుగురు పిల్లల్ని కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నానని తెలిపారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని తెలిపారు.అదేవిధంగా చిన్న కొండూరు గ్రామ ప్రజలకు మరియు విద్యార్థులకు ఎల్లవేళలా అండగా ఉంటారని తెలియజేశారు.రేపటి భవిష్యత్తు విద్యార్థులతోనే ఉంటుందని



అన్నారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి గాదే రాజు నాగమణి దంపతులకు శాలువా కప్పి సన్మానించారు.అనంతరం రమాదేవి మాట్లాడుతూ.. బాలల దినోత్సవ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు అన్నదనం చేయాలని కోరగానే స్పందించిన గాదె రాజు నాగమణిలకు కృతజ్ఞతలు తెలిపారు.గాదె రాజు మాట్లాడిన మాటలకు విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానానికి చేరాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో భూదాన్ పోచంపల్లి

**-అస్తవ్యస్తంగా డ్రైనేజీలు**

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 14 (నిజం చెపుతాం):-పోచంపల్లి పట్టణం సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. 5వ వార్డ్ మహమ్మాయి కాలనీల్లో డ్రైనేజీ నిర్మాణాలు లేకపోవడంతో రహదారిపైకి మురుగునీరు పారుతోంది.పట్టణంలో మూడు దశాబ్దాలుగా డ్రైనేజీ సమస్య యధాతథంగానే ఉంది. కాలనీలో డ్రైనేజీ నిండి బురద కుంటగా మారి దుర్వాసన వెదజల్లుతూ దోమల బెడదతో ప్రజలు తీవ్ర అనారోగ్యం బారినపడుతున్నారు. ఇళ్ల మధ్యన డ్రైనేజీ బురదగుంట ఉండడంతో తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వెంటనే తొలగించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే పలుచోట్ల వీధిలైట్లు వెలగకపోవడంతో అంధకారంలో మగ్గుతున్నాయి. చెత్తను తొలగించాలని అధికారులకు ఎన్నిమార్లు మొరపెట్టుకున్నా.. పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. కాలనీల్లో ప్రజా సమస్యలపై వినతి పత్రాన్ని తయారు చేసి 102 ఇళ్లకు వెళ్లి వారి సంతకాల సేకరణ చేశారు. సమస్యను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్కు ఆంజన్ రెడ్డిని కలిసి





వినతి పత్రాన్ని అందజేశారు. అయితే మున్సిపల్ అధికారి అంజన్ రెడ్డి స్పందిస్తూ త్వరలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్, స్థానికులు చెరిపల్లి అమర్నాథ్, వల్లాల రమేష్, సిరిమల్లె వెంకటేష్, రామస్వామి, గుండేటి వెంకటేశం, వేముల పరమేష్, బొమ్మ సత్యనారాయణ, అమృతం సత్యనారాయణ, సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు..

# చౌటుప్పల్‌లో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు





**- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపు**

**- సంబరాలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

చౌటుప్పల్,నవంబర్13(నిజం చెపుతాం):జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా చౌటుప్పల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించి,బాణాసంచ కాల్చి,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మునుగోడు ఎన్నికలు ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు లు మాట్లాడుతూ.. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనకు ప్రజలు పట్టం కట్టారని,ఇది ప్రతిపక్షాలకు చెంప పెట్టని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటైన రెండు సంవత్సరాల కాలంలో అర్హులైన అందరికీ రేషన్ కార్డులు, సన్నబియ్యం,ఇందిరమ్మ ఇళ్ళు,రైతులకు మద్దతు ధర మరియు 60 వేలు ఉద్యోగాలు,ఉచిత విద్యుత్,రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రజా ప్రభుత్వమని తెలియజేశారు.ఇదేవిధంగా రానున్న అన్ని స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉబ్బు భద్రయ్య,మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్,మున్సిపాలిటీ అధ్యక్షులు అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,మాజీ కౌన్సిలర్లు కొయ్యడ సైదులు గౌడ్,బాబా షరీఫ్,బొడిగె అరుణ బాలకృష్ణ గౌడ్,సందగళ్ళ విజయ సతీష్ గౌడ్,కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి,షాదిఖాన చైర్మన్ ఎండి కరీం,మాజీ మున్సిపాలిటీ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్ నాయకులు ఆవుల యేసు యాదవ్,పాక చిరంజీవి యాదవ్,జాల శ్రీకాంత్ యాదవ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్,బొంగు జంగయ్య గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్ గౌడ్,ఎండీ గౌస్ ఖాన్,చెరుకు లింగుస్వామి గౌడ్,బత్తుల విప్లవ్ గౌడ్,పెద్దగోని రమేష్ గౌడ్,అశ్విన్ గౌడ్,చెంచాల శ్రీనివాస్,అర్థ వెంకట్ రెడ్డి, మలిగె మల్లేష్,కంచరకుంట్ల రాంరెడ్డి,పస్తాం గంగారాములు,బండమీది వెంకటేశం,మారగోని శేఖర్, బండమీద ఎల్లయ్య,మీసాల శ్రీకాంత్,నల్ల నరసింహ,బొమ్మిని సాయిరాం,మాదని గోపాల్,గోపనబోయిన మహేష్,బొంగు శ్రీను,వెంకటేష్ తొర్పునురి రవి గౌడ్,ఎస్.కె చాంద్ పాషా,వర్కల రాము,దొనకొండ కృష్ణ,పబ్బతి వెంకటేశం,ఎజాస్ పాషా,ఆవుల రాజు యాదవ్,ఆవుల గణేష్,కానుగు శేఖర్,యాదవ సంఘం నాయకులు చిలకల శ్రీనివాస్ యాదవ్,నల్ల పర్వతాలు యాదవ్,వంటల రవి యాదవ్,మస్తాన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాన్‌లో కాంగ్రెస్ పార్టీ సంబరాలు

సంస్థాన్ నారాయణపురం,నవంబర్14,(నిజం చెపుతాం): జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు టపాకుల పేల్చిన కాంగ్రెస్ జెండాలను పట్టుకుని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.ముఖ్యమంత్రి ఏ నుమల రేవంత్ రెడ్డి నాయకత్వంలో,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతూ ఆశీర్వదించి జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలు బానసంచాలు కాల్చుతు హర్షం ప్రకటించారు.ఇది రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలు చూపించిన ఆదరణ మద్దతుకు నిదర్శనమని ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాల కృష్ణ,మాట్లాడుతూ చెప్పారు.ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి ఏపూరి సతీష్,సీనియర్ నాయకులు కుక్కల నరసింహ,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిలువేరు శంకర్,ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు,ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ డైరెక్టర్ పానుగోతు బాలు నాయక్,సీనియర్ నాయకులు సుర్వి



ముత్యాలు,యూత్ కాంగ్రెస్ నాయకులు నాతి లక్ష్మణ్,రేవనపల్లి గోపాల్,సింగం కృష్ణ,అంతటి స్వామి గౌడ్,గుత్తా శేఖర్ రెడ్డి,గునిగంటి రాజు గౌడ్,దేవరకొండ పిచ్చయ్య,రామావత్ లాల్ సింగ్,కోర్ర గౌన్యా,అబ్బనగోని వంశీ యాదవ్,ఎండి యూసఫ్ ఖాన్, ఉప్పల రాజయ్య,నేరేడు నరసింహ,చిలువేరు పాల అంజయ్య,గొల్లూరి బిక్షంసాగర్,పెద్దగోని వెంకటయ్య,మాజీ వార్డు సభ్యులు ఎండి ముస్తఫా ఖాన్,ఎండి సాజిద్ ఖాన్,బొమ్మరబోయిన రవికుమార్,ఏపూరి శివయ్య,దుర్గం వీరయ్య,తదితరులు,పాల్గొ నారు.

# చదువుతోనే జీవితాలలో మార్పు సాధ్యం



**- ఏనుగు మమతా కర్ణాకర్ రెడ్డి**

ఆత్మకూర్(ఎం) నవంబర్ 14(నిజం చెపుతాం) పల్లెర్ల గ్రామంలో ఎస్సీ కాలనీ ఉన్న ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బెంచిలు అందజేసిన ఏనుగు మమతా కర్ణాకర్ రెడ్డి టై బెల్టు ఐడి కార్డు అందజేసిన సామ లలిత నల్లారెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ చదువుతోనే అందరి జీవితాలలో మార్పు సాధ్యమవుతుందని విద్యార్థులు మంచిగా చదివి పాఠశాలకు మంచి పేరు తేవాలని తల్లితండ్రులు పిల్లలను బాగా చదివించాలి అన్నారు అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు ఏనుగు మమతా కర్ణాకర్ రెడ్డిని లలిత నల్లారెడ్డిని శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు శంకర్ రజిత మానస, గ్రామ నాయకులు దశరథ రెడ్డి,కృష్ణారెడ్డి, వెంకన్న,విజయ్, సహదేవ, నగేష్, మల్లేష్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాలదారులకు నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం

చౌటుప్పల్,నవంబర్14(నిజం చెపుతాం) చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వామి నిత్య అన్నప్రసాద కార్యక్రమములో బాగంగా అయ్యప్ప స్వామి మలాదరులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమము నిర్వహించడం జరుగుతుంది.శుక్రవారం 4వ రోజు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఉసర్తి లక్ష్మీ-మోహన్ కృష్ణ దంపతులు,వారి కుమార్తెలు భవిష్య,నెహస్వి,కృషిక లు అన్నప్రసాద వితరణ కార్యక్రమము నిర్వహించారు.అయ్యప్ప మాలదారులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం





నిర్వహించడం వారి పూర్వ జన్మ సుప్రూతం అని,వారి అదృష్టంగా భావించారు.వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలని,అయురా ఆరోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు మరియు శివదీక్ష మాలదారులు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో అన్న సంతర్పణ నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ గౌడ్,సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్,కళ్ళెం నాగరాజు గౌడ్,చెవగొని మహేష్ గౌడ్,వరగంటి వెంకటేష్ గౌడ్,స్వాములు మార్గం శేఖర్ యాదవ్,అందొజు సన్నిధ్ చారి, పోల్దాస్ రాజు,చెరుకు రాము గౌడ్,దాసరి మురళి స్వామి, చెవగొని గణేష్ గౌడ్,బందరపు శివ గౌడ్,చెరుకు చైతన్య,తోర్పునూరి సాయి,సాయిలు గౌడ్ మరియు ఆలయం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి,ఆలయం కమిటి సభ్యులు,చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిసర రాజకీయ నాయకులు,పారిశ్రామిక వేత్తలు,తదితరులు పాల్గొన్నారు.

# చందన స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం



చౌటుప్పల్,నవంబర్14 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని చందన పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ జయంతి మరియు బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి,కేక్ కట్ చేసి వేడుకను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐశ్వర్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రముఖ దంత వైద్యులు పాశం శివకుమార్ విచ్చేశారు.ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. పిల్లలకు శుభాకాంక్షలు చెప్పి దంతాలకు సంబంధించిన కొన్ని సూచనలు ఇచ్చారు.ప్రతిరోజు రెండుసార్లు పళ్ళు తోముకోవాలన్నారు.దంత సంరక్షణ ఎలా తీసుకోవాలో,దంత సమస్యలను అశ్రద్ధ వహించొద్దని,జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని,పిల్లలకు చిన్నప్పటినుండే వారి గమ్యాలకు చేరుకోవడానికి నిర్దిష్ట ప్రణాళిక వేసుకొని ఆచరించాలని తెలియజేశారు.విద్యార్థులు తప్పక పరిశుభ్రతను పాటించాలని తెలియజేశారు.తర్వాత పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి మాట్లాడుతూ... నెహ్రూ బాల్యం నుండి ప్రధానిగా ఎలా ఎదిగారని,ఆయన 17 సంవత్సరాలు ప్రధానిగా పనిచేశారని,ఆయన మన దేశానికి విశేషమైన సేవలు అందించారని, ఆయన స్ఫూర్తిగా తీసుకొని పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిల్లల మనసు తెల్లకాగితం వంటిదని మనం వారికి ఏది నేర్పితే అది నేర్చుకుంటారని,మనం వేసిన ముద్ర అలాగే ఉంటుందని అదే ఆచరిస్తారన్నారు.కాబట్టి పిల్లలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయినిలు కే.స్వప్న,పద్మ,అర్చన,జి.స్వప్న, గీత,జగదీశ్వరి,దీప, లావణ్య,ఉష,తేజ,సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



# నవంబర్ 17న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- బోయ లింగస్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి**

చౌటుప్పల్,నవంబర్14(నిజం చెపుతాం): భారత దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీ.ఆర్ గవాయి మీద జరిగిన దాడిని నిరసిస్తూ నవంబర్ 17 తేదీన మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ పేరిట లక్షలాది ప్రజలతో మహా ర్యాలీ కార్యక్రమం జంతర్



మంతర్ వేదికగా ఉంటుందిని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ఈ కార్యక్రమాలో భారత రాజ్యాంగాన్ని గౌరవించే ప్రజాస్వామిక వాదులంతా పెద్ద ఎత్తున ఢిల్లీకి తరలిరావాలని కోరారు.అలాగే గవాయ్ పై దాడి చేసిన వ్యక్తిపై రాజ ద్రోహం కేసు వెంటనే నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నామని,గవాయి మీద జరిగిన దాడి భారత రాజ్యాంగం మీద జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు.

# పేదలకు దేవుడిచ్చిన వరం సీఎం రిలీఫ్ ఫండు

మునుగోడు నవంబర్ 14 (నిజం న్యూస్): శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ద్వారా మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కును గ్రామ పెద్ద మనుషుల ద్వారా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. లబ్ధిదారుడు జిట్టగోని రాములు తండ్రి ఎల్లయ్య మరణించగా కుమారుడు అయిన జిట్టగోని మల్లేష్ కి 26,000/- వేల రూపాయలు చెక్కును గ్రామ పెద్దల సమక్షంలో అందజేస్తున్న రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాదగోని రాజేష్ గౌడ్ అందజేశారు...



# పేద కుటుంబ వివాహానికి బియ్యం అందజేత


సంస్థాన్ నారాయణపురం,నవంబర్14,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండలం వెంకంబావితండ నిరుపేద కుటుంబానికి చెందిన కరంటోతు రాజు,అనారోగ్య కారణం వలన చనిపోయారు.వారి కుటుంబ సభ్యులు కరంటోతు రాజీ,అలియాస్ చిట్టి ఏకైక కుమార్తె గాయత్రి,సందీప్ కుమార్,వివాహము జరుగుతున్నది.ఈ నేపథ్యంలో వెంకంబావి తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సర్పంచుల ఫోరం మండల ఉపాధ్యక్షులు పానుగోతు పాండురంగ నాయక్,శోభ దంపతుల కుమారులు పిటిఎన్ సేవా ట్రస్టు చైర్మన్ పానుగోతు తరుణ్ నాయక్ పానుగోతు ఆకాష్ రాజ్,వారి వివాహానికి ఒక క్వింటాల్(100)కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో



వారి కుటుంబ సభ్యులు రమావత్ లక్ష్మణ్,నునావ త్ ఘాన్షి రామ్,కమలమ్మ, రాజు,పవన్ తేజ,చరణ్,కేసి,ఉప్పల ఆంజనేయులు,లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న చలి.... జాగ్రత్తలు తీసుకోవాలి

**- జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ రవి రథోడ్**




మహబూబాబాద్, నవంబర్.14.టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)చలితీవ్రత క్రమంగా పెరుగుతోందని ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయని రాత్రి వేళ పొగ మంచుతో కూడిన గాలులు వీస్తున్నాయన్నారు. రానున్న రోజుల్లో చలితీవ్రత మరింత పెరిగే అవకాశం ఉండడంతో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నట్టు జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ రవి రథోడ్ నేడు ఒక ప్రకటన లో తెలిపారు ముఖ్యంగా జలులు, దగ్గు, జ్వరం, శ్వాస సంబంధిత సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉందని, ఈ నేపథ్యంలో ముఖ్యంగా వృద్ధులు, చిన్నారుల ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలని ఎందుకంటే వారిలో రోగ నిరోదక శక్తి తక్కువగా ఉంటుందని తెలిపారు చలికాలంలో వచ్చే వ్యాధులుచలి కారణంగా జ్వరం, వంటిపై దద్దుర్లు రావచ్చు. దగ్గు, ముక్కు కారడం, శ్వాస సంబంధిత సమస్య లు, గొంతు నొప్పి, తుమ్ములు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి లక్షణాలు ఉన్న చిన్నారుల ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ ఏర్పడి నిమోనియా బారిన పడే అవకాశం ఉందని, గాలిద్వారా సూక్ష్మ జీవులు శరీరంలో ప్రవేశించి తెల్ల రక్తకణాలను నిర్వీర్యం చేయడంతో రోగ నిరోధక శక్తి తగ్గుతుంది కాబట్టి ప్రజలు జాగ్రతలు పాటించాలని తెలిపారు చిన్న పిల్లలు వెచ్చగా ఉండటానికి స్వెటర్లు వేసి చెవులకు వెచ్చదనం కోసం టోపి పెట్టాలన్నారు. వీలైతే కాళ్లకు చేతులకు సాక్సులు, గ్లౌస్ లు వేయాలని నెలల వయసు గల చిన్నారులను తల్లి పొత్తిళ్లలో పడుకోబెట్టాలని, ఉదయం పూట ఎండలో ఉంచాలని చిన్నారులతో ఉదయం ప్రయాణాలు చేయొద్దని, పిల్లలకు అవసరమైన అన్ని టీకాలు ఇప్పించాలని, రాత్రి వేళల్లో చల్లగాలి రాకుండా ఇంట్లో కిటికిలు తలుపులు మూసి వేసి వెచ్చదనం కోసం వేడి నిచ్చే హైవోల్టేజీ బల్బులను వేయాలని, ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు వాడకూడదని కాచి చల్లార్చిన నీటిని తాగించాలని. వేడి వేడి ఆహార పదార్థాలను తినిపించాలని, కూల్డ్రింక్స్, ఇతర తినుబండారాలకు దూరంగా ఉంచాలని ఆయన తెలిపారు.

# మహిళా సంఘాలను బలోపేతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- సెర్ప్ కార్యకలాపాల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**

రామగుండం నవంబర్ 14, (నిజం న్యూస్)జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేయాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సెర్ఫ్ కార్యకలాపాల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,మహిళ సంఘాలు బలోపేతం ఏవిధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని,ప్రతి మహిళా సంఘం ఆదాయ మార్గాలు పెంచుకునేందుకు కృషి చేయాలని అన్నారు. నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం బ్యాంకు లింకేజీ రుణాల లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు.మహిళా సంఘాల ద్వారా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేలా చూడాలని అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ లో ఎంట్రీ చేయాలని అన్నారు. బ్యాంకు లింకేజీ,స్త్రీ నిధి రుణాల రికవరి వసూలు 100%



చేయాలని,జిల్లాలో ఎన్.పి.ఏ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరైన లబ్దిదారులకు బ్యాంకు లింకేజీ రుణాల అందించాలని,ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించేందుకు సహకరించాలని అన్నారు. స్త్రీనిధి రుణాల పంపిణీలో రాష్ట్రంలోని ప్రథమ స్థానంలో పెద్దపల్లి జిల్లా నిలిచినందుకు ఏపిఎం, డిపిఎం లను కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జి గ్రామీణ అభివృద్ధి అధికారి నరేందర్,అదనపు డిఆర్డిఓ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా.. అవగాహన కార్యక్రమాలు




రామగుండం నవంబర్ 14,( నిజం న్యూస్)ప్రపంచ మధుమేహ దినోత్సవం (వరల్డ్ డయాబెటిస్ డే )సందర్భంగా,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాగినేడు మరియు రాఘవపూర్ లో అవగాహన కార్యక్రమాలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. వాణిశ్రీ నేతృత్వంలో.. నిర్వహించబడినాయి.ఈ సందర్భంగా..జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. వాణిశ్రీ మాట్లాడుతూ, మధుమేహం కేసులు పెరుగుతున్న నేపథ్యంలో..ప్రతి కుటుంబం,ప్రతి వ్యక్తి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరమని పేర్కొన్నారు.ఆరోగ్యకరమైన రేపటి కోసం-కలిసికట్టుగా అవగాహన మరియు కార్యాచరణతో మధుమేహాన్ని జయించుదాం అన్న నినాదంతో, మధుమేహ నియంత్రణ,నివారణ మరియు చికిత్సపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు వైద్య ఆరోగ్య శాఖ పలు కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు.జనాభా మొత్తం ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించేందుకు మధుమేహంపై సమగ్ర జాగ్రత్తలు,సరైన ఆహారపు అలవాట్లు, నియమిత వ్యాయామం మరియు కాలానుగుణ ఆరోగ్య పరీక్షలు అత్యంత కీలకమని ఆమె అన్నారు.అదేవిధంగా,అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా మధుమేహ పరీక్షలు నిర్వహించబడుతున్నాయని,మధుమేహం నిర్ధారణ అయిన వారికి తగిన మందులు ఉచితంగా అందించబడతాయి అని తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో.. ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆర్.రాజమౌళి, డాక్టర్ బి.శ్రీరాములు, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, వైద్య అధికారి డా. లక్ష్మీ భవానీ,రాగినేడు వైద్య అధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్, రాఘవపూర్ వైద్య అధికారి డాక్టర్ మమత,జిల్లా ఎన్సిడి కోఆర్డినేటర్ టి. రాజేశం, మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండకట్టాలి





**- సిపిఎం పట్టణ కార్యదర్శి బానోత్, సీతారాం నాయక్**

మహబూబాబాద్,నవంబర్,14,టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్)పట్టణంలో లోని భూ పోరాట కంద్రంలో దర్శనం మంజుల అధ్యక్షతన నిర్వహించిన సీపీఎం పార్టీ, 4,5 శాఖ సమావేశంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోత్, సీతారాం నాయక్ గారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కులాల మతాల మధ్య వైరుద్యం పెంచి మతోన్మాదన్ని పెంచి పోసిస్తున్నదని అన్నారు ప్రతి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చినా హామీలను అమలుచేయకుండా మతోన్మాద ఏజండా లను ముందుకు తీసుకొస్తూ ఇండియా పాకిస్తాన్ యుద్ధం అంటూ బీహార్ బెంగాల్ ఎన్నికల్లో లబ్దికొరకై ఆపరేషన్ సిందూరం అంటున్నారని అన్నారు రాష్టంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అరకొరగా అమలు చేస్తున్నదని అన్నారు రాష్టంలో ఇందిరమ్మ ఇండ్లలో ఇంటిజాగా పట్టాలు లేనివారికి ఇండ్లు రాదని చెప్పటం నిజమైన అర్హులను ప్రభుత్వ పథకాలు రాకుండా అర్హులను అన్యాయం చేస్తున్నారని అధికారులు సమగ్రసర్వే చేసి న్యాయం చేయాలనీ డిమాండ్ చేసారు రాష్టంలో పింఛన్ రాక చాలా మంది ప్రజలు అర్హులు అధికారుల కార్యాలయం చుట్టూ తురుగుతున్నారని ఇంతవరకు పింఛన్ లను ప్రభుత్వం ఇవ్వకపోవడం దారుణమని విమర్శించారు వెంటన్నే ప్రభుత్వం పింఛన్లు పంజూరి చేయాలనీ డిమాండ్ చేసార 2014నుండి ఇప్పటివరకు ఇప్పటివరకు ఇండ్లు కట్టుకున్న ఇంటి యజమానికి యజమాని ధ్రువీకరణ పత్రం కానీ ఇంటి నెంబర్ ఇవ్వకపోవడంతో కరెంట్ మీటర్స్ లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు వెంటన్నే అధికారులు ఇల్లు కట్టుకున్న వాళ్లకు ఇంటి నెంబర్ లు ఇవ్వాలని డిమాండ్ చేసారు గత 3సం నుండి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూ మాపియా చేతుల్లో ఖాబ్జాకు గురిఅయిన ప్రభుత్వ భూమిని గుర్తించి భూ పోరాటం నిర్వహించి ఇండ్లు లేని నీరు పేదలను ఇంటిస్థలాలు ఇచ్చిన ఘనత సిపిఎం పార్టీ దే అన్నారు అనేక అక్రమ కేసులు పెట్టి ప్రజలను పార్టీ నాయకులను జైలుకు పంపిన ఎత్తిన జండాను దింపకుండా పోరాటాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు ప్రభుత్వం అధికారులు వెంటన్నే పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలని డిమాండ్ చేసారు లేని వెడల ప్రజా అగ్రహానికి గురికాక తప్పదాని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో శాఖ కార్యదర్శి లు నల్లమాస బేబీ, బైగళ్ల ప్రియాంక,పార్టీ సభ్యులు సానుభూతి పరులు ప్రజలు

# ఖని: ప్రధాన చౌరస్తాలో.. బిజెపి శ్రేణుల సంబరాలు





**- బీహార్ రాష్ట్ర ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సందర్భంగా..**

రామగుండం నవంబర్ 14, (నిజం న్యూస్)బీహార్ రాష్ట్ర సాధారణ ఎన్నికల్లో..ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా.. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సెంట్రల్ ఫిలిం బోర్డ్ సెన్సార్ మెంబర్ మాతంగి రేణుక ఆధ్వర్యంలో.. పటాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి పెద్దపల్లి జిల్లా కార్యదర్శి,మాజీ కార్పొరేటర్ సోమారపు లావణ్య మాట్లాడుతూ,జంగల్ రాజ్ ఆర్జెడి మహా ఘట్ బంధన్ యొక్క మోసపూరిత హామీలను గుర్తించి కర్రు కాల్చి వాతపెట్టిన బీహార్ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ రాహుల్ గాంధీ నాయకత్వానికి మరియు కాంగ్రెస్ పార్టీకి ఈ ఫలితాలు చెంపపెట్టు లాంటి అని తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి సర్కార్ పై ఆ హామీల అమలుకై ఒత్తిడి తెచ్చి,ప్రజలకు న్యాయం చేసే విషయంలో..మా భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో..బిజెపి పెద్దపెల్లి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్, సీనియర్ నాయకులు మహావాది రామన్న, మాజీ కార్పొరేటర్ దాసరి శ్రీనివాస్,మాజీ మండల అధ్యక్షులు మామిడి సంపత్,అడ్డూరి రాజేష్, గోపగాని నవీన్,మంద శ్రీనివాస్ మరియు నాయకులు కుమ్మరి మల్లేష్,సంపత్,అశోక్ గార్లు తదితరులు పాల్గొన్నారు.

# బిట్స్ స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**- ముఖ్య అతిథిగా భూపాలపల్లి సీ.ఐ నరేష్**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) నవంబర్ 14: భూపాలపల్లి కేంద్రంలోని బాలాజి ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక భూపాలపల్లి సీ.ఐ నరేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీ.ఐ నరేష్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, వారే దేశానికి భవిష్యత్తు, వారి కలలను సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. బాలల దినోత్సవ ప్రాముఖ్యతను గుర్చి పాఠశాల పిన్సిపాల్ శ్రీనివాస చారి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం పిల్లలందరినీ ఎంతగానో అలరించింది. వారిలో ఆనందాన్ని మరియు ఉత్సాహాన్ని నింపింది. ఈ పిల్లల దినోత్సవ వేడుకలు పిల్లలకు మరపురాని అనుభూతి





అందించాయి. అలాగే పాఠశాలలో "స్వయం పాలన దినోత్సవం" నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఏ.రాజేంద్రప్రసాద్ రెడ్డి, ఏ.ఓ రాజేందర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ నాయకుడి సహకారంతో గుంత పూడ్చివేత

జడ్చర్ల నవంబర్ 14, (నిజం చెపుతాం) గత కొన్ని రోజుల కింద పడిన వర్షాలకు నేతాజీ చౌరస్తా దగ్గర పెద్ద గుంతపడి వాన దారులకు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని జనసేన నాయకుడు అమరవాది ప్రభు తన సోషల్ మీడియాలో ఫోటోలు పోస్ట్ చేయగా పోస్ట్ పెట్టిన దాని గురించి స్పందించి శుక్రవారం దానిని క్లియర్ చేయించిన కాంగ్రెస్ యువ నాయకుడు తూడి అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జనసేన నాయకుడు అమరవాది ప్రభు





# ఘనంగా నెహ్రూ జయంతి

భారత దేశపు తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 136వ జయంతి సందర్భంగా శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి సూచన మేరకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి దేశానికి వారు చేసిన సేవలను స్మరించుకుంటూ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ బుర్ల వెంకటయ్య , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేందర్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ టౌన్ వెజ్ ప్రెసిడెంట్ చాగంటి రఘు , మార్కెట్ డైరెక్టర్లు కాజా అల్లిముద్దీన్, రాజు నాయక్ , లక్ష్మణ్ , తుంగ రఘు , మాజీ ఎంపిటిసి లక్ష్మమ్మ , గ్యాంగ్య నాయక్ , గోపాల్ నాయక్ , రమేష్ యాదవ్, వెంకటేష్ ,రాధికా , సీనియర్ మహిళా నాయకులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది




# 15వ తారీఖున సదరు ఉత్సవాలు రావాలని డి.ఎస్.పి ఆహ్వానించిన యాదవ సంఘం నాయకులు


జడ్చర్ల నవంబర్ 14, (నిజం చెపుతాం) పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో ఈ నెల 15న జడ్చర్ల యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగానే సదరు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఈ ఉత్సవాలకు డి.ఎస్.పి వెంకటేశ్వర్లుని మహబూబ్ నగర్ డీఎస్పీ కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రికను అందించి సదరు ఉత్సవాలకు హాజరుకావాలని యాదవ సంఘం ఆధ్వర్యంలో కోరారు,. ఈ కార్యక్రమంలో సదర్ కమిటీ అధ్యక్షుడు బండిగిరి యాదవ్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్ సంఘం సీనియర్ నాయకులు విశ్వేశ్వర్ యాదవ్ శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# మానుకోట అల్లరికి అడ్డగా మారుతుందా!!!







మహబూబాబాద్,నవంబర్,14,టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్) మానుకోట పట్టణంలో అంచెలు అంచెలుగ పెరిగిపోతున్న అల్లర్లు గత కొంతకాలం నుండి సాయంత్రం 7 దాటితే మహిళలు బయటకు రావాలంటే భయపడిపోతున్నారు యువకులు మత్తు పదార్థాలకు బానిసలై చీకటి పడితే చాలు చిల్లర పనులకు శ్రీకారం చుడుతున్నారు సొంత పనుల మీద బయటకు వచ్చిన అమ్మాయిలపై ఇష్టమున్న కామెంట్స్ చేస్తున్నారు ముఖ్యంగా ఆర్టీసి బస్ స్టాండ్ సమీపంలో రైల్వే స్టేషన్ ప్రాంతంలో కోర్టు సమీపంలో ఇటువంటి అల్లరి మొకలకు అడ్డాగా మారింది రాత్రి అయితే మహిళలకు రక్షణ లేకుండా పోయింది అత్యవసర పనుల మీద ఎక్కడికన్నా ప్రయాణించాలన్న మహిళలు భయపడిపోతున్నారు రోజురోజుకు మత్తు పానీయాలకు మాదకద్రవ్యాలకు యువత బనిసైపోతుంది అంచెలు అంచే లుగా మానుకోటలో క్రైమ్ రేటు పెరుగుతూనే ఉంది ప్రభుత్వం మాదకద్రవ్యాలు నిర్మూలించే దిశగా వెళ్తుంటే మానుకోట మాత్రం మత్తు మాఫియాగా మారింది మానుకోటలో ఏ ఒక్క వైన్స్ కు పార్కింగ్ ఏరియా లేదు అయినా పర్మిట్ రూములకు పర్మిషన్ ఇచ్చారు వైన్స్ ముందు రాకపోకలకు ఎంత ఇబ్బందిగా మారినా చూసి చూడనట్టు సాగిపోతున్న అధికారులు పట్టణ పరిసరాలలో వందల కెమెరాలు ఉన్న పదుల సంఖ్యలో మాత్రమే పనిచేస్తాయి అయినా పట్టించుకోని సార్లు ఎన్నిసార్లు విన్నవించుకున్నా మానుకోట నడిబొడ్డున వీధి దీపాలు వెలగవు ఎక్కడ చూసినా గుంటల రోడ్లు ఎన్ని ప్రమాదాలు జరిగిన పరామర్శించడానికి వెళ్తారు కానీ బాగు చేసే పని మాత్రం చేయరు ఎమ్మెల్యే ఎంపీ జిల్లా అధికారుల హెడ్ క్వాటర్ అయిన మానుకోటలో ఇన్ని లోపాలున్న లోతుగా వెళ్ళని నాయకులు ఇవన్నీ సమస్యలు తీరేది ఎప్పుడు భయం లేకుండా బ్రతికేది ఎప్పుడు అంటున్నా మానుకోట ప్రజలు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి చాటుకోవాలి



## - సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. నాగయ్య.




తొర్రూరు నవంబర్ 14(నిజం చెప్పుతాం)తొర్రూరు లో నిర్మాణం పూర్తయినటువంటి డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన పేదలకు పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి చాటుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య అన్నారు. శుక్రవారం రోజు తోరూర్ మండల కేంద్రంలో తొర్రూర్ లో గత ప్రభుత్వంలో నిర్మించిన 280 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని కోరుతూ, డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులందరితో సామూహిక రిలే నిరాహార దీక్షలు చేస్తున్నటువంటి సందర్భంగా ఈ రిలే నిరాహార దీక్షలకు ముఖ్యఅతిథిగా హాజరైన నాగయ్య పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభం చేశారు. అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకుభ్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా హాజరై న నాగయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసి ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వారి సందర్భంగా కొనియాడారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాటాన్ని రాజకీయ పోరాటంగా కాకుండా పేదల పోరాటంగా చూడాలని, గౌరవ ఎమ్మెల్యే స్పందించి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచి వాళ్ళ అభిమానాన్ని పొందాలని వారి సందర్భంగా అన్నారు. గత ఏడు నెలలుగా పేదలు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దశలవారీగా పోరాటాలు నిర్వహించారని, స్పందన లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వంలో పేదలు చెట్ల కింద రోడ్లమీద ఉద్యమాలు చేయాల్సి రావడం దుర్మార్గమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా తర్వాత కూడా జనగామలో, వరంగల్లో, హైదరాబాద్ సిటీలో అనేక డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచారని, వాటిని ఆదర్శంగా తీసుకొని ఇక్కడ ఎందుకు పంచరు అని వారు ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైనసిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ, ప్రభుత్వం ఏడు నెలలుగా ఉద్యమాలు చేస్తున్న కూడా పేదలను పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వే ఒక్కరోజైనా పేదల పోరాటం కాడికి రాలేదని, పేదల పోరాటాన్ని పట్టించుకోని ఏ ప్రభుత్వం మనగడ సాధించదని వారు ఈ సందర్భంగా ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే దిగివచ్చి అర్హులైన పేదలకు వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని లేనియెడల ప్రభుత్వం పేదల ఆగ్రహానికి గురికాక తప్పదని వారు ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. ఎమ్మెల్యే స్పందించి పేదలకు ఇల్లు పంపిణీ చేస్తే ఆ పేరు ప్రభుత్వానికి , ఎమ్మెల్యే కు ఉంటుందని లేకుంటే పేదలే తిరగబడాల్సిన రోజులు వస్తాయని వారి సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కమిటీ సభ్యులు డొనక దర్గయ్య, కొమ్మనబోయిన యాకయ్య, బొల్లం మమత, ఎస్ఎఫ్ఐ నాయకులు అమీర్, ఎస్ఎఫ్ఐ గర్ల్స్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ సుమ, సీనియర్ నాయకులు తాళ్ల వెంకటేశ్వర్లు, శంకర్, పంపాన శోభ, వరలక్ష్మి అరుణ, శ్రీలత, సెమినా, అమీనా, నాగలక్ష్మి, రాధా, గద్దల ,మంజుల, వసంత, స్వరూప భాగ్య, సంధ్య, పుష్ప,లక్ష్మి, మంజుల , గౌసియా,ధర్మయ్య, కృష్ణ ,శ్రీను నరేష్, అఖిల్ మల్లయ్య, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రీ విద్యానికేతన్ విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష..

రామగుండం నవంబర్ 14, (నిజం న్యూస్) తేదీ :14.11.2025 రోజున,గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు ఏ లాస్య ప్రియ,ఏ మహిమ 9వ తరగతి మహారాష్ట్రలో ఈ నెల 7నుండి,9 వరకు జరిగిన జాతీయస్థాయి సాఫ్ట్ బేస్ బాల్ క్రీడలో ద్వితీయ స్థానం గెలుపొంది, తెలంగాణకు,రెంఎద్దపెల్లి జిల్లాకు పేరు తెచ్చారు. ఈ విషయం పట్ల జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష విద్యార్థులను కృషిని,పట్టుదలని, అభినందించారు. ఈ అభినందనకు గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ జాతీయ స్థాయి నుండి, అంతర్జాతీయ స్థాయిలో కూడా విద్యార్థులు రాణించాలని,క్రీడల పట్ల ఆసక్తి నైపుణ్యాలు పెంపొందాలని,కలెక్టర్ ప్రశంసపైన సంతోషాన్ని వ్యక్తం చేసి,విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో



పాఠశాల కరస్పాండెంట్ అల్లంకి రజనీ దేవి,ప్రిన్సిపాల్ విజయ్,కోచ్ అజయ్ కుమార్ పాల్గొన్నారు.

# తొర్రూరు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థినిలు జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక

## - వెన్నమాల దస్నిక ను అభినందనలు తెలియజేసిన ప్రిన్సిపాల్ విజయరత్నమాల

తొర్రూరు నవంబర్ 14(నిజం చెప్పుతాం)ఇనుగుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి చెస్ పోటీలను గురువారం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ పోటీల్లో అండర్, 14, 17 బాలుర, బాలికల పోటీలు నిర్వహించగా 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలు 5 రౌండ్లు నిర్వ హించగా ఇందులో అత్యధిక పాయింట్లు సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు మా స్కూల్ విద్యార్థిని విజయవంతమయ్యాయిన. అండర్, 17 బాలికల విభాగం లో వెన్నమల్ల, దీస్నిక మొదటి స్థానం పొందడం అభినందనీయమని తొరూరు గురుకులఅండర్ – 17 సంవత్సారాల చెస్. ఎస్ జి ఎఫ్ జిల్లా ఎంపికలు 13-11-2025 ఇనుగుర్తిలో జరిగినది, దన్నిక ఈ పోటీలో విజేత కావడం రాష్ట్రస్థాయిలో మా స్కూల్ నుండి ఎంపిక ఇవ్వడం ఎంతో



అభినందనీయమని తొర్రూరు గురుకుల ప్రిన్సిపాల్ విజయరత్న మాల తెలియజేయడం జరిగింది. అత్యంత ప్రతిభ కనబరచి జిల్లాస్థాయిలో మొదటి స్థానం పొందిన వెన్నమల్ల దన్నికలు ను (తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల, తోర్రుర్) (ప్రిన్సిపాల్ శ్రీ -విజయరత్నమాల, వైస్ ప్రిన్సిపాల్ మౌనిక, ఫిజికల్ డిరెక్టర్ జి. నాగమోహిని, పిఇటి-విజయ మరియు ఉపాధ్యాయులు అభినందించారు .

# జెకె ట్రస్ట్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

నవాబ్ పేట నవంబర్ 14, (నిజం చెపుతాం)నవాబుపేట మండల కేంద్రం జెకె ఫామ్ హౌస్ లో జెకె ట్రస్ట్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది సదస్సుకు నవాబుపేట క్రికెట్ అసోసియేషన్ సభ్యులతో పాటు హాజరైన నవాబుపేట యువకులు సమావేశంలో గ్రామానికి సంబంధించిన పలు విషయాలు చర్చించడం జరిగింది మరియు స్వచ్ఛభారత్ కార్య నిర్వహణ అధ్యక్షులుగా మల్లె పాగు ప్రకాష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకొని సన్మానించడం జరిగింది.



# హెూలీవర్డ్స్ హై స్కూల్లో ఘనంగా నిర్వహించిన బాలల దినోత్సవం

మహబూబాబాద్, నవంబర్,14,టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్) శుక్రవారం హెూలీవర్డ్స్ హై స్కూల్లో బాలల దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని, పాఠశాలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీలు, ప్రసంగాలు, పాటలు, నృత్యాలతో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు ఈ సందర్భంలో ఇటీవల నిర్వహించిన గేమ్స్ %ఢ% స్పోర్ట్స్ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతుల పంపిణీ కార్యక్రమం జరిగింది. పురస్కారాలు అందుకున్న విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తూ భవిష్యత్తులో మరింత కృషి చేస్తామని పేర్కొన్నారు కార్యక్రమమలో ప్రిన్సిపాల్ అనుదీప్ మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూ14 నవంబర్ 1889 %-% 27 మే 1964 స్వతంత్ర భారతదేశానికి మొదటి ప్రధానమంత్రి . ఆయన ఒక భారతీయ వలసవాద వ్యతిరేక జాతీయవాది , లౌకిక మానవతావాది , సామాజిక ప్రజాస్వామ్యవాది 3 ప్రశంసలు పొందిన రచయిత, చరిత్రకారుడు, న్యాయవాది మరియు రాజనీతిజ్ఞుడు, 20వ శతాబ్దం మధ్యలో భారతదేశంలో కేంద్ర వ్యక్తి. నెహ్రూ గారు



బాలలపై కలిగియున్న ప్రేమ, వారి కలల భారతదేశం, విద్య యొక్క ప్రాముఖ్యత, మరియు బాలల దినోత్సవం యొక్క సామాజిక విలువలను వివరించారు విద్యార్థులను నైతిక విలువలు, క్రమశిక్షణ, సేవాభావంతో ఎదగాలని కోరారు ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ ఎస్తేరు జయశ్రీ, డైరెక్టర్ అభిషేక్, అధ్యాపకులు రవి కుమార్, వీరన్న, ఉష, హైమావతి, హసీనా, నసీమ, కృష్ణవేణి, స్వరూప సిబ్బంది యామిని, అస్మా, ఐలయ్య , ఉమేష్ పాల్గొన్నారు.

# డబుల్ ఇంజన్ సర్కారు తోనే అభివృద్ధి సాధ్యం.

తొర్రూరు నవంబర్ 14 (నిజం చెప్పుతాం) బీహార్ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి అఖండ విజయం సాధించిన సందర్భంగా ఈరోజు తొర్రూరు పట్టణంలో. స్థానిక గెస్ట్ హౌస్ సెంటర్ వద్ద బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ ఆద్వర్యంలో బాణసంచా కాల్చి పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ మాట్లాడుతూ బీహార్ ప్రజలు డబుల్ ఇంజన్ సర్కారు తోనే అభివృద్ధి సాధ్యం అని నమ్మి ప్రధాని నరేంద్ర మోడీ మరియు నితీష్ కుమార్ గారల అభివృద్ధి మంత్రానికి బీహార్ ప్రజలు పట్టం కట్టారు అని, కనీవినీ ఎరుగని రీతిలో 202స్థానాలు గెలిచి ఎన్డీయే కూటమి చరిత్ర సృష్టించిందని తెలిపారు. బీహార్ లో వోట్ ఛోరీ అంటూ అబద్ధాలు, అసత్యాలు ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యంగా రాహుల్ గాంధీ కి బీహార్ ప్రజలు దిమ్మతిరిగే తీర్పు ఇచ్చి కేవలం 4సీట్లకే పరిమితం చేసి తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. బీహార్ లో ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున ఎన్డీయే కూటమి కి మద్దతుగా నిలిచారు అని వారి నమ్మకాన్ని వమ్ము చేయబోమని వికసిత భారత్ స్పూర్తితో వికసిత భీహార్ కోసం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీయే కూటమి పనిచేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ కొలుపుల శంకర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర



నాయకులు అలిసేరి రవిబాబు, జిల్లా నాయకులు మంగళపల్లి యాకయ్య, గడల శేఖర్, తూర్పాటి సాయి ముకేష్, గంధం రాజు,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్,మండల ప్రధాన కార్యదర్శులు నడిగడ్డ సందీప్, కొండా యాకన్న, బీజేవైఎం జిల్లా కాలేజీ అవుట్ రీచ్ కన్వీనర్ నూకల నవీన్,మండల పదాదికారులు జలగం రవి, గుండా సురేష్, గట్ల భరత్, తాటి జగదీష్, ధరావత్ తేజస్, శోభారాణి, సర్వి వెంకటేష్, సిహెచ్.శ్రీనివాస్,నర్కుటి శివ గణేష్, తూర్పాటి మోహీత్, రాజ్ కుమార్, బొల్లు ప్రవీణ్, మక్తాల రమేష్, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

# చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ.

బయ్యారం:నవంబర్.14. (నిజం చెపుతాం)భారత విప్లవద్యమ నిర్మాత ప్రతిఘటన పోరాట రూపకర్త కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సందర్భంగా హైదరాబాదులో నవంబర్19న జరుగు సభను జయప్రదం చేయాలని కోరుతూ వెంకట్రాంపురంలో కామ్రేడ్ దొరన్న స్మారక భవన్,బాలాజీపేట గ్రామంలో నాయకులు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర మురళి,బెల్లం సమ్మక్క, నందగిరి సత్యం,మాలోతు



రాంజీ, అజ్మీరా భీముడు,బండి నరేష్, ఉప్పరపల్లి మల్లేశం,కసినాబోయిన లింగయ్య,తోకల వెంకన్న,గుడి బోయిన రమేష్,కొత్త రాందాస్,ఎర్రమల్ల పెద్ద వెంకన్న,కుష్ని వెంకన్న, దేశపోయిన వెంకటనారాయణ, ఈడబోయిన వీ ర భ ద్ర ం , న ా ర బో య ి న లక్ష్మీనారాయణ,బొడ్డు శీను, పసునూటి మురళి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# బాలల దినోత్సవంలో విద్యార్థులే గురువులైన వేళ...



బయ్యారం:నవంబర్.14.(నిజం చెపుతాం)మండల కేంద్రంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు గురువుల బాధ్యత నిర్వహించారు.విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటివిద్యార్థులకు తమదైన శైలిలో పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు.ఉపాధ్యాయులుగా తమ స్వీయ అనుభవాలను పంచుకున్నారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని,విద్యార్థులకు వివిధ హోదాలలో డిఈఓ గా అన్వర్,ఎంఈఓ రోహిత్,హెచ్.ఎంగా లోకేష్ లు అత్యుత్తమ ప్రదర్శన చేశారు.జి.రాకేష్,ఆర్.అజయ్,ఎస్.దర్శన్ లు తెలుగు,హిందీ,ఇంగ్లీష్,గణితం,ఫిజికల్ సైన్స్,బయోసైన్స్,సోషల్,పిఈటి,ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. పి.లక్ష్మణ్, టి.సందీప్,బి.సంతోష్ సిహెచ్.వెంకట కుమార్, ఎ.సాయికుమార్,ఎం.పవన్, పి.దావీద్,జె.హరిచరణ్ లకు బహుమతులు అందజేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.దేవేంద్రాచారి మాట్లాడుతూ పిల్లలకు ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ,వ్యక్తిత్వ వికాసంలో మార్పు వస్తుందని చెప్పారు.దేశానికి వెన్నెముక రైతు అయితే సమాజానికి వెన్నెముక ఉపాధ్యాయుడు అని అలాంటి ఉపాధ్యాయ వృత్తిలో ప్రత్యక్ష అనుభవాన్ని పొందడానికి స్వయం పరిపాలన దినోత్సవం జరుపుతామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి సెంటర్ ప్రారంభించిన నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



మునుగోడు నవంబర్ 14 (నిజం న్యూస్): మన ప్రియతమ నాయకులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు కొరటికల్ గ్రామంలో ఐకెపి సెంటర్ ను లిఉమ్మడి నల్లగొండ జిల్లాడిసిసిబి చైర్మన్ శ్రీ కుంభ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ తోటి నారాయణ గారు, మండల పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, మునుగోడు ఎమ్మార్వో నేలపట్ల నరేష్, ఐకెపి ఏపి ఎం సిసి అగ్రికల్చర్ ఏఈఓ వెంకటేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దండు లింగస్వామి, వివో ఏ అద్దంకి రోజ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ సిపిఐ నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది...

# కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా నిర్వహించిన బాలల దినోత్సవం





మహబూబాబాద్, నవంబర్,14,టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్)శుక్రవారం కృష్ణవేణి పాఠశాలలో నవంబర్ 14 సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి పాఠశాల ప్రిన్సిపల్ పురం భూపాల్ రెడ్డి, డైరెక్టర్ ఆవుల శ్రీనివాస్ వైస్ ప్రిన్సిపల్ ప్రీతీ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూ14 నవంబర్ 1889 %-% 27 మే 1964 స్వతంత్ర భారతదేశానికి మొదటి ప్రధానమంత్రి ఆయన ఒక భారతీయ వలసవాద వ్యతిరేక జాతీయవాది , లౌకిక మానవతావాది , సామాజిక ప్రజాస్వామ్యవాది 3 ప్రశంసలు పొందిన రచయిత, చరిత్రకారుడు, న్యాయవాది మరియు రాజనీతిజ్ఞుడు, 20వ శతాబ్దం మధ్యలో భారతదేశంలో కేంద్ర బిందువు చాచా నెహ్రూ కు బాలలు అంటే ఎంతో ఇష్టమని అందుకే ఆయన పుట్టిన రోజు నాడు బాలల దినోత్సవం జరుపుకుంటాము పిల్లలు అందరు కూడా మంచి క్రమశిక్షణతో చదువు నేర్చుకుని గొప్ప స్థాయిలో మీరు ఉండి అందరికీ ఆదర్శంగా ఉంటే అంతకంటే గొప్ప పని మరొకటి ఉండదు. అని కొనియాడారుఈ సందర్భంగా పిల్లలకు వివిధ రకాలైనటువంటి వ్యాసరచన మరియు క్విజ్, డాన్స్ కంపిటేషన్, అబాకస్, ఐఐటీ టాపర్స్ లకు బహుమతులు,అనంతరం విద్యార్థుల చే సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగాయి. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాస్తుర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు





### - హాజరైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష

వలిగొండ నవంబర్ 14 (నిజం చెపుతాం)బాలల దినోత్సవం సందర్భంగా వలిగొండలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా అదేశానుసారం మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లోతుకుంట నందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ దుర్గా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్. శిరీష హాజరయ్యారు. ముందుగా జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం జడ్జీ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు అన్ని రంగాలలో ఆటలు, పాటలలో ముందుంటూ అన్ని విషయాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. విద్యార్థుల చేత కవిత్వాలు, పాటలు, తదితర అంశాలపై చర్చిస్తూ, ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పరిరక్షణకై ఉద్యమంలో కలిసి రండి!





రామగుండం నవంబర్ 14, (నిజం న్యూస్) గుర్తింపు ప్రాథమిక సంఘాలకు కార్మిక సంఘాల ఐక్యవేదిక విజ్ఞప్తి.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల ఫలితంగా..సింగరేణి మనుగడకు ప్రమాదం ముంచు కొస్తుంది,కొత్త బావులకు అనుమతించక పోవడం,ఉన్న బావులను అమ్మకాలకు పెట్టడంతో..42 వేల మంది సింగరేణి గని కార్మికుల భవిష్యత్తు ఆగమ్య గోచరంగా, తయారైందని ఇలాంటి స్థితిలో సింగరేణి యాజమాన్యం కార్మికుల హక్కులు సౌకర్యాలు బావులలో రక్షణ లాంటి చర్యలేవీ చేపట్టకుండా.. కార్మికులపై స్వారీ చేస్తుందని ఇలాంటి దశలో చారిత్రిక సింగరేణి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత సింగరేణి కార్మికులకు కార్మిక సంఘాలపై ఉందని, దీనిని గుర్తించి సింగరేణిలో..గుర్తింపు సంఘం ఏఐటియుసి ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీలు ఐక్య ఉద్యమంలోకి, ముందుకు రావాలని సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు టి శ్రీనివాస్,రియాజ్ అహ్మద్,మాదాసు రామమూర్తి,నేరుటి రాజయ్య,కే విశ్వనాథ్, మణిరం సింగ్,పోచిమల్లు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రోజున,ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో.. సింగరేణి రక్షణకై కార్మిక సంఘాల జేఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి,జీ ఎల్ బి కే ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ కృష్ణ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం బొగ్గు బావుల వేలం పాటలో..పాల్గొనడం ద్వారా,పది బావులైన వస్తాయని చైర్మన్ మాట్లాడటం నాలుగు దేశాల్లో సింగరేణి గనుల తవ్వకానికి పూనుకొన బోతుందని, సంస్థ చైర్మన్ ప్రకటించడం,సొంత బావులను మూసేసి పరాయి బావుల కోసం ఆశపడటం తప్పుడు సంకేతాలను, ఇస్తుందని వారు అన్నారు సింగరేణిలో.. కొత్త బావుల తవ్వకానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సింగరేణి బావుల అమ్మకానికి వ్యతిరేకంగా సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వంపై,ఒత్తిడి చేసి చేయాలని వారు డిమాండ్ చేశారు. గుజరాత్ లో లాగా సింగరేణి సంస్థకు బొగ్గు గనుల కేటాయించాలని వేలం పాటల ద్వారా.. లాభాలతో నడుస్తున్న సింగరేణి తెగ నమ్మివేయాలని చూడటం అత్యంత దుర్మార్గ మైందని వారు అన్నారు.ఈ నెల 20న గోదావరి ఖనిలో జరగనున్న ఐక్యవేదిక సమావేశంలో.. సింగరేణి పరిరక్షణకై కార్యాచరణ రూపొందించ బడుతుందని,ఈ మేరకు మూడోసారి ఐక్య ఉద్యమంలో..కలిసి రావాలని జేఏసీ తరఫున లేఖలు రాయడం జరిగిందని వారు తెలిపారుఈ సమావేశ%శీ%లో.. గోదావరిలో బొగ్గు గని కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ జె సీతారామయ్య, ఉద్యోగుల సంఘం నాయకులు కుమారస్వామి,టిఎన్ టియుసి నాయకులు ఏడుకొండలు,కొండి శ్రీనివాస్,ఐ ఎఫ్ టీ యు నాయకులు నరేష్,రాజేశం ఎడ్ల రవికుమార్,రాయ పోచం,తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓడిపోయిన

### - తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికి బలంగానే ఉంది

### - తెలంగాణ సర్పంచ్లల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్



సంస్థాన్ నారాయణపురం,నవంబర్14,(నిజం చెపుతాం):జూబ్లీహిల్స్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఓడిపోయిన తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే బలంగానే ఉంది అని సర్పంచ్ల సంగం జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు సూర్వి యాదయ్య గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికలలో గెలిచిపోయాము అని కాంగ్రెస్ వాళ్ళు అనుకుంటే పప్పులో కాలేసినట్లే,జూబ్లీహిల్స్ గెలుపు కేవలం నవీన్ యాదవ్ గెలుపు కాంగ్రెస్ గెలుపు కానేకాదు ఆయన అన్నారు.తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి జరిగిన ఉప ఎన్నికలు పరిశీలిస్తే స్పష్టంగా అర్థం అవుతుంది.దుబ్బాకలో బీజేపీ గెలిచినప్పటికీ అది కేవలం రఘునందన్ రావు గెలుపు.హుజురాబాద్ లో బీజేపీ గెలిచినప్పటికీ అది కేవలం ఈటెల రాజేందర్ గెలుపు,కంటోన్మెంట్ లో కాంగ్రెస్ గెలిచినప్పటికీ అది కేవలం గణేష్ గెలుపు,రెండు సార్లు ఓడిపోయిన సానుభూతి అలాగే సాయన్న కుటుంబానికి వరుసగా ఓట్లేయడంతో స్థానికంగా మార్పు కోరుకోవడం,ఇప్పటి వరకు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్,బీజేపీ గెలిచిన సీట్లు పరిశీలిస్తే క్యాండెట్లుగా గెలిచారు తప్ప పార్టీ బలాలతో కాదు అనేది స్పష్టం.ఇక బీఆర్ఎస్ గెలిచిన,లేదా ఓడిన ఎన్నికలను పరిశీలిస్తే పార్టీగానే కొట్లాడింది పార్టీ బలంతోనే గెలిచింది.నాగార్జున సాగర్ లో జానారెడ్డిలాంటి ఆజానుబావుడిపై సాధారణ వ్యక్తి నోముల భగత్ విజయం.మునుగోడులో రాజగోపాల్ రెడ్డి లాంటి బలమైన నాయకుడి మీద సాధారణ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయం.హుజుర్ నగర్ లో ఉత్తమకుమార్ రెడ్డి భార్య పైన మాములు క్యాండిడేట్ సైది రెడ్డి గెలుపు,ఎమ్మెల్యేలు చనిపోయిన సీట్లలో దుబ్బాక,కంటోన్మెంట్,జూబ్లీహిల్స్ వాళ్ళ కుటుంబ సభ్యులకు సీట్లు ఇచ్చిన బీఆర్ఎస్,అభ్యర్థుల బలం జీరో ఉన్నప్పటికీ కేవలం పార్టీగానే గట్టి పోటీ ఇచ్చింది.కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ఇప్పటికి బలంగానే ఉంది అని సుర్వి యాదవ్ గౌడ్ స్పష్టం చేశారు.

# ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతి



మునుగోడు నవంబర్ 14 (నిజం న్యూస్): మన ప్రియతమ నాయకులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మునుగోడు క్యాంపు కార్యాలయంలో లిమన భారత తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చండూర్ మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ, మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, మాజీ సర్పంచ్ జాల వెంకన్న, తాటికొండ సైదులు, కుమ్మం చెన్నారెడ్డి, ఎండి అన్వర్, అప్పారావు, యాదయ్య, బొల్లం మహేష్, తీగల స్వామి తదితరులు పాల్గొన్నారు...

# కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు





అడవిదేవులపల్లి:నవంబర్ 14(నిజం న్యూస్) జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన సందర్భంగా అడవిదేవులపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించడం వలన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు మరియు ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం తో పాటు ఇంకా అనేక సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయడం వలన తెలంగాణ ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బాలు నాయక్, బండి నాగేశ్వరరావు, బండి నరసింహారావు, కంచుకొమ్ముల శ్రీనివాస్,సూర్య నాయక్, పెద్దింటి వెంకటేశ్వర్లు, కుర్ర అశోక్ నాయక్, దశరధ నాయక్, కుర్ర. పూల్ సింగ్, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం వీరాంజనేయులు, గొడుగు హనుమయ్య, అన్నె బోయిన మల్లికార్జున్, పోషమల్ల నరేష్, ఇండ్ల నాగయ్య, పేర్ల గంగరాజు, గడ్డం సైదయ్య, దేశ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం

రాజపేట,నవంబర్ 14(నిజంచెపుతాం) బాలల దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో,స్మార్ట్ విజన్ హైదరాబాద్ సహకారంతో రాజపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 485 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని రోటరీ క్లబ్ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోతంశెట్టి సుధార్, రోటరీ క్లబ్ అధ్యక్షులు పలుగుల ఆగేశ్వర్,కార్యదర్శి తవిటి వెంకట్ నారాయణ,మాజీ అధ్యక్షులు బండారు శ్రీనివాసరావు,పాశం పండరినాథ్, వైద్య సిబ్బంది మహేందర్,రమేష్,సాయి కిరణ్ మరియు పాఠశాల ఉపాధ్యాయలులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: నవంబర్ 14(నిజం చెపుతాం )భువనగిరి పట్టణ పరిధిలోని హుస్సేనాబాద్ బీసీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో సొంత భవనంలో అంగన్వాడీ కార్యకర్త ఆధ్వర్యంలో శుక్రవారం రోజు బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా పిల్లకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ భువనగిరి సిడిపిఓ శైలజ,అర్బన్ 1సూపర్వైజర్ పద్మ,పిల్లలందరికీ కేక్ కట్ చేసి చాక్లెట్స్,మిఠాయి అందరికీ పంపిణీ చేశారు. అంగన్వాడీ టీచర్లు పీ.భువనేశ్వరి, అనిత, ఆయాలు,జయమ్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.

# బొందుగులలో పంట కోత ప్రయోగాలు



రాజపేట,నవంబర్ 14(నిజంచెప్తుతాం) మండలం బొందుగుల గ్రామంలో సాగు చేసిన పంట ఉత్పత్తి దిగుబడి అంచనాలను సర్వేనెంబర్ 229, 458 లో వానాకాలం వరి పంట ఉత్పత్తి దిగుబడి అంచనాలను రూపొందించేందుకు అధికారులు గ్రామాల్లో పంటకోత ప్రయోగాలు కోత ప్రయోగాలు చేస్తున్నారు. జాతీయ శాంపిల్ సర్వే సంస్థ సీనియర్ గణాంకాధికారి రాంబాబు ఆధ్వర్యంలో శుక్రవారం బొందుగుల గ్రామంలో పంట కోత ప్రయోగాలు చేశారు.5 మీటర్ల వెడల్పు,5 మీటర్ల పొడవులో వరి పంట కోత ప్రయోగం నిర్వహించగా 7 కిలోల 265 గ్రాముల దిగుబడి మరియు 8 కిలోల 366 గ్రాముల దిగుబడి రావడం జరిగింది, వానాకాలం వరి దిగుబడి అంచనాలను రూపొందించడానికి ఈ పంట కోత ప్రయోగాలు ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మండల గణాంక అధికారి శ్రీకాంత్ రెడ్డి, రైతు పయ్యావుల రాజశేఖర్,నారెడ్డి రాజమహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా “బాలల దినోత్సవం వేడుకలు”



కొత్తగూడ మండల రిపోర్టర్ నవంబర్ 14(నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలకేంద్రంలోని ఎంపీయూపిఎస్ పాఠశాలలో లిప్రధానోపాధ్యాయులు గుమ్మడి లలిత ఆధ్వర్యంలో నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలలదినొత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆటల పోటీలు, క్విజ్ పోటీలు, వ్యాసరచన, పాటల పోటీలు నిర్వహించడం. జరిగింది, విద్యార్థులు ఆనందోత్సాహాలతో మధ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు..వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు బహుమ-తులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నామాల మోహన్, బేబి, రాధిక, భారతి, శంకర్, భరత్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు....

# శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు బి.ఎన్.రెడ్డి పేరు పెట్టాలని పిలుపు

**- నవంబర్ 19న హైదరాబాద్ ఇంద్రాపార్క్ వద్ద జరగనున్న మహాధర్నాను విజయవంతం చేయండి**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి నవంబర్ 14(నిజం న్యూస్)తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, నల్గొండ జిల్లాకు చెందిన మాజీ ఎంపీ అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరును శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు నామకరణం చేయాలని, సూర్యాపేట జిల్లాకు బి.ఎన్.రెడ్డి పేరు పెట్టాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 19న హైదరాబాద్ ఇంద్రాపార్క్ వద్ద ఎంసీపీఐ(యు) పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఎంసీపీఐ(యు) పార్టీ చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ మాట్లాడుతూ నల్గొండ, సూర్యాపేట, కోదాడతో పాటు ఖమ్మం%-%వరంగల్ జిల్లాల ఎగువ ప్రాంతాలు తీవ్ర కరువు సమస్యలు ఎదుర్కొంటున్న కాలంలో, సాగునీరు%-%త్రాగునీరు అందేలా చేయాలని లక్ష్యంగా 1996లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు శంకుస్థాపన చేసిన విషయం గుర్తు చేశారు.ఈ ప్రాజెక్టు కోసం అనేక పోరాటాలు చేసిన ప్రజానాయకుడు కామ్రేడ్ బి.ఎన్.రెడ్డి పేరు కాలువకు పెట్టాలనే ఆకాంక్ష ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలదని తెలిపారు.ఇటీవల సూర్యాపేట జిల్లాకు చెందిన రామిరెడ్డి దామోదర్ రెడ్డి పేరును కాలువకు నామకరణం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల ఆయన ఆక్షేపించారు.దామోదర్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు స్వయంగా బి.ఎన్.రెడ్డి పేరు పెట్టాలని ఆయన చెప్పిన విషయాన్ని మరచిపోయారని జన్ను రమేష్ విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం తిరిగి పునఃపరిశీలించి, రైతుల కోసం జీవితాంతం పోరాడిన బి.ఎన్.రెడ్డి పేరు సూర్యాపేట జిల్లాకు మరియు శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు ఇవ్వాలని కోరారు.ఆయన పేరు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచేలా ఈ నామకరణం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# బీహార్ లో ఎన్డీఏ విజయం - ప్రజా విజయం.-ఎమ్మెల్యే నల్లమిల్లి



తూర్పుగోదావరి జిల్లా (రంగంపేట)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. నవంబర్ 14..నిజం చెప్తుతాం న్యూస్... బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అఖండ విజయం సాధించిన సందర్భంగా రంగంపేటలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కూటమి నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ...బీహార్ లో ఎన్డీఏ కూటమికి అఖండ విజయం దక్కడం హర్షణీయమని పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వాన్ని బీహార్ ప్రజలు బలపరచడం శుభసూచకమన్నారు. బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయాన్ని ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రజా విజయంగా అభివర్ణించారు. ఈ సందర్భంగా కూటమి శ్రేణులు ఆనందోత్సవాలతో బాణాసంచా కాల్చి పండుగ వాతావరణం సృష్టించారు. కార్యక్రమంలో రంగంపేట మండల కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపీ సానాసతీష్ బాబు చొరవతో అర్హుల కళ్లలో ఆనందం



కాకినాడ, నవంబర్ 14 (నిజం ప్రతినిధి): సీఎం రిలీఫ్ ఫండ్ భరోసాకాకినాడ ప్రజల ఆరోగ్య రక్షణలో ప్రభుత్వం అండగా ఉందనే నమ్మకాన్ని మరొకసారి చాటుతూ కాకినాడ జిల్లా కొప్పవరం గ్రామంలో గురువారం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద వైద్య సహాయం కోసం దరఖాస్తు చేసిన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందజేశారు.రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు ఆదేశాల మేరకు ఆయన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లాకు చెందిన ఐదుగురు లబ్ధిదారులకు మొత్తం రూ. 9,91,602 విలువైన సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ చెక్కులు పంపిణీ చేశారు. వైద్య చికిత్స ఖర్చులతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఈ సహాయం అందడంతో అర్హుల కళ్లల్లో ఆనందం మెరిసింది.ఈ సందర్భంగా ఎమ్ పి కార్యాలయ ప్రతినిధులు మాట్లాడుతూ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా ప్రజలకు అత్యవసర వైద్య భరోసాను ఇస్తున్నారు ఎంపీ సానా సతీష్ బాబు సూచనలతో ఈ సహాయం వేగంగా లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రభుత్వం పేదల వైపు నిలబడి, వైద్య అవసరాల సమయంలో అండగా ఉంటుందనే నమ్మకాన్ని సీఎం రిలీఫ్ ఫండ్ మరింత బలపరుస్తోందని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమం లో మాజీ డిప్యూటీ మేయర్ అరిగెల శ్రీనివాస్ (బున్ని), ఆఫీస్ ఇంచార్జ్ మేకా లక్ష్మణమూర్తి, అవసరాల హరి, గింజాల శ్రీనివాస్, వెన్నపు చక్రధర్, అజయ్, బాబ్జి తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ తన ఓటమికి ఆత్మపరిశీలన చేసుకోవాలి: శశిథరూర్

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ ఆత్మపరిశీలన చేసుకోవాలని ఆ పార్టీ నేత, ఎంపీ శశిథరూర్ అభిప్రాయపడ్డారు. ఎన్నికల ప్రచారానికి తనను ఆహ్వానించలేదని, అందుకే ప్రచారంలో పాల్గొనలేదని ఆయన స్పష్టం చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 200 స్థానాల వరకు గెలుపొందే దిశగా కొనసాగుతుండగా, మహాఘట్‌బంధన్ కూటమి 40 స్థానాల కంటే తక్కువకు పరిమితమవుతోన్న నేపథ్యంలో ఆయన ఈ మేరకు స్పందించారు. అయితే, శశిథరూర్ తీరుపై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం కొంతకాలంగా అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది.

# ఘనంగా వారాహి ఆరోగ్య డ్రై ఫ్రూట్స్ ప్రారంభం





కాకినాడ జిల్లా, కాకినాడ, నవంబర్ 14 (నిజం ప్రతినిధి):స్థానిక పల్లంరాజు నగర్ రోడ్ నెంబర్ 3 దగ్గర వారాహి ఆరోగ్య డ్రై ఫ్రూట్స్ సముదాయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చి రాజు విచ్చేసి షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా విచ్చేసిన ఎమ్మెల్యేలను వారాహి డ్రైఫ్రూట్స్ అధినేతలు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమం అనంతరం వారాహి ఆరోగ్య డ్రైఫ్రూట్స్ అధినేతలు ఎన్.శివ, నానాజీ సంయుక్తంగా మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటు ధరల్లో ఉండే విధంగా మా స్టోర్ లో డ్రై ఫ్రూట్స్ ని అందుబాటులో ఉంచామని అదేవిధంగా మా స్టోర్ని ప్రారంభించిన సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు గారికి, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చి రాజు కి ఈ కార్యక్రమంలో మా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె. లోవరాజు, నందిపాటి లక్ష్మీనారాయణ, మిత్రులు పాల్గొన్నారు.

# పేదవర్గాలకు సీఎం సహాయనిధి భరోసా

**- నులుకుర్తి వెంకటేశ్వరరావు**



కాకినాడ, నవంబర్ 14 (నిజం ప్రతినిధి):వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదవర్గాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) గొప్ప భరోసాగా నిలుస్తోందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు అన్నారు.రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయంలో కాకినాడ సిటీ నియోజకవర్గ కు సంబంధించి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు నులుకుర్తి వెంకటేశ్వరరావు పాల్గొని లబ్ధిదారురాలు డి.నాగమణి భర్త రాజుబాబుకు రూ.81,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

“పేదల వైద్య ఖర్చులు భారీ భారంగా మారిన సమయంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు మానవతా దృక్పథంతో అండగా నిలుస్తున్నారు” అని పేర్కొన్నారు. అలాగే పేద ప్రజల ఊపిరిగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కూడా నిరంతరం సహాయం అందిస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో కరప మండలం టిడిపి సీనియర్ నాయకులు దేవు వెంకన్న, కొండబాబు, న్యాయవాది నరేంద్ర, డిఆర్ఎస్సి సభ్యులు ముత్యాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మంచి పరిపాలన దక్షత, ముందుచూపు కలిగిన గొప్ప నాయకుడు జవహర్ లాల్ నెహ్రూ

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్.**



కాకినాడ, నవంబర్ 14 (నిజం ప్రతినిధి):స్వతంత్ర సమరయోధుడిగా, భారతదేశ తొలి ప్రధానిగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ తన పరిపాలన దక్షత, ముందుచూపుతో దేశాన్ని పరిపాలించిన గొప్ప నాయకుడని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం జవహర్ లాల్ నెహ్రు జయంతి సందర్భంగా కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. రాష్ట్ర ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బారాజు, కాకినాడ పట్టణ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, యానాం మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, యానాం రీజినల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి అంకిత్ తో కలిసి ఆయన చిత్రపటాన్ని పూలమాలలతో అలంకరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. జాతీయ ఉద్యమ కాలంలో దేశ స్వతంత్రం కోసం జవహర్ లాల్ నెహ్రూ అనేకసార్లు జైలు శిక్ష అనుభవించారన్నారు. భారతదేశ తొలి ప్రధానిగా మంచి పరిపాలనదక్షత, ముందు చూపుతూ దేశ అభివృద్ధిలో ఆయన కీలకమైన పాత్ర పోషించిన గొప్ప నాయకుడిని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కొనియాడారు. ఆయన జన్మదినాన్ని ప్రతి ఏటా బాలల దినోత్సవంగా జరుపు కుంటున్నమన్నారు. జవహర్ లాల్ నెహ్రూ జీవిత విధానం, దేశానికి ఆయన అందించిన సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి, కలెక్టరేట్ ఏవో ఎస్. రామ్మోహన్ రావు, వివిధ విభాగాల అధిపతులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర గ్రంథాలయంలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు








కాకినాడ, నవంబర్ 14 (నిజం ప్రతినిధి): కాకినాడ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గణంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మనీషా గౌరవ అతిథిగా పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలోభాగంగా శుక్రవారం ప్రారంభ వేడుకలలో భాగంగా మొదటిరోజు బాలల దినోత్సవం సంధర్భముగా కార్యక్రమాన్ని గౌరవ అతిదులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంబించి జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గౌరవ కాకినాడ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మనీషా మాట్లాడుతూ, చిన్నతనం నుంచే పఠనాసక్తి పెంచుకోవాలని, మీరు చదివే తరగతి పుస్తకాలతో పాటు లోక జ్ఞానంపై ఔపోసన పట్టాలని, విజ్ఞానాన్ని పెంచుకోవాలని, వాటితో భవిష్యత్‌కు అవసరమయ్యే జ్ఞాన సముపార్జనకు పునాదులు వేసుకోవాలిని, ఇది నిరంతర ప్రక్రియలా కొనసాగించాలన్నారు. అలాగే గ్రంథాలయాలలో అన్నీ రకాల విజ్ఞాన పుస్తకాలు లభిస్తాయని, ఏదైనా ఒక వస్తువు తయారీ విధానం గురించి గాని, గతంలో జరిగిన సామాజిక చరిత్ర గురించి గాని, ఎవరైనా గొప్ప వ్యక్తి గురించి పుస్తకం వ్రాయబడి ఉంటే అది కచ్చితంగా గ్రంథాలయంలో ఉంటుందన్నారు. మార్కెట్ కమిటీ అధ్యక్షులు బచ్చు శేఖర్ మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా జ్ఞాన సంపదతో పాటు మానసికాభివృద్ధి పెరుగుతుందని మన పూర్వీకులు ప్రగాఢంగా విశ్వసించేవారని, పుస్తకాలు జ్ఞాన భాండాగారాలైనప్పటికీ అన్ని పుస్తకాలను వ్యక్తిగతంగా సేకరించడం అధిక ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కాబట్టి ఇందుకు చక్కటి పరిష్కారమే గ్రంథాలయమని కావున ప్రతి ఒక్క విద్యార్ధి విద్యార్థి దశ నుండే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ సందర్భముగా విద్యార్థిని విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షలు నిర్వహించుట జరుగుచున్నదని, కావున విద్యార్థులందరూ తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు మొదటి రోజు కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులు స్వాతంత్ర్యసమరయోధుల వేషధారణ పోటీలు నిర్వహించుట జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు స్వాతంత్ర్యసమరయోధుల వేషధారణలో వక్తలను అలరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉప గ్రంథాలయ అధికారి ఇన్చార్జ్ కె. కిషోర్, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎమ్.శ్రావ్య మరియు గ్రంథాలయ సిబ్బంది, ఎ.వి.ఎస్.నాగేంద్ర కుమార్, ఎన్.వి.ఎస్.ఫణీంధ్ర కుమార్, టి. వీర్రాజు, జి. దుర్గాప్రసాద్, వి.అరుణ కార్యాలయ సిబ్బంది ఎస్.రాజు, టి.సాయి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్య అందజేయటమే నెహ్రూజీకి నిజమైన నివాళి -లయన్ డాక్టర్ జి. వి. రావు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. నవంబర్ 14...నిజం చెపుతాం న్యూస్..రామచంద్రపురం పట్టణం మోడరన్ విద్యాసంస్థలలో శుక్రవారం బాలల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు నెహ్రూజీ విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పించారు. అనంతరం జి. వి. రావు మాట్లాడుతూ... బాలలకు అత్యంత ఇష్టమైన నాయకుడిగా నెహ్రూజీ పేరు పొందారని కొనియాడారు. చిన్నారులకు విలువలతో కూడిన విద్యను అందజేయటమే నెహ్రూజీకి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. నెహ్రూజీ ఆశయసాధనకు విద్యార్థులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నెహ్రూజీ దేశభక్తి, పరిపాలనా దక్షత చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు



నెహ్రూజీ గొప్పతనాన్ని వర్ణిస్తూ ఆలపించిన గేయాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మోడరన్ స్టాప్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవి అలంకారం కాదు.. ఒక బాధ్యత-మంత్రి సుభాష్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం) చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో...నవంబర్ 14..నిజం చెపుతాం న్యూస్.. పదవి ఒక అలంకారం కాదని.. దాన్ని బాధ్యతగా తీసుకుని తెలుగుదేశం పార్టీ ఆశయాలకు, పవిత్ర లక్ష్యాలకు, ప్రజాసేవా భావంతో క్రమశిక్షణతో పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు వెళ్లాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. స్థానిక లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో గురువారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ%శీ% మండల, క్లస్టర్, యూనిట్, డివిజన్, బూత్ కమిటీల చేత ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతిష్టను పరిరక్షించేందుకు ప్రతి నాయకుడు,కార్యకర్త నిరంతరం కష్టపడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. నిత్య చైతన్యంతో పార్టీ భవిష్యత్తు కోసం కష్టపడిన వారికి తగిన విధంగా గుర్తింపు ఇస్తామన్నారు. పార్టీ బలం కార్యకర్తలేనని, గత పాలకులు ఎన్ని బెదిరింపులకు దౌర్జన్యాలకు గురిచేసినా కష్టసుఖాలను ఎదుర్కొని పార్టీ కోసం నిరంతరం శ్రమించిన కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ గుర్తింపు ఇచ్చి ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. గడిచిన 17 నెలల కాలంలో నియోజవర్గాన్ని 140 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. సుమారు 40 జాబ్ మేళాలు నిర్వహించి వేలాది మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. రానున్న పుష్కరాలకు సుమారు 150 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపమన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ప్రజల సంక్షేమం దిశగా దూసుకుపోతుందన్నారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని, కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఇస్తామన్నారు. అలాగే మహిళలకు కూడా తగు ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తామన్నారు. ప్రతివారం ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. నియోజకవర్గంలో ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని త్వరలో ఒక బస్సును ఏర్పాటు చేసి వారికి అన్ని రకాల వైద్య సేవలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. సభాధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు తీసుకున్న మండల అధ్యక్షులు, అన్ని విభాగాల వారు ఐక్యంగా అందరినీ కలుపుకుని ముందుకు సాగాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ గ్రామాల్లో ఏకగ్రీవం అయ్యేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ గౌరవం కల్పిస్తుందని, నిస్వార్థంగా, దీక్ష దక్షతలతో, అంకితభావంతో, పని చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. నియోజకవర్గ పరిశీలికులు కాకినాడ రామారావు, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, బీసీ సెల్ రాష్ట్ర నాయకులు పెంకే సాంబశివరావులు మాట్లాడుతూ పండగ వాతావరణంలో నియోజకవర్గం మండల, క్లస్టర్, యూనిట్,బూత్ డివిజన్ కమిటీ చేత ప్రమాణస్వీకారం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఉత్సాహంపార్టీ శ్రేణుల్లో నింపారు.రామచంద్రపురం నియోజవర్గంలోని మండలాల అధ్యక్షులు, క్లస్టర్,బూత్, గ్రామ కమిటీలు, వార్డు కమిటీలు ప్రమాణ స్వీకారోత్సవం పురస్కరించుకొని స్థానిక వెల్ల బ్రిడ్జి నుంచి లైన్స్ క్లబ్ కళ్యాణ మండపం వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, నియోజవర్గ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. మంత్రి సుభాష్ స్వయంగా బైక్ నడుపుతూ పార్టీ క్యాడర్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ బైక్ ర్యాలీలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... నవంబర్ 14..నిజం చెపుతాం న్యూస్.. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఎన్డిఏ ఘన విజయం సాధించిన సందర్భంగా రామచంద్రపురం మండలం ద్రాక్షారామ గ్రామంలో బిజెపి నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. రామచంద్రపురం మండలం బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ, మండల బిజెపి ఆత్మనిర్భర్ భారత్ కన్వీనర్ హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు,జిల్లా కార్యవర్గ సభ్యులు వాడ్రేవు వెంకటరావు, ద్రాక్షారామ పి.ఏ.సి.ఎస్.డైరెక్టర్ అల్లం రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన విజయోత్సవ ర్యాలీలో బిజెపి నాయకులు మాట్లాడుతూ భారత దేశ ప్రజలు ప్రధాని మోదీ దేశ అభివృద్ధి పట్ల విశ్వాసంతో వారి నాయకత్వాన్ని బలపరుస్తున్నారని అందుకు నిదర్శనం బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయమేనని తెలియజేశారు. ఈ




సందర్భంగా బిజెపి నాయకులు సీట్స్ పంచి బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి పుల్లెల రామమూర్తి,చింతా సత్యనారాయణ,ఆళ్ల బుజ్జి, దొంతంశెట్టి ఓంప్రకాష్,బిజెపి ఓ.బి.సి.నాయకులు ఇంధన సత్యనారాయణ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మెడికల్ సీట్లు సాధించిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్






**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 14 (నిజం చెపుతాం)శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా కొత్తకోట మండల కేంద్రంలోని కొత్తకోట ప్యూపిల్స్ పాఠశాలలో కిడ్స్ ఉత్సవ్ పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గతంలో ఆ పాఠశాలలో చదివి మెడికల్ సీట్లు సాధించిన పలువురు విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళితే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలరని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదిగి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తమ ఆహ్వానం మేరకు బాలల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాలకు విచ్చేసిన కలెక్టర్కు పాఠశాల యాజమాన్యం జ్ఞాపికను అందజేశారు. పాఠశాల చైర్మన్ రాజవర్ధన్ రెడ్డి, డీఈవో అబ్దుల్ ఘని, ఎంపీడీవో వినీత్, తహసిల్దార్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాడుతున్నది కేవలం బీఆర్ఎస్సే

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలు ఇచ్చిన తీర్పును పార్టీ గౌరవిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు శుక్రవారం అన్నారు. ఎన్నికల్లో పార్టీ ఘోర పరాజయం పాలైన తర్వాత విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రతిపక్షంగా మా పాత్ర పోషిస్తూనే ఉంటామన్నారు. నిర్విరామంగా కష్టపడిన కేసీఆర్ బృందానికి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో కష్టనష్టాలకోర్చి జూబ్లీహిల్స్ స్థానిక నాయకత్వం చాలా కష్టపడిందని పేర్కొన్నారు. మాగంటి సునీత పెద్దఎత్తున పోరాటం చేశారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల వాదన, వేదనను ప్రభుత్వం ముందు పెట్టడంలో బీఆర్ఎస్ తీవ్రంగా పనిచేస్తోందని కేటీఆర్ తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరానికి హాజరైన కలెక్టర్ ఆదర్శ్ సురభి





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 14 (నిజం చెపుతాం) వనపర్తి పట్టణాన్ని అత్యంత సుందరంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దడంలో మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికుల ది కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ అన్నారు. కార్మికులందరూ తమ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా పురపాలక కార్యాలయ సమావేశ మందిరంలో సాయి రత్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. మున్సిపాలిటీ కార్మికులందరూ తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని మధుమేహం బారిన పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఇప్పటికే మధుమేహం వ్యాధి బారిన ఎవరైనా పడి ఉంటే జిల్లాలో రెటినోపతి స్క్రీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆ శిబిరానికి వెళ్లి స్క్రీనింగ్ చేయించుకుని కంటి సమస్యలు లేకుండా కాపాడుకోవాలని అన్నారు.అదనపు కలెక్టర్ యాదయ్య మాట్లాడుతు మధుమేహ దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘం లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్మికుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రపంచంలోనే అత్యధికంగా మధుమేహ వ్యాధిగ్రస్తులు కలిగిన దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉందని, ఈ వ్యాధి చాప కింద నీరు ల విస్తరిస్తుందని మధుమేహం బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, డిఎంహెచ్ఓ సాయినాథ్ రెడ్డి, కంటి వైద్య నిపుణులు శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలు ఎనలేనివి



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 14 (నిజం చెపుతాం)శుక్రవారం జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల సమీపంలో ఉన్న బాలసదనంలో భారత ప్రథమ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జిల్లా మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ నెహ్రూ చిత్రపటానికి పూలు వేసి నివాళి అర్పించారు. అనంతరం అక్కడే ఉన్న చిన్నారులతో కేకు కట్ చేయించి, బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధులు, దేశ ప్రథమ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు.నెహ్రూ కి చిన్నారులు అంటే అమితమైన ప్రేమ ఉండేదని గుర్తు చేశారు. బాలసదనంలో ఉండే విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను, చిన్నారులను వారు కోరినట్లుగా హైదరాబాద్ పర్యటనకు తీసుకువెళ్లాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ బాలల దినోత్సవం సందర్భంగా బాలసదనంలోని చిన్నారులకు విద్యార్థులకు కలెక్టర్ స్వెటర్లు పంపిణీ చేశారు. అదేవిధంగా వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ప్రశంసా పత్రాలు మెమెంటోలు అందజేశారు. క్విజ్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి ప్రత్యేక ప్రశంసలు తెలిపారు. బాలసదనానికి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సహకరించిన జిల్లా కలెక్టర్కు సంక్షేమ శాఖ అధికారులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, బాలల సంరక్షణ కమిటీ సభ్యులు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఘనంగా జాతీయ బాలల దినోత్సవ వేడుకలు





చందుర్తి నవంబర్ 14(నిజం న్యూస్): చందుర్తి మండలం జోగాపూర్ గ్రామం వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఘనంగా జాతీయ బాల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థిని విద్యార్థులకు పాఠాలు బోధించారు. బోధనలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన ఇద్దరి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం చాచా నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఒకరోజు ఉపాధ్యాయులుగా ఉన్న విద్యార్థులు కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు చిల్డ్రన్స్ డే ఎందుకు జరుపుకుంటారు అనే విషయాన్ని మరియు ఒకరోజు టీచర్ గా పనిచేసినందుకు అనుభవాలను ఇంగ్లీషులో ఉపన్యసించారు.. చిన్నారుల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థిని విద్యార్థులకు గేమ్స్ నిర్వహించారు. పిల్లలందరూ ఆటపాటలతో సంతోషంగా గడిపారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలులదినోత్సవం

హుజూర్ నగర్ నవంబర్ 14 నిజం చెపుతాం న్యూస్ స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ సందర్భంగా చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి ఫ్యాషన్ డ్రెస్సెస్ మరియు క్విజ్ ఉపన్యాస పోటీలు డ్రాయింగ్ పాటలు పోటీలు నిర్వహించడం జరిగింది విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు హెచ్ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి బాలులే రేపటి పౌరులని భావి భారత అభివృద్ధికి సారధులని అన్నారు విద్యార్థులు అని రంగంలో అభివృద్ధి చెందాలని కొనియాడారు ఉపాధ్యాయులందరూ



విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసు రావు ప్రసాద్ సారు.కెవి సారు శ్రీదేవి టీచర్ టీచర్స్ విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలులదినోత్సవం

మద్దిరాల నవంబర్ 14 నిజం చెపుతాం న్యూస్ సూర్యాపేట జిల్లా...మద్దిరాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ నిర్వహించిన ఉపాధ్యాయులు చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా జరుపుకున్న అనంతరం ఫ్యాషన్ డ్రెస్సెస్ మరియు క్విజ్ ఉపన్యాస పోటీలు డ్రాయింగ్ పాటలు పోటీలు నిర్వహించారు విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు హెచ్ఎం మాట్లాడుతూ నేటి బాలులే రేపటి పౌరులని భావి భారత అభివృద్ధికి సారథులని అన్నారు విద్యార్థులు అన్నీ రంగాలలో అభివృద్ధి చెందాలని కొనియాడారు ఉపాధ్యాయులందరు విద్యార్థులు శుభాకాంక్షలు



తెలియజేశారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసు టీచర్స్ విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## బాల బాలికలకు రక్షణ కవచం పోక్సో చట్టం






హుజూర్ నగర్ నవంబర్ 14 నిజం చెపుతాం న్యూస్ సమాజంలో బాల బాలికల పై జరుగుతున్న అకృత్యాలు దౌర్జన్యాలకు రక్షణ కవచం ఫోక్సో చట్టం అని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎన్ ఎస్ పి క్యాంప్ ఉన్నత పాఠశాలలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం గా ప్రతి పౌరుడికి కొన్ని హక్కులు వాటితో పాటుగా కొన్ని పరిమితులను నిర్దేశించడం జరిగిందని ఎదుటి వ్యక్తి హక్కును కాల రాసినా అందుకు ప్రయత్నించినా చట్ట ప్రకారం శిక్షార్హమన్నారు. అలాగే మైనర్ బాల బాలికల చేత వెట్టి చాకిరి చేయించడం పనులలో పెట్టుకోవడం వెట్టిచాకిరి చేయించడం కొరకు వారిని వేరే ప్రాంతాలకు తరలించడం లాంటి చర్యలు చట్ట ప్రకారం తీవ్ర శిక్షార్హమన్నారు. బాల బాలికలకు నిర్బంధ ఉచిత విద్య, వైద్యం, నివాస సదుపాయం కల్పించే ఏర్పాట్లు రాజ్యాంగం ద్వారా సంక్రమించాయన్నారు. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన న్యాయ శాఖ ప్రభుత్వం రూపొందించే చట్టాలు రాజ్యాంగానికి లోబడి ఉన్నాయా లేవా అని చూసి వాటి చెల్లుబాటును నిర్దేశిస్తాయని పేర్కొన్నారు. ఫోక్సో చట్టం ప్రకారం నేరానికి పాల్పడిన నేరస్తులకు కఠినాతి కఠినమైన శిక్షలు విధించబడతాయన్నారు. స్వార్థ ప్రయోజనాల కొరకు కొందరు దుండగులు అమాయకులైన మైనర్ బాల బాలికల చేత మాదకద్రవ్యాల రవాణా చేయిస్తున్నారని తద్వారా ఆ బాల బాలికల బంగారు భవిష్యత్తు నాశనమవుతుందన్నారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాల తీవ్రత కూడా అధికంగా పెరిగిందని వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అలాగే సాంకేతికతను ప్రతిభాపాటవాలను పెంపొందించుకోవడానికి ఉపయోగించుకోవాలి తప్ప జీవితాన్ని సర్వ నాశనం చేసే ప్రక్రియకు ఉపయోగించకూడదన్నారు. విద్యార్థినీ విద్యార్థులు తన జీవిత భవితవాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యసాధన కొరకు బాగా శ్రమించి కష్టపడి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు భూక్య నాగేశ్వరరావు, షేక్ సైదా హుస్సేన్ ఏఎస్ఐ బలరామిరెడ్డి తదితరులు విద్యార్థులకు వివిధ చట్టాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ మొహమ్మద్ జానీ, వెంకటయ్య, కేవీ సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, జయమ్మ, న్యాయశాఖ సిబ్బంది అనిత, సుశీల, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది న్యాయమూర్తికి ఘన స్వాగతం పలికి శాలువా బొకేలతో సత్కరించారు.

## సాగర్ ఎడమ కాలువ నీరు వాగుల పాలు

**- ఎస్కేప్ ల ద్వారా విచక్షణ రహితంగా విడుదలవుతున్న సాగర్ నీళ్లు**
**- అధికారుల అవగాహన లోపమా లేక చేతివాటమా**
**- ధాన్యం ఎలా తరలించాలి**
**- వాగు దాటాలంటే అవస్థలు పడుతున్న అన్నదాతలు**



గరిడేపల్లి నవంబర్ 14(నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు వద్ద ఉన్న రిజర్వాయర్ నుండి ఇరిగేషన్ అధికారులు తమ ఇష్టానుసారంగా దిగువకు నీటిని వదలడంతో తాళ్లవాగు ఉదృతంగా పరవయిస్తుంది. తాళ్లవాగుకు ఒకవైపు ఊరు ఉంటే మరోవైపు పంట పొలాలు ఉండడం వలన రైతులు పొలాల వద్దకు వెళ్లాలంటే తీవ్ర అవస్థలు పడుతున్నారు. వరి పొలాలు కోతకు వచ్చిన తరుణంలో అధికారులు ఇష్టానుసారంగా నీటిని విడుదల చేయడం వలన కాళీ ట్రాక్టర్లు వాగులో దిగబడిపోవడం జరుగుతుంది. పరిస్థితి ఇలా ఉంటే ధాన్యం లోడుతో వచ్చే ట్రాక్టర్లు ఎలా రావాలి అని ప్రశ్నార్థకంగా మారింది. దీనికి కారణం అధికారుల అవగాహన లోపమా లేదా యాతవాకిళ్ల రిజర్వాయర్ కు ఉన్న పవర్ ప్లాంట్ నిర్వాహకులతో ఏమైనా చేతివాటమా అని రైతులు వాపోతున్నారు. ఏది ఏమైతే నేమి కానీ డిసెంబర్ నెలాకరు వరకు నీటిని తక్కువ విడుదల చేసే మార్గాలు చేస్తే తప్ప రైతుల ధాన్యం మార్కెట్ కు వెళ్లే అవకాశం లేదు. ముఖ్యంగా అబ్బిరెడ్డి గూడెం, లక్ష్మీపురం, గానుబండ, పరెడ్డిగూడెం గ్రామాల రైతులు వాగు దాటాలంటే అవస్థలు పడుతున్నారు. వేరే ధాన్యం బయటికి రావాలంటే అధికారులు చొరవ తీసుకొని నీటిని తక్కువ విడుదల ఈ మార్గం చేయాలని రైతులు కోరుకుంటున్నారు.

## గ్రీన్ఉడ్ పాఠశాల విధ్యార్థులు విద్యా విజ్ఞాన అవగాహన సదస్సు కార్యక్రమం

హుజూర్ నగర్ నవంబర్ 14 నిజం చెపుతాం న్యూస్ విద్యా విజ్ఞాన అవగాహన సదస్సులో భాగంగా గడ్డిపల్లి లోని కృషి విజ్ఞాన కేంద్రంను సందర్శించారు, కృషి విజ్ఞాన కేంద్రం అధికారులు విద్యార్థులకు కృషి విజ్ఞాన కేంద్రం యొక్క ప్రాధాన్యత ను వివరించారు, కృషి విజ్ఞాన కేంద్రం రైతులకు ఎలా ఉపయోగ పడుతుందో తెలిపారు, భూసార పరీక్షలు నిర్వహించే విధానం, భూసార పరీక్షలు నిర్వహించడానికీ కావలసిన పరికరాలు, భూసార పరీక్షల వలన భూమికి అనుకూలమైన పంటలను పండించడం గురించి విధ్యార్థులు అవగాహన చేసుకున్నారు, అజోతా బయో ఫర్టిలైజర్స్ మరియు ప్లానిటేషన్ యొక్క ఉపయోగాలు, ముక్యంగా డ్రిప్ ఇరిగగేషన్ గురించి తెలుసుకున్నారు, విధ్యార్థులను అన్నీ రంగాల్లో అభివృద్ధి చేయడంలో, విజ్ఞానాన్ని అంధిచడంలో గ్రీన్ఉడ్ పాఠశాల ఎపుడూ ముందు ఉంటుంధి అని పాఠశాల ఛైర్మన్ శ్రీ



తుమ్మా మర్రెడ్డి పెర్కున్నారు, దీనిలో భాగంగా పాఠశాల డైరెక్టర్ శ్రీమతి తుమ్మా సరిత కుమారి, కరస్పొండెంట్ కృష్ణ రావ్, ప్రిన్సిపల్ రాజా రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విధ్యార్థులను ప్రోత్సహించారు

## మనిషి జీవితంలో బాల్యం అమూల్యమైనది

తలమడుగు నవంబర్14 ( నిజం చెపుతాం ప్రతినిధి ) : బాలల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక తలమడుగు మండల కేంద్రం లోని ప్రాథమిక పాఠశాల లో బ్యాంక్ అఫ్ మహారాష్ట్ర అధికారి కాడే స్వామి విద్యార్థుల కు స్వీట్స్ పంపిణి చేశారు ఈ సందర్బంగా కాడే స్వామి వారు మాట్లాడుతూ బాల్యం మనిషి జీవితం లో ఎంతో అమూల్యమైన జీవితం ఎటువంటి కష్టం లేకుండా సాఫీ గా సాగుతుంది అని అందువల్ల పిల్లలు క్రమం తప్పకుండ పాఠశాలకు హాజరు కావాలని ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధ గా వినాలి విద్యార్థి దశ నుండి భవిష్యత్తు లో చేరుకోబోయే లక్ష్యాలను నిర్దేశించుకొని తల్లి తండ్రుల కలలకు అనుగుణంగా నడవాలని అన్నారు ఈ కార్యక్రమం లో హెచ్ఎం రాములు ఉపాధ్యాయులు శంకర్ బ్యాంక్ అధికారులు కృనాలు శ్రీనివాస్ గ్రామస్తులు నేతుల గంగన్న కామేష్ తదితరులు పాల్గొన్నారు



## బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో గడిపిన సూర్యాపేట ఎస్పీ నరసింహ ఐపీఎస్

**- తల్లిదండ్రులు, గురువులు దైవంతో సమానం**
**- నేటి బాలలే రేపటి పౌరులు**



గరిడేపల్లి నవంబర్ 14(నిజం చెపుతాం)సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ గురువారం బాలల దినోత్సవం పురస్కరించుకుని గరిడేపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించారు. శుక్రవారం రోజు భారత దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేశారు. విద్యార్థులతో కలిసి నెహ్రూను స్మరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజ నిర్మాణానికి అందించిన సేవలతో మహానుభావులు భారత అభివృద్ధికి బాటలు వేసినట్లు పేర్కొన్నారు. బాలల విద్యాభివృద్ధి, హక్కుల పరిరక్షణ కోసం నెహ్రూ చేసిన కృషి అపారమని, అందుకే ఆయన 'చాచా నెహ్రూ'గా పిల్లల్లో ఆదరణ పొందారని గుర్తుచేశారు. విద్యార్థులు సన్మార్గం, క్రమశిక్షణ, నిరంతర సాధనతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. "తల్లిదండ్రులు, గురువులు దైవంతో సమానం. పెద్దలను గౌరవించి, చదువులో రాణించి, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దుకోవాలి" అని పిలుపునిచ్చారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి దేశ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. పండ్లు, మిఠాయిలను పంపిణీ చేస్తూ విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చలమంద రాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్, ఎంఈఓ శత్రు నాయక్, పాఠశాల ప్రిన్సిపల్ శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## "జాతీయబాలలదినోత్సవం", "

నేరేడుచర్ల, నవంబర్ 14/నిజం చెపుతాం న్యూస్: భారతరత్న' స్వతంత్రభారత తొలిప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిమహోత్సవాన్ని పీఎంశ్రీ జిల్లాపరిషత్ఉన్నతపాఠశాల శుక్రవారం నేరేడుచర్లనందు ఘనంగా నిర్వహించారు "చాచానెహ్రూ" చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ విద్యార్థుల పురోభివృద్ధి ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమిష్టి బాధ్యతతోనే సాధ్యమవుతుందని విద్యార్థుల చదువులపట్ల పాఠశాల అనంతరం ఇళ్లవద్ద తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధవహించాలని కోరారు పాఠశాలల్లో ప్రభుత్వం అన్నివసతులు సదుపాయాలు కల్పిస్తుందని పదవ తరగతిలో ఉత్తమఫలితాలు,100% ఫలితాల సాధనలో తల్లిదండ్రుల సహకారం అవసరమని,పిఎంశ్రీ పాఠశాలగా




విద్యార్థులసర్వతోముఖాభివృద్ధికై కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు అనంతరము తల్లిదండ్రులకు విద్యార్థులకు వేరువేరుగా ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు అందించారు విద్యార్థిని,విద్యార్థుల నృత్యాలు అలరించాయి కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

## కార్తీక మాసం శుక్రవారం సందర్బంగా అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నప్రసాద వితరణ.





**- కొణతం చిన్న వెంకటరెడ్డి మంజుల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో**

నేరేడుచర్ల, నవంబర్ 14 నిజం చెపుతాం న్యూస్: హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదాన ప్రసాద వితరణ కార్తీకమాసం సందర్భంగా శుక్రవారం రోజు అన్న ప్రసాద దాత కొణతం చిన్న వెంకటరెడ్డి మంజుల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొణతం కృష్ణారెడ్డి, గురు స్వామి చిన్నపల్లి శ్రీనివాస్, బుజునూరు సైదిరెడ్డి, దొంతి రెడ్డి వెంకటరమణారెడ్డి, అయ్యప్ప స్వాములు మన్నెం దుర్గారావు,యారవ సురేష్, గుంజ సురేష్, బెల్లంకొండ శ్యాంసుందర్ రెడ్డి తిరుపతిరావు,మచ్చ శ్రీనివాస్,కిషోర్, చిలక రాజు దుర్గాప్రసా,ద్ సుఖేందర్,. సాయి,రవి, రాకేష్, గోపి, సంతోష్రెడ్డి, కమిటీ సభ్యులు ఉప్పల లక్ష్మారెడ్డి, ఒంటెద్దు ప్రభాకర్ రెడ్డి, దేవులపల్లి శంకరాచారి, రాంరెడ్డి అయ్యప్ప స్వాములు భక్తులు తాళ్ల సురేష్ రెడ్డి, కొణతం రాంరెడ్డి, అరె కృష్ణ రెడ్డి, కొణతం అప్పి రెడ్డి, రంగారెడ్డి,రామ్ రెడ్డి పురుషోత్తం రెడ్డి, రాంబాబు, కత్తి శ్రీను వాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ తనిఖీ. చేసిన ఎస్పీ నర్సింహ

**- సీసీ కెమెరాలు జిల్లా కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం.**
**- అక్రమ రవాణా, నేరాల నిరోదానికి నిరంతర కృషి..**
**- కేసులు పెండింగ్ లేకుండా వేగంగా దర్యాప్తు.**
**- వరి ధాన్యం అక్రమంగా సరిహద్దు నుండి జిల్లాలోకి రాకుండా ప్రణాళిక.**
**- మూసి నది నుండి బాలిక మృతదేహం తేవడంలో బాగా పని చేశాడని ఎస్. ఐ. రవీందర్ కు అభినందన.**

నేరేడుచర్ల, నవంబర్ 14/నిజం చెపుతాం న్యూస్:సేఫ్ హుజూర్నగర్ సర్కిల్ ప్రాజెక్ట్ లో భాగంగా కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభించిన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు.నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ సందర్భంగా వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎ స్. సూర్యాపేట జిల్లాలో పోలీస్ స్టేషన్ల వార్షిక తనిఖీలలో భాగంగా ఈరోజు జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ముందుగా పోలీసు సిబ్బంది ఎస్పీ నర్సింహా గారికి గౌరవ వందనంతో స్వాగతం తెలిపినారు, పోలీస్ స్టేషన్ ప్రాంగణం, పరిసరాలు పరిశీలించి. సిబ్బంది చక్కని యూనిఫామ్, క్రమశిక్షణ, పోలీస్ పరికరాలను పరిశీలించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు, ఎలాంటి సమస్యా ఉన్న అధికారుల ద్వారా పరిష్కరించుకావాలని సూచించారు. సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడు కృషి చేస్తామని తెలిపారు.పోలీస్ స్టేషన్ లలోగల సీసీటీవీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను ప్రారంభించినారు ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ జిల్లా కేంద్రానికి అనుసంధానం చేసి పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. హుజూర్నగర్ సర్కిల్ పరిధిలోగల హుజూర్నగర్ టౌన్, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకవీడు, మఠంపల్లి లలో సేఫ్ హుజూర్నగర్ సర్కిల్ ప్రాజెక్టులో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధి నుండి 50 కి పైగా సిసి కెమెరాలు ఏర్పాటుకు ప్రణాళిక చేశామని అన్నారు, దీని ద్వారా సర్కిల్ పరిధిలో మరియు హుజూర్నగర్ పట్టణ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, నేరాలు నిరోధించడం సులువు అవుతుందని, ప్రతి సీసీ కెమెరా 100 మంది సిబ్బంది నేత్రాలతో సమానమని తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా నేరాలను త్వరితగతిన చేదించవచ్చు అని అన్నారు, ప్రజలు, వ్యాపారస్తులు, ఉద్యోగులు సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు రావాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమము మరియు కమ్యూనిటీ కార్యక్రమంలో ద్వారా పెద్ద ఎత్తున సీసీ కెమెరాలు ఏర్పాటుకి ప్రణాళిక తయారు చేసినట్లు వివరించారు. నేరేడుచర్ల రవీందర్ ను అభినందించిన ఎస్పి .ప్రమాదవశాత్తు మూసీ నదిలో పడి చనిపోయిన మూసి బాలిక మృతి దేహాన్ని తేవడంలో బాగా పని చేశాడని ఎస్. ఐ. రవీందర్ ను ఈ సందర్భంగా ఎస్పి గారు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ గారి వెంట కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, డిసిర్బి డిఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, హుజూర్ణగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు, నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్, డీ.సీ.ఆర్బి. సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్, సీసీ సందీప్, ఏఎస్ఐ లు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.



# బాలల దినోత్సవ వేడుకలు



ఆదిలాబాద్ నవంబర్ 14,(నిజం చెపుతాం ): బాలల దినోత్సవం భారతదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 14న జరుపుకుంటారు. ఇది భారతదేశ మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా ఆయన పిల్లల పట్ల చూపిన ప్రేమ, శ్రద్ధ కారణంగా శుక్రవారం పిల్లల హక్కులు, విద్య సంక్షేమంపై అవగాహన పెంచడం ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని భవిత కేంద్రంలో ఈ రోజు పిల్లల ఆనందంతో, చిరునవ్వులతో కళకళలాడింది. అమన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం ప్రత్యేకంగా, సేవాభావంతో నిర్వహించబడింది. పిల్లల ఆనందమే సంస్థకు నిజమైన ప్రేరణ అన్న భావంతో, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా అంగవైకల్యాలు కలిగిన విద్యార్థుల కోసం సేవా కార్యక్రమాలు చేపట్టడం విశేషం అని అన్న అన్నారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్ హాజరయ్యారు. పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి, వారికి చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లలతో సాన్నిహిత్యం పెంచుతూ, వారి సంతోషంలో తమ ఆనందాన్ని పంచుకున్నారు.

# జాతీయ బాలల దినోత్సవం




భారతదేశపు తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి ని పురస్కరించుకొని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కాజ్జర్ల లో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు ముందుగా నెహ్రు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్బంగా హెచ్ఎం కొమ్ము జ్యోతి మాట్లాడుతూ చాచా నెహ్రూ జన్మదిన బాలల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది అని నెహ్రు కు ఆయనకు పిల్లలంటే చాలా ఇష్టం దేశ భవిష్యత్తు పిల్లలపై ఆధారపడి ఉంటుందని పిల్లలందరినీ విద్యావంతులుగా చేయడమే ఉపాధ్యాయుల బాధ్యత అని పిల్లలు అందరు బాగా చదవాలని తల్లి తండ్రుల కష్టాన్ని అర్థం చేసుకువాలని తెలిపారు పాఠశాల యందు పిల్లలే ఉపాధ్యాయులుగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు అనంతరం పేరెంట్స్ మరియు టీచర్స్ సమావేశం ఏర్పాటు చేసి పిల్లల యొక్క ప్రగతి గురించి తల్లిదండ్రులకు వివరించగా వారు సంతృప్తి వ్యక్తం చేశారు గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఎక్కువ మంది విద్యార్థులను గురుకులంలో సీట్లు వచ్చే విధంగా చూడాలని ఉపాధ్యాయులను కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్ ఎలిజబెత్ రాణి మీనాక్షి కే శంకర్ ఎం సంతోషి గ్రామ పెద్దలు అగ్గిమల్ల గంగన్న తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలు పరిష్కరించాలి

**- అంబులెన్స్ ఏర్పాటు చెయ్యాలి**
**- ఆక్సిజన్ అందుబాటులో ఉంచాలి**
**- పూర్తి స్థాయిలో డాక్టర్ లను నియమించాలి**



నేరడిగొండ నవంబర్ 14(నిజం న్యూస్,రిపోర్టర్):ఆదిలాబాద్ జిల్లా.బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి వినతి పత్రం అందజేసిన మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ బోథ్ ప్రభుత్వ ఆసుపత్రి లో పూర్తి స్థాయిలో వైద్యులు నిర్మించాలి. మరియు పూర్తి స్థాయిలో వైద్య పరికరాలు ఏర్పాటు చెయ్యాలి, అని బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్ కి మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాసం అనిల్ కుమార్ మాట్లాడుతూ బోథ్ నియోజవర్గం లో పేరుకే పెద్ద ఆసుపత్రి అని కానీ వైద్య పరికరాలు అందుబాటులో లేవు అని 108 వాహనం వేరే కేసు కి పోతే ఇంకో అత్యవసర కేసు కష్టం అని నిన్న సమయానికి 108 వాహనం అందుబాటులో లేక ఒక వ్యక్తి మృతి చెందారు. అని ఈసీజీ పరికరం సరిగ్గా పనిచేయడం లేదని ప్రింట్ పేపర్ లేని పరిస్థితి అని మరియు పూర్తి స్థాయిలో వైద్యులు సిబ్బంది లేదు కావున తొందరగా ఆసుపత్రి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కి వినతి పత్రం అందించడం జరిగింది. అని తెలిపారు.ఈ కార్యక్రమం లో మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# బోథ్ నియోజకవర్గంలో ఘనంగా జూబ్లీహిల్స్ గెలుపు సంబరాలు

**- ఈ విజయం కాంగ్రెస్ పాలనపై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనం - ఆడే గజేందర్**



నేరడిగొండ నవంబర్ 14(నిజం న్యూస్, రిపోర్టర్ )నేడు బోథ్ నియోజకవర్గం లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు అభివృద్ధికే జూబ్లీహిల్స్ ప్రజలు పట్టం కట్టారని బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. నేరడిగొండ మండల కేంద్రం లో పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి బాణ సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని విజయోత్సాహాన్ని పంచుకున్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు ఇది ఒక రెఫరెండమని నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా ప్రజలు ఆ పార్టీని విశ్వసించలేదన్నారు. ఇదే ఊపుతో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేసారు.గెలిచిన నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలియచేస్తూ ఓట్లేసి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో బోథ్ నియోజకవర్గం లోని అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పోషక ఆహారం లక్ష్యంగా ముందుకు సాగాలి

**- జిల్లా కలెక్టర్ రాజార్షి షా**



గుడిహత్నూర్ నవంబర్ 14,(నిజం చెపుతాం): విద్యార్థులకు పోషకాలతో కూడిన ఆహారం అందించే లక్ష్యంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. శుక్రవారం గుడిహత్నూర్ మండల కేంద్రంలోని మన్నూరు గ్రామంలో పీఎం శ్రీ జడ్పీ ఉన్నత పాఠశాల లో ఆయన న్యూట్రి గార్డెన్, ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, డిఆర్డి ఓ పిడి రవీందర్, మండల ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు, ఫీల్డ్ అసిస్టెంట్, సర్పంచ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూట్రి గార్డెన్ ప్రారంభించిన నేరడిగొండ ఎంపీడీవో చంద్రశేఖర్






లి నేరడిగొండ నవంబర్ 14(నిజం న్యూస్, రిపోర్టర్): ఆరోగ్య వార్షికోత్సవ జాతర కార్యక్రమం లో ల భాగంగా జెడ్ పి హెచ్ ఎస్ కుమారి పాఠశాలలో న్యూట్రి గార్డెన్ ను నేరడిగొండ ఎంపీడీవో చంద్రశేఖర్ మరియు మండల సిబ్బంది, మరియు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ కీర్తి మరియు ప్రధానోపాధ్యాయులచే ఓపెనింగ్ చేయడముజరిగింది. అదే విధంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని మరియు పేరెంట్ టీచర్స్ సమావేశాన్ని ఘనంగ నిర్వహించడమైనది. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు తల్లి దండ్రులను ఏంతో ఆకట్టుకున్నాయివిద్యార్థులకు తగిన బహుమతులను అందించడం జరిగింది. గ్రామ కమిటీ చైర్మన్ బిక్క గంగాధర్,క్యాషియర్ భూతి తులసీదాస్, పంచాయతీ సెక్రెటరీ దత్తాత్రేయ, ప్రధానోపాధ్యాయులు గడ్డం మధుసూదన్ రెడ్డి, దోకూర్ భోజన్న, యూ. నారాయణ గౌడ్, గడ్డం భీమ్ రెడ్డి, సి ఆర్ పి పోతాగంటి. సురేందర్, ఉపాధ్యాయులు గంగా సింగ్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మనిషి జీవితంలో బాల్యం అమూల్యమైనది



తలమడుగు నవంబర్14 ( నిజం చెపుతాం ప్రతినిధి ) : బాలల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక తలమడుగు మండల కేంద్రం లోని ప్రాథమిక పాఠశాల లో బ్యాంక్ అఫ్ మహారాష్ట్ర అధికారి కాడే స్వామి విద్యార్థుల కు స్వీట్స్ పంపిణి చేశారు ఈ సందర్బంగా కాడే స్వామి వారు మాట్లాడుతూ బాల్యం మనిషి జీవితం లో ఎంతో అమూల్యమైన జీవితం ఎటువంటి కష్టం లేకుండా సాఫీ గా సాగుతుంది అని అందువల్ల పిల్లలు క్రమం తప్పకుండ పాఠశాలకు హాజరు కావాలని ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధ గా వినాలి విద్యార్థి దశ నుండి భవిష్యత్తు లో చేరుకోబోయే లక్ష్యాలను నిర్దేశించుకొని తల్లి తండ్రుల కలలకు అనుగుణంగా నడవాలని అన్నారు ఈ కార్యక్రమం లో హెచ్ఎం రాములు ఉపాధ్యాయులు శంకర్ బ్యాంక్ అధికారులు కృనాలు శ్రీనివాస్ గ్రామస్తులు నేతుల గంగన్న కామేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదవశాత్తు దగ్ధమైన ఇంటిని పరిశీలించిన బోథ్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్



ఇచ్చోడ నవంబర్ 14,(నిజం చెపుతాం): అదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని మర్లపెల్లి గ్రామానికి చెందిన ఇందుర్ మల్లేష్ ఇల్లు ఇటీవలే ప్రమాదవశాత్తు దగ్ధమైన విషయాన్ని తెలుసున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శుక్రవారం అక్కడికి వెళ్లి దగ్ధమైన ఇంటిని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకొని మీకు తోడుగా నేనున్నానని తక్షణ సహాయం కింద 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఆయన అధికారులతో మాట్లాడి ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి సహాయం చేస్తాను అని తెలిపారు . కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు, రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# బేటి బచావో బేటి పడావో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు




నేరడిగొండ నవంబర్ 24( నిజం న్యూస్, ప్రతినిధి ):ఈరోజు మహిళా శిశు సంక్షేమ మరియు వికలాంగుల శాఖ %ు%, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా నేరడీగొ%శీ%డ మండలం వాంకిడి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . సూపర్వైజర్ మంజుల మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం వలన జరిగే అనార్ధాల గురించి అవగాహన అనంతరం కిశోర బాలికల గ్రూప్ తయారుచేసి పోక్సో చట్టం బాల్యవివాహాల చట్టం అంశాలపై వివరాలు తెలియచేసారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ వినోద్ మాట్లాడుతూ బాలల హక్కులపై అవగాహన కల్పించడం రవికాంత్ మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్1098 పై అవగాహన కల్పించడం జరిగింది.పిల్లలకు ఎలాంటి సమస్యలు ఉన్న గ్రామాల్లో ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగిన ఈ టోల్ ఫ్రీ నెంబర్ కి తెలియజేయాల్సిందిగా తెలిపారు మరియు ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పంచాయతీ సెక్రెటరీ పేరెంట్స్ విద్యార్థులు అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిన్నింగ్ మిల్లును ప్రారంభించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్



ఇచ్చోడ నవంబర్ 14,(నిజం చెపుతాం): మండల కేంద్రంలోని ముక్రా గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన విజయ లక్ష్మి కాటన్ మిల్లుని ఇచ్చోడ ఏఎంఎస్సి చైర్మన్ సత్యవతి కోటేష్ అదేవిధంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ తో కలిసి ప్రారంభించారు. అలాగే శుక్రవారం మిల్లు యజమానులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ ఏఎంసీ ఉపాధ్యక్షులు చౌహాన్ శేషరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి,నేరడిగొండ మైనారిటీ సెల్ చైర్మన్ షేక్ వాకిల్, ఈశ్వర్, కపిల్ దేవ్, ఇక్బాల్ ,జాదవ్ కుబేర్ సింగ్, జాదవ్ లకన్, యజమానులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి షాక్ .. డిపాజిట్ గల్లంతు..

**- జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీకి గెలుపు**
**- ప్రజల గెలుపు సోనాల మండల కాంగ్రెస్ నాయకులు**



ఇచ్చోడ నవంబర్ 14,అ(నిజం చెపుతాం): శుక్రవారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాల్లో కాంగ్రెస్ గెలుపొందిన సందర్భంగా సోనాల మండల కేంద్రంలో సంబరాలు చేసి టపాకాయలతో స్వీట్లతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి, మాట్లాడుతూ జూబ్లీహిల్స్ లో గెలుపు ప్రజల గెలుపని ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ ఫలాల ను చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి నవీన్ యాదవ్ కు పట్టం కట్టారని రానున్న స్థానిక ఎన్నికల్లో ఇది పునాది మెట్టుగా నిలిచి స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని అన్నారు. ఈ విజయాన్ని అందించిన జూబ్లీహిల్స్ ప్రజలకి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, పట్టణ అధ్యక్షులు అనిల్, నాయకులు, గాజుల పోతన్న, కసిరే పోతన్న , పిఎసిఎస్ డైరెక్టర్ పోశెట్టి, జుంగాల భోజన్న, రాము, మాజీ సర్పంచ్ వినోద్, రాందాస్, సుదర్శన్, అమృత్ రావు, శ్రీనివాస్, సుధీర్, సోమన్న, మాధవరావు పటేల్, ప్రకాష్, జ్ఞానేశ్వర్, మహిముద్, అంకుష్, ప్రకాష్, ఇస్రు పటేల్, లాల్ రామ్, బందు, జాలం సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## నాగిళలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌ను ప్రారంభించిన ఎస్సై నాగరాజు గౌడ్



మాడ్గుల నవంబర్ 14 (నిజం చెపుతాం):హెయువత జీవితంలో రాణించేందుకు అక్రమ మార్గాలలో వెళ్లకుండా స్వయం ఉపాధిని ఏరాృటు చేసుకొని జీవితంలో ఉన్నతంగా రాణించాలని ఎస్సై నాగరాజ్ గౌడ్ సూచించారు.మండలంలోని నాగిళ్ళ గ్రామంలో గ్రామానికి చెందిన పోలే నరసింహ స్వయం ఉపాధి కోసం సొంతంగా ఏర్పాటు చేసుకున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, గ్రామ నాయకులు, యువకులతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సంపాదన కోసం అక్రమ మార్గంలో వెళ్లకుండా స్వయం ఉపాధి మార్గాలను ఏర్పాటు చేసుకొని, ప్రభుత్వ రాయితీ పథకాలను ఉపయోగించుకొనిహజీవితంలో ఎదగాలని కోరారు.కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పల్లేటి జంగయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉడతల యాదయ్య, మాజీ ఎంపీటీసీ సురమళ్ళ సత్తయ్య, పాలకూరల బాలరాజ్, ఉప సర్పంచ్ బర్రె శ్రీశైలం,నాయకులు వెంకటయ్య, యాదయ్య ,సత్యనారి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి నిరు పేదలకు వరం

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**- కేశంపేట మండలానికి 8 లక్షల 42 వేల 500 రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత**



కేశంపేట నవంబర్ 14(నిజం చెపుతాం)సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం షాద్ నగర్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో కేశంపేట మండల లబ్ధిదారులకు మంజూరు అయిన సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అనారోగ్య బాధితులకు ఆరోగ్యశ్రీ తో పాటు అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు నివారించే దిశగా సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందజేస్తున్నామని వెల్లడించారు. మండలంలో 20మంది లబ్ధిదారులకు 8 లక్షల 42వేల 500 రూపాయలు సీఎం సహాయనిధి చెక్కలు మంజూరయ్యాయని వెల్లడించారు. ఆరోగ్య సమస్యలతో సతమయ్యే నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యకుడు గూడ వీరేశం,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు త్రిపుశెట్టి కరుణాకర్, భాస్కర్ గౌడ్ మాజీ సర్పంచ్ లు శ్రీధర్ రెడ్డి ,రాఘవేందర్ రావు , రాములు నాయక్ నాయకులు చేవెళ్ల నర్సింలు, రాజేందర్ రెడ్డి, ఎండి.ఆమేర్ , నరేందర్ రెడ్డి, నాగేశ్వర్ , మధు ,ముత్యాలు, అఖిల్ , శ్రీశైలం ,రాజేందర్ , రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లావిక్స్ ఆన్ లైన్ షాపింగ్ వెబ్ సైట్ ప్రారంభం




సోమాజిగూడ, నవంబర్ 14(నిజం చెప్తాం): విద్యార్థులు, యువతను దృష్టిలో ఉంచుకొని సరికొత్త డిజైన్లలో ఉత్పత్తులు ఉంటాయని లావిక్స్ ఫౌండర్ సిద్దార్థ్ అన్నారు. కొండాపూర్ లోనీ ఉత్సవ్ బ్యాంకెట్ హాల్ లో లావిక్స్ ఆన్ లైన్ షాపింగ్ వెబ్ సైట్ ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లావిక్స్ వెబ్సైట్ అందరికి అందుబాటులో సరికొత్త డిజైన్లలో టి షర్ట్స్ లభిస్తాయని అన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 14 తేదీన కొత్త కొత్త ప్రీమియం బ్రాండ్ లను మార్కెట్ లోకి ప్రవేశపెడుతామని తెలిపారు ఏదైనా కొత్తగా ఉండాలనే ఆలోచనతో సుదీర్ఘంగా ఆలోచించి ఈ రంగాన్ని ఎంచుకోవడం జరిగిందనీ, దీనికి కుటుంబ సభ్యులు, స్నేహితులు తమ తోడ్పాటును అందించారని, వారి సపోర్ట్ మరువలేనిదని పేర్కొన్నారు. తమను ఎంకరేజ్ చేసిన ప్రతీ ఒక్కరికీ రుణపడి ఉంటామని, వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ . కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూట్యూబర్ సర్కాస్టిక్ సాయి పాల్గొని ఆయన మాట్లాడుతూ లావిక్స్ టీ షర్ట్ బ్రాండ్ ఓవర్ సైజ్ ఎంతో కంఫర్టబుల్ ఉంటుందని అన్నారు. యువత కొత్త, కొత్త ఆలోచనలతో ముందడుగు వేయాలని సూచించారు. అందరూ ఉద్యోగాల వైపు కాకుండా కొత్త ఆలోచనలు చేస్తూ ఆవిష్కరణలు చేయాలని కోరారు. లావిక్స్ ఆన్ లైన్ షాపింగ్ కు మంచి ఆధరణ లభించాలని ఆకాంక్షించారు ఇ కార్యక్రమంలో బొడ్డు సిద్దార్థ, బొడ్డు సురేంద్ర బాబు,నిఖిల్ ఈవెంట్స్ అధినేత నిఖిల్, నిధి జైన్ పాల్గొన్నారు.

## ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ముమ్వ సత్యనారాయణ జన్మదిన వేడుకలు..



శేరిలింగంపల్లి, నవంబర్ 14 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మువ్వ సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్, టీం సభ్యుల ఆధ్వర్యంలో మువ్వ సత్యనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మియాపూర్ 108 డివిజన్ కి చెందిన డి.ఎస్. ఆర్. కె ప్రసాద్ టీమ్ సభ్యులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , ప్రశాంత్, భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, ఎం ఆర్ కే చౌదరి, వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్ రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, మధు సుధన్ రెడ్డి, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్ లు మువ్వ సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా ఆయనను కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. సాంప్రదాయ శాలువాలతోవారు మువ్వా సత్యనారాయణ ను సత్కరించడంతో పాటు నిండు నూరేళ్ళు వర్థిల్లాలి అని ఆకాంక్షించారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

**- ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత..**

మాడ్గుల నవంబర్ 14 (నిజం చెపుతాం): ఐకెపి ఆధ్వర్యంలో మండల పరిధిలోని నాగిళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్య దళారులను నమ్మి రైతులు మోసపోకుండా ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యాన్ని మద్దతు ధరకు అమ్ముకోవాలని రైతులను కోరారు. ప్రజా పాలనలో ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల సౌకర్యాలను రైతులు వినియోగించుకొని లబ్ధి పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉడుతల యాదయ్య, డిపిఎం లీలా కుమారి, ఏపీఎం శోభ, సీసీలు నరసింహ, వెంకటయ్య, మల్లేష్, శ్యాం ప్రసాద్, వసంత, వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్ నాయక్, గ్రామ సంఘం అధ్యక్షులు యాదమ్మ, మల్లమ్మ వివో ఏలు సుమతి,మంగ, చంద్రకళ,పెద్దయ్య,హరీష్ మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బీహార్ ఫలితాలు.. ఆర్జేడీ ఆవిర్భావం నుంచి రెండో అతిపెద్ద దారుణ ఓటమి

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ–జేడీయూ కూటమి 204 స్థానాల్లో విజయదుందుభి మోగించగా, ఆర్జేడీ–కాంగ్రెస్ కూటమి మాత్రం 33 స్థానాలకే పరిమితమైంది. ఆర్జేడీ పార్టీ స్థాపించినప్పటి నుంచి ఆ పార్టీకి ఇది రెండో దారుణ ఓటమిగా చెప్పవచ్చు. మహాఘట్‌బంధన్ కూటమి మొత్తం 33 సీట్లలో విజయం సాధించగా, అందులో ఆర్జేడీ 25, కాంగ్రెస్ 5 స్థానాలను దక్కించుకున్నాయి. బీహార్ ఎన్నికల్లో చరిత్రలో 2010 సంవత్సరం మినహాయిస్తే, ఆర్జేడీ ఇంత తక్కువ స్థానాలు ఎప్పుడూ మహాఘట్‌బంధన్‌లో కీలకమైన పార్టీగా ఉన్న ఆర్జేడీ 143 స్థానాల్లో పోటీ చేసి, చాలా కష్టంగా పాతిక స్థానాలను అందుకుంది. బీహార్‌లో ఆర్జేడీ గత మూడు దశాబ్దాలుగా బలీయమైన రాజకీయ శక్తిగా కొనసాగుతున్న విషయం తెలిసిందే.

## జూబ్లీహిల్స్‌లో నైతికంగా బీఆర్ఎస్ పార్టీదే విజయం

**-బి ఆర్ ఎస్ యువ నాయకులు రవీందర్ యాదవ్.**



శేరిలింగంపల్లి, నవంబర్ 14 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది, ఈ ఎన్నిక రౌడీయిజంతో జరిగింది. అక్రమాలతో గెలిచిన చరిత్ర కాంగ్రెస్ ది, ఈసీ పూర్తిగా విఫలం అయ్యింది,శేరిలింగంపల్లి యువ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజం. కేటీఆర్ నాయకత్వంలో మరింతగా జనంలోకి వెళ్తాము పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అక్రమంగా విజయం సాధించ్చిందని శేరిలింగంపల్లి యువ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బెదిరించి ఓట్లు వేయించుకున్నారు అని మండిపడ్డారు. ఈ ఎన్నిక రౌడీయిజంతో జరిగిందని విమర్శలు గుప్పించారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని రవీందర్ యాదవ్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలపై ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రజలను భయపెట్టి ఓట్లు వేయించుకున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు అని కాంగ్రెస్ నేతలపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ రిగ్గింగ్ చేసి గెలిచిందని తీవ్ర విమర్శలు చేశారు. ఈ ఉప ఎన్నిక నిర్వహణలో ఎన్నికల సంఘం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ గెలుపు అసలు గెలుపే కాదని, నైతికంగా బీఆర్ఎస్ పార్టీ గెలిచింది అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో మరింతగా జనంలోకి వెళ్తాము అన్నారు. కాంగ్రెస్ పార్టీ అక్రమాలపై ప్రజా పోరాటాలు చేస్తాము అని రవీందర్ యాదవ్ వెల్లడించారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**-ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేత.**






శేరిలింగంపల్లి, నవంబర్ 14 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – బాలల దినోత్సవం సందర్భంగా బి హెచ్ ఇ ఎల్ టౌన్ షిప్ లోని జ్యోతి విద్యాలయా హై స్కూల్ లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ ఫాదర్ అంబ్రోస్ బెక్, ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి, టీచర్లు, విద్యార్థులు చాచా నెహ్రూ ఫోటోకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు, టీచర్లు ఆటపాటలతో అలరించారు. వివిధ విభాగాల్లో రాణించిన విద్యార్థులకు కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ లు మెమంటోలు ఇచ్చి సత్కరించారు. ముందు ముందు మరింత గా రాణించి స్కూల్ కు, టీచర్ల కు, పేరెంట్స్ కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. క్రీడల్లో రాణించడంతో పాటు చదువులోనూ ప్రతిభ కనబర్చాలని, మీకు కావాల్సిన తోడ్పాటు, ఎంకరేజ్ మెంట్ ఉంటుందనీ తెలిపారు.

## ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు..

**- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**







శేరిలింగంపల్లి, నవంబర్ 14 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా వేడుకలు అంగరంగ వైభవంగా విద్యార్థులచే నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని బాలలు ఉపాధ్యాయులుగా వేషధారణలో విద్యార్థులకు చదువును భోదించిన విధాన్ని స్వయంగా పాఠశాల గదులలో కూర్చుని వీక్షించారు. అనంతరం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో పాల్గొన్నారు. అనంతరం పాపిరెడ్డి నగర్ లోని మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలలో మదర్ సేవ సమితి ఛైర్మెన్ బద్దం కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని భారత స్వాతంత్ర ఉద్యమ నాయకుడు, భారతదేశానికి తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మదర్ సేవా సమితి 20వ వార్షికోత్సవం సందర్భంగా చిన్నారులకు ఆట వస్తువులను పంపిణి చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం నవంబర్ 14న మనం బాలల దినోత్సవం జరుపుకుంటామని అన్నారు. నవంబర్ 14న భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం, పిల్లలపై ఆయనకు ఉన్న అపారమైన ప్రేమతో ఆయన పుట్టిన రోజును బాలల దినోత్సవంగా ప్రకటించారని పేర్కొన్నారు. నెహ్రూ "పిల్లలే దేశ భవిష్యత్తు" అన్నారు అందుకే మనం బాగా చదవాలి, మంచి లక్ష్యాలు పెట్టుకోవాలి, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ బాలల దినోత్సవం సందర్భంగా మంచి విద్య, మంచి విలువలు, మంచి ఆచరణతో ముందుకు సాగుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ సేవ సమితి ఛైర్మెన్ కొండల్ రెడ్డి, జడ్.పి.హెచ్.ఎస్ శేరిలింగంపల్లి ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, పాపిరెడ్డి నగర్ ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్, ఉపాధ్యాయులు మహేందర్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, వీరేశం, శ్రీనివాసలు సుమలత, విమల కుమారి మరియు స్థానిక నాయకులు ప్రభాకర్ రెడ్డి, సందయ్య నగర్ అధ్యక్షులు బస్వరాజ్, కే రమేష్, కుమార్, ప్రవీణ్, దామోదర్, నర్సింహా, రాజు, మల్కయ్య, నర్సింహా, నాందేవ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ త్రివేణి 'క్రీడోత్సవ్'లో బాలల విజయ సంబరం!





**- భవిష్యత్ ఛాంపియన్‌లకు స్ఫూర్తినిచ్చిన పర్వతారోహకురాలు అన్విత!**

శేరిలింగంపల్లి, నవంబర్ 14 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – మియాపూర్ స్థానిక మియాపూర్ త్రివేణి స్కూల్ ప్రాంగణంలో మూడు రోజుల పాటు జరిగిన త్రివేణి ప్రైమరీ స్కూల్స్ విద్యార్థుల 'క్రీడోత్సవ్' ముగింపు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆటపాటలు, ఉత్సాహం, విజయకాంక్ష కలగలిసి ఈ సంబురాలు విద్యార్థుల్లో సరికొత్త స్ఫూర్తిని నింపాయి. ఈ వేడుకలకు త్రివేణి స్కూల్స్ డైరెక్టర్ డా. వీరేంద్ర చౌదరి, ప్రముఖ పర్వతారోహకురాలు, విమెన్ పురస్కార్ అవార్డు గ్రహీత పడిమితి అన్విత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.స్కూల్ డైరెక్టర్ వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ, "విద్యార్థులు క్రీడలు, యోగాను తమ దినచర్యలో భాగం చేసుకుంటే, వారు చేసే ప్రతీ పనిలోనూ విజేతలుగా నిలుస్తారు," అని ఉద్ఘాటించారు. కేవలం చదువులే కాకుండా శారీరక దారుఢ్యం కూడా విజయానికి సోపానమని నొక్కి చెప్పారు.పర్వతారోహకురాలు పడిమితి అన్విత మాట్లాడుతూ, "ఆటలు ఆడే బాల్యం నుండే భవిష్యత్ విజేతల ఆచరణ సాధ్యమవుతుంది. పిల్లలు ఎంచుకున్న ఆటలలో మరింత ప్రావీణ్యత సాధించాలి, అప్పుడే వారు నిజమైన ఛాంపియన్స్గా ఎదుగుతారు," అని భవిష్యత్ క్రీడాకారులకు స్ఫూర్తినిచ్చారు. అన్విత మాటలు మైదానంలో కొత్త ఉత్తేజాన్ని నింపాయి. ఈ సందర్భంగా వివిధ త్రివేణి పాఠశాలల నుండి హాజరై అద్భుత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు డా. వీరేంద్ర చౌదరి మరియు పడిమితి అన్వితల చేతుల మీదుగా మెమెంటోలు, సర్టిఫికెట్లు అందించారు. అత్యంత ఉత్సాహంగా సాగిన ఈ పోటీలలో, అన్ని జోన్ల విద్యార్థులను అధిగమించి, ఓవరాల్ ఛాంపియన్స్గా మియాపూర్ జోన్ త్రివేణి విద్యార్థులు నిలిచి, ఛాంపియన్షిప్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి విద్యా సంస్థల సీఆర్‌వోలు, జాట్ టీం సభ్యులు, పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడాకారులను ఉత్సహపరిచారు. బాలల కేరింతలు, విజయాల ఆనందం, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఈ 'క్రీడోత్సవ్' వేడుకలు చిరస్మరణీయంగా ముగిశాయి.

# కాంగ్రెస్ అభ్యర్థి విజయం పట్ల మాడ్గులలో సంబరాలు

మాడ్గుల నవంబర్14(నిజం చెపుతాం): హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం పట్ల మాడ్గుల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ మాట్లాడుతూ గత నెల రోజులుగా జరిగిన ఎన్నికల ప్రచార పోరులో బిఆర్ఎస్,బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీపై ఎన్ని ఆరోపణలు చేసిన ఆ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన ఆయన గుర్తు చేశారు . బిఆర్ఎస్ పదేళ్ళ పాలనలో ప్రజల సమస్యలను గాలికి వదిలి కుటుంబ పాలన సాగించారని ఆయన పాలనకు ప్రజలు గత రెండేళ్ళ క్రితమే చమర గీతం పాడారని ఆయన గుర్తు చేశారు. అయినా బిఆర్ఎస్ నాయకుల తీరు మార్చుకోకుండా కాంగ్రెస్ పార్టీని విమర్శించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని ఆయన చెప్పారు. ఎవరేన్ని కుట్రలు కుతంత్రాలు



పన్నిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో 25 వేల ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించిన నియోజవర్గ ఓటర్ మహాశయులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎమ్మే బీరయ్య కుర్మ,ఎమ్మే శ్రీను కుర్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు మారేపల్లి శివ, మెట్టు మహేష్, తదితర కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అవకాశమున్న గెలుపును చేజార్చుకున్న బిఆర్ఎస్..

**- చాణక్య సర్వే..**

సోమాజిగూడ, నవంబర్ 14(నిజం చెప్తాం): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీకి గెలుపు అవకాశాలు మెండుగా ఉన్నప్పటికీ సొంత పార్టీ నేతల తప్పిదాల వల్ల ఓటమిపాలయ్యారాని చాణిక్య సర్వే ముకేష్ తెలిపారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సానుభూతి ఉన్నపటికి వినియోగించుకోకపోవడం వల్లే ఓటమిపాలయ్యారని నవంబర్ 4న చాణిక్య ఆధ్వర్యంలో తెలిపిన ఎగ్జిట్ పోల్ సర్వే బిఆర్ఎస్ గెలుపు అవకాశాలు అని వెల్లడించిన సర్వేలో ఒక్కసారి జరిగిన మార్పులు తమ సర్వేయర్లు చేసిన సర్వేలో కొన్ని విషయాలు వెల్లడించారని వాటిని ఆధారం చేసుకుని నవంబర్ 11న తిరిగి కాంగ్రెస్ గెలుపు అవకాశాలు మెండుగా ఉన్నాయని తాము తెలియజేయడం జరిగిందన్నారు. దీనికి ప్రధాన కారణం 8,9,11 తేదీల్లో ప్రతిపక్ష నాయకులు ప్రజల వద్దకు వెళ్లలేక పోవడం, అధికారపక్షం నుండి మంత్రులు చైర్మన్లు వారితోపాటు ప్రతి 100 ఓటర్లకు ఒక ఇన్చార్జిని నియమించి ఓటర్లను కలిసే అవకాశాన్ని వారు సద్వినియోగం చేసుకోవడమే గెలుపుకు ప్రధాన




కారణమైందని తెలిపారు. ఫలితాలు తారు మారు కావాడానికి ప్రతిపక్షలలో మాజీ మంత్రి హరీష్ రావు కొంత విరామం తీసుకోవడం కేటీఆర్ ఒంటరి పోరాటం చేయడం కెసిఆర్ అసలు ఈ ఉప ఎన్నికలలో అభ్యర్థి గెలుపు కోసం ప్రచార బాద్యతలు చేపట్టకపోవడం వలన ప్రజలు నిరాశ చెంది గత్యంతరం లేక కాంగ్రెస్ ను గెలిపించారనే చాణక్య సర్వే ఆధారంగా సుమారు 16 వేల ఓట్ల మెజారిటీ కాస్తా?24 వేలకు చేరడం పట్ల కాంగ్రెస్ పార్టీ పోల్ మేనేజ్మెంట్ తీవ్రమైన కృషి చేసిందని తెలిపారు.

# ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆటలలో కూడా ముందుండాలి





**- నేటి పిల్లలు రేపటి పౌరులు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్. ఘనంగా బాలల దినోత్సవం.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 14 ( నిజం చెపుతాం)జిల్లా కేంద్రంలోని పరిమళపురంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారత ప్రథమ ప్రధానమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "నేటి పిల్లలే రేపటి పౌరులు" అని, ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆటలలో కూడా ముందుండాలని సూచించారు. చదువు ద్వారా ఏదైనా సాధించడం సాధ్యమని, చదువు చాలా ముఖ్యమని విద్యార్థులకు సూచించారు. బాలల దినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాలలో యంగ్ ఓ రైటర్స్ క్లబ్ మిడ్-ఇయర్ షోకేస్‌ను కూడా నిర్వహించారు. విద్యార్థులు పిక్చర్ టాక్, షో అండ్ టెల్, రోల్ ప్లే వంటి యంగ్ ఓ రైటర్స్ క్లబ్ కార్యకలాపాల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించగా, కలెక్టర్ ఈ ప్రదర్శనలను సందర్శించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆలో కిట్ ఫౌండేషన్ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో బాలల దినోత్సవం రోజు డిబేట్ కాంపిటీషన్ నిర్వహణ




నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 14 ( నిజం చెపుతాం)బాలల దినోత్సవం రోజు నారాయణపేట పట్టణంలోని నారాయణ పాఠశాలలో డిబేట్ పోటీని షాద్నగర్ మరియు నారాయణపేట చెందిన నారాయణ విద్యార్థుల మధ్య కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ వాజిద్ పాషా ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథి వహించడం జరిగింది. పాఠశాల కరికులం డైరెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి కాంపిటీషన్ వల్ల పిల్లల మధ్య పోటీ తత్వం పెరుగుతుంది . ఈ కార్యక్రమంలో విద్యార్థులు చక్కని ప్రదర్శన ప్రదర్శించడం జరిగింది పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు ఆ పిల్లల్ని ప్రోత్సహించడం జరిగింది. ఈ కాంపిటీషన్ లో షాద్నగర్ విద్యార్థులుమొదటి బహుమతిని కైవశం చేసుకున్నారు ద్వితీయ బహుమతిని నారాయణపేట విద్యార్థులుకైవశం చేసుకున్నారు అని పాఠశాల ప్రిన్సిపాల్ జి సరిత తెలపడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ కరి కులం డైరెక్టర్, ప్రధాన ఉపాధ్యాయులు ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు




# రాజపేటలో ఇసుక లారీలపై ఉద్రిక్తత



**- దుమ్ము ధూళితో విసిగిపోయిన గ్రామస్తుల ఆందోళన**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మణుగూరు నవంబర్ 13 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజపేట గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామం మీదుగా వందలకు పైగా ఇసుక లారీలు ప్రయాణించడం వల్ల దుమ్ము ధూళితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆరోపించారు. పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చిన అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహించిన గ్రామస్తులు ఈరోజు ఆందోళనకు దిగారు. ఇసుక లారీల రాకపోకలను అడ్డుకుంటూ రోడ్డుమీదే నిలుపుదల చేసిన గ్రామస్తులు, తమకు ఇసుక ర్యాంపులలో ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. మరోవైపు, నిరసన కారణంగా నిన్నటి నుండి తాగునీరు, భోజనం కూడా అందక లారీ డ్రైవర్లు నానా ఇబ్బందులు పడుతున్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో సమస్య పరిష్కారానికి టీజీఎండీసీ పిఓ శంకర్ నాయక్ రానున్నట్లు సమాచారం.



# విద్యతోనే ఉత్తమ సమాజ నిర్మాణం






**- సెల్స్ ఫోర్స్ సాఫ్ట్వేర్ సంస్థ ప్రతినిధులు దీపు, సంతోష్**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి నవంబర్ 14(నిజం చెపుతాం)ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు నిరంతరం విద్యా అధ్యయనం చేసి ఉన్నత లక్ష్యాలు సాధించి ఉత్తమ సమాజ నిర్మాణం కోసం కృషి చెయ్యాలని, అందుకు దాతలు మరియు సమాజం తోడ్పాటు అందించాలని సెల్స్ ఫోర్స్ సాఫ్ట్వేర్ సంస్థ ప్రతినిధులు దీప్, హారిక, గౌరవ్, దివ్య, జైపాల్, తేజు, హర్ష, ఝాన్సీ, రోహన్,సుమన్,సంతోష్ అన్నారు.. శుక్రవారం నాడు జడ్పీహెచ్ఎస్ నారాయణ ఖేడ్ పాఠశాలలోని విద్యార్థులకు 30 వేల విలువగల ఇంగ్లీష్ ( కర్సడ్ రైటింగ్ ) చూచివ్రాతల కాపీలను చంద్రశేఖర్ ఆచార్య కోరిక మేరకు సెల్స్ ఫోర్స్ సాఫ్ట్వేర్ సంస్థ ప్రతినిధులు అందించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు సాంకేతిక విద్యను అందిస్తే ఉత్తమ ఫలితాలను సాధించవచ్చు అన్నారు . అందుకోసం తాము గత సంవత్సరం నుండి నారాయణఖేడ్ ప్రాంతంలోని వివిధ పాఠశాలకు ఆంగ్ల నిఘంటువులు ఇతర విద్యా సామాగ్రి అందించామని జడ్పీహెచ్ఎస్ నారాయణఖేడ్ పాఠశాలలో ప్రతిరోజు సాయంత్రం ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణకు సహకరిస్తున్నామన్నారు ..రాబోవు రోజులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మన్మధ కిషోర్ మాట్లాడుతూ చంద్రశేఖర ఆచార్య సహకారంతో వివిధ స్వచ్ఛంద సంస్థల వారు మా పాఠశాలకు రావడం విద్యాభివృద్ధి కోసం సహకరించడం అభినందనీయమన్నారు .. ఈ కార్యక్రమంలో సెల్స్ స్పోర్స్ సాఫ్ట్వేర్ సంస్థ ప్రతినిధులు ఉపాధ్యాయులు రాజశేఖర్, జైపాల్ రెడ్డి, హమీద్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు .

# గ్రామ పరిపాలనలో మహిళలు ముందంజలో ఉండాలని:

బోనకల్ అక్టోబర్ 14 నిజం చెపుతాం బోస్కో సేవా కేంద్ర , హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో పరిపాలన అభివృద్ధిలో మహిళా పాత్ర అనే అంశంపై గ్రామస్థాయిలో ఎలక్షన్లో పాల్గొననున్న మహిళ నాయకులను అవగాహన సదస్సును , గోవిందాపురం ఏఎల్సి సెంటర్ వేదిక లో నిర్వహించడం జరిగింది. పరిపాలన అభివృద్ధిలో మహిళా పాత్ర పై రాబోవు పంచాయతీ ఎలక్షన్లో మహిళా పాత్ర పై అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రీజనల్ కోఆర్డినేటర్ సోడా బత్తిన అంబేద్కర్ మాట్లాడుతూ పరిపాలన అభివృద్ధిలో మహిళా పాత్ర పై వివరించారు పురుషులు మహిళలతో సమానంగా అభివృద్ధి చెందుతూ గ్రామస్థాయిలో పరిపాలనలో కూడా మహిళలు ఎదగాలని చెప్పి ఆకాంక్షించారు అంతేకాకుండా ఎఫెక్ట్ సంస్థ ప్రతినిధి సురేష్ కి రిసోర్స్ పర్సన్ గా వ్యవహరిస్తూగుడ్ గవర్నెన్స్ , నాయకత్వ లక్షణాల పైన అవగాహన కల్పించి ముఖ్యంగా మహిళలు రాజకీయ రంగంలో పైకి రావడానికి పురుషుల పాత్ర కూడా ముందు ఉంటుందని దీంట్లో పురుషులు కూడా సహకరించాలని కోరారు, గ్రామస్థాయిలో రాజకీయంలో మహిళలు పాల్గొని వారి యొక్క ప్రాథమిక హక్కులు విధులు భంగం కలగకుండా మహిళలు ముందుకు వెళ్లే విధంగా పురుషులు వారికి తోడ్పాటు అందించాలని చెప్పి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కే కరుణ ఎఫర్ట్ కోఆర్డినేటర్, లక్ష్మీకాంతం మాస్ డైరెక్టర్, బి ఎస్ కే ప్రతినిధులు జై శిరీష, గోపి బోనకల్ మాజీ ఎంపీపీ శ్రీమతి పాల్గొన్నారు.




# జాతీయ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో ముదిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలు

పాలేరు, నవంబర్ 14 ( నిజం చెపుతాం న్యూస్) ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలో బాలల దినోత్సవం మరియు జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ముదిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో8వ తరగతి, 9వ తరగతి, 10వ తరగతి, విద్యార్థి విద్యార్థులకు నెహ్రూ యొక్క బయోగ్రఫీ పై వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది. ఈ వ్యాసరచన ఎగ్జామ్ రాసిన విద్యార్థుల్లో మొదటి బహుమతి బి.విఘ్నేశ్వరి(10వ తరగతి) ముదిగొండ తాసిల్దార్ సునీత ఎల్జిబిత్ మరియు ఎన్ హెచ్ ఆర్ సి ముదిగొండ మండల అధ్యక్షులు యూత్ లీడర్ మల్లారపు ఉపేందర్ చేతుల మీదుగా అందుకున్నారు. రెండవ బహుమతి పి.ఈశ్వరి (8వ తరగతి) ముదిగొండ ఆర్ఐ కళ్యాణి చేతుల మీదుగా అందుకున్నారు మూడవ బహుమతి, ఆర్. పూజ (10వ తరగతి ) ముదిగొండ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కంభపాటి శాంతి చేతుల మీదగా అందుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయినీలు, ఉపాధ్యాయులు పి. సుభాషిని, టి. స్వరూప, వీరభద్రం, పి టి. రామారావు, రేణుక, బాలకృష్ణ, తిరుపయ్య, తదితరులు పాల్గొన్నారు.





# బాల్యవివాహాల నిర్మూలన పై విస్తృత ప్రచారం చేయండి




**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: నవంబర్ 13 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పిలుపునిచ్చారు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్ )సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనకై వందరోజుల ప్రచార ఉద్యమ గోడ పత్రికను ఆయన తన చాంబర్లో ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు లేని తెలంగాణ లక్ష్యం లో భాగంగా భద్రాద్రి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లా గా తెలంగాణలో కీర్తికెక్కేలా అధికారులు స్వచ్ఛంద సంస్థలు జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు . స్వయం సహాయక బృందాల వారు అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు మహిళలు ఈ బాల్య వివాహ నిర్మూలన ప్రచారోద్యమంలో కీలక భూమిక పోషించాలని మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధిస్తారని ఆయన పిలుపునిచ్చారు. ఆడపిల్లల సర్వతో ముఖాభివృద్ధికి బాల్య వివాహాలు అడ్డుగోడలు కాకూడదని,ఎవరైనా బాల్యవివాహాలను చేయడానికి ప్రయత్నించిన సహకరించిన చట్ట ప్రకారం శిక్ష అర్హులవుతారని హెచ్చరించారు బాలల యొక్క సమస్యలను 24 గంటలు పని చేసే చైల్డ్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలపాలని కోరారు. జిల్లా బాలలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు సంతోషకరమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో బాలలందరూ ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్ టీం సభ్యులు మాన్సింగ్, నాగులజ్యోతి, మోహన్ ,మౌనిక తదితరులు పాల్గొన్నారు

# రోడ్డుపై బైఠాయించిన రాజుపేట గ్రామస్తులు

- వందల కొద్ది లారీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులు
- గ్రామస్తులను బుజ్జగించే ప్రయత్నంలో పి.ఓ శంకర్ నాయక్
- మీడియాకు మొహం చాటేసిన టీజీ ఎండిసి పిఓ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు, నవంబర్ 14 (నిజం చెపుతాం):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో రాజుపేట గ్రామస్థులు మణుగూరు ఓ సి ప్రధాన రహదారి పై టెంట్ వేసి బైటాయించారు.గురువారం నుండి లారీలను వెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ రహదారిపై వెళ్ళవద్దు అంటూ ఆందోళన చేపట్టారు.రోజు వందల కొద్ది లారీలు ఈ రహదారి వెళ్తూ ఉండటంతో దుమ్ము ధూళి తో అనారోగ్యాలు పాలైన అధికారులు ఎవరూ ఇటువైపు చూడట్లేదని గ్రామస్తులు వాపోయారు. మైనింగ్ అధికారులు కాంట్రాక్టర్లు చేతులు కలిపి అక్రమంగా రాంపులకు అనుమతులు పొంది ఎదేచ్ఛగా ఇసుక తరలింపు జరుపుతున్నారని ఐదు ర్యాంపులకు సంబంధించిన ఇసుక లారీలు ఒకే రోడ్డు ద్వారా వెళ్లడం





ఏంటి అని గ్రామస్తులు ఆందోళనకు దిగారు.

### మీడియాకు మొహం చాటేసిన టీజీఎండీసీ పీవో..

మణుగూరు మున్సిపాలిటీలో శుక్రవారం రాజుపేట గ్రామస్తులు నడిరోడ్డు పై టెంట్ వేసి ఆందోళన చేస్తుండగా. దీంతో టీజీఎండిసి పీవో శంకర్ నాయక్, మణుగూరు సిఐ నాగబాబు, సింగరేణి అధికారులు



చేరుకొని గ్రామస్తులను బుజ్జగించే ప్రయత్నం చేశారు. ఇక ఇసుక లారీలు రావని చెప్పడంతో ఆందోళన విరమించారు. ఈ విషయమై మీడియా టీజీఎండిసి పివో శంకర్ నాయక్ ను వివరణ కోరగా ఎటువంటి సమాధానం చెప్పకుండా అక్కనుండి వెళ్లిపోయారు తదుపరి చరవాణి ద్వారా సంప్రదించగా స్పందించకపోవడం గమనార్హం.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం పట్ల హర్షం

- హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,
- డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.



పాలేరు, నేలకొండపల్లి. నవంబర్ 14 ( నిజం చెపుతాం న్యూస్ )14-11-2025 ఖమ్మం జిల్లా నేలకొండపల్లి లో జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నేలకొండపల్లి లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సంబరాల్లో రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.ఈసందర్భంగ వారు కార్యకర్తలతో కలిసి డ్యాన్స్ చేసి వారిలో ఉత్సాహం నింపారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి బాణాసంచా కాల్చి,మిఠాయిలు పంచుకున్నారుఈసందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్ధి నవీన్ యాదవ్ గెలుపు కు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలే కారణం అన్నారు. కేటీఆర్, హరీష్ రావు చేసిన తప్పుడు ప్రచారాలను జూబ్లీహిల్స్ ప్రజలు తిప్పికొట్టారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, రైతులకు రుణమాఫీ, ధాన్యానికి మద్దతు ధర తో పాటు బోనస్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్ ఇప్పుడు జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు దోహదం చేశాయని ఆయన పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశ్రాంతంగా పని చేశారాని ఆయన చెప్పారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపు ఖాయం అని ఆయన ధీమా వ్యక్తంచేశారు. నవీన్ యాదవ్ కు ఓట్లేసి గెలిపించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్ల కు ఆయన కృతజ్ఞత తెలిపారు.

## కావాలని తెచ్చుకున్నాం, జూబ్లీహిల్స్‌లో రాకపోతే, మేమున్నది ఎందుకు

- మండల యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ నజీర్

తిరుమలాయపాలెం నవంబర్ 14 నిజం చెపుతాం న్యూస్,,జూబ్లిహిల్స్ ఎన్నికల్లో గెలవడం ద్వారా కాంగ్రెస్ కి ప్రజల్లో ఉన్న నమ్మకం మరోసారి స్పష్టమైందని తిరుమలాయపాలెం మండల యువ కాంగ్రెస్ నాయకులు షేక్.నజీర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అఖండ మెజారిటీతో గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుందని మరోసారి రుజువైందన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల వైఫల్యాలను ఎండగడుతూ, రెండేళ్లలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించామని,ఇలాంటి తీర్పు ద్వారా అభివృద్ధిలో మరింత ముందుకు వెళ్తామని అన్నారు.బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్న బి ఆర్ ఎస్ గా జూబ్లిహిల్స్ ఎన్నికల్లో ఒక బీసీ వర్గానికి చెందిన నవీన్ యాదవ్ ను నిలబెట్టడం ద్వారా బీసీలపై నిజమైన కమిట్మెంట్ కాంగ్రెస్ పార్టీకి ఉందని మరోసారి రుజువైందని, ఎమ్మెల్యే గా ఎన్నికైన నవీన్ కుమార్ యాదవ్ కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ, జూబ్లీహిల్స్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ అబద్ధపు ప్రచారాలతో, సెంటిమెంట్ తో ఎన్ని రాజకీయాలు చేసినా జూబ్లిహిల్స్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని, ఇదే జోష్ లో రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామన్నారు.

## గోడౌన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.

పాలేరు, నేలకొండపల్లి. నవంబర్ 14 ( నిజం చెపుతాం న్యూస్ )14-11-2025 ఖమ్మం జిల్లా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ లోని గిడ్డంగుల సంస్థ గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి ఆకస్మికంగా తనకి చేశారు. గోడౌన్ లో నిల్వ ఉన్న సన్న బియ్యం నాణ్యతను, నిల్వలను తనిఖీ చేశారు. ఈ సన్న బియ్యాం రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్లును వారు క్షుణ్ణంగా పరిశీలించారు. ఎగుమతులు దిగుమతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు, బియ్యం నిల్వల్లో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.



## కోమ్మినేని సరోజని కి నివాళులు అర్పించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

- డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.

పాలేరు, ఆరెగూడెం. నవంబర్ 14 ( నిజం చెపుతాం న్యూస్ )14-11-2025 ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం ఆరెగూడెం గ్రామ మాజీ సర్పంచ్ కోమ్మినేని కృష్ణయ్య సతీమణి సరోజినీ మృతి పట్ల రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సంతాపం తెలియజేశారు. వారి భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్ బాబు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి



జెర్రిపోతుల అంజనీ, పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు, ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బోయిన వేణు తదితరులు పాల్గొన్నారు.

## నాటి బాలలే నేటి బావి భారత పౌరులు

తిరుమలాయపాలెం నవంబర్ 14 నిజం చెప్పుతం న్యూస్,,తిరుమలాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల లో నవంబర్ 14న జరిగిన బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రల్లో జీవించి అన్ని తరగతులు బోధించే ఉపాధ్యాయులను తరువాత ఆటపాటలతో గడుపుతూ నృత్యాలతో ఆనందంగా ఈ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ వేడుకలకు జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన



మాట్లాడుతూ పిల్లలు శారీరక, మానసిక, భావోద్వేగ, అభివృద్ధితోపాటు నిర్ణీత సబ్జెక్ట్ లలో అభ్యస ఫలితాలను సాధించాలని కోరారు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో కూసుమంచి మండలంలో అంబరాన్నంటిన సంబరాలు.

పాలేరు, కూసుమంచి. నవంబర్ 14 ( నిజం చెపుతాం న్యూస్ )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి 22 నెలల పాలనకి అద్దం పడుతూ నేడు జూబ్లీహిల్స్ ఉ ప ఎన్నిక ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో కూసుమంచి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాసంచా కాల్చి భారీ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ , గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభ్యర్థి గెలుపు



విషయంలో కీలక పాత్ర వహించారు. గడపగడప కు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని కార్యక్రమాలను జనాల్లోకి తీసుకొని వెళ్లారు. దాని ఫలితమే నేడు ప్రకటించిన ఫలితాలలో జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇన్చార్జి భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా మరియు మండల స్థాయి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుట్ట మల్లారంలో యాసంగి వరి సాగుపై అవగాహన

- రైతులతో క్షేత్ర సందర్శన చేసిన వ్యవసాయ అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు నవంబర్ 13 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల పరిధిలోని గుట్ట మల్లారం గ్రామంలో వ్యవసాయ అధికారులు యాసంగి వరి పంట సాగు చేస్తున్న రైతుల క్షేత్రాలను సందర్శించి పలు సూచనలు అందించారు. యాసంగి సీజన్‌లో స్వల్పకాలిక వరి రకాలను ఎంచుకోవాలని, 30 రోజుల లోపు వరి నారును నాటాలని తెలిపారు. అలాగే చదరపు మీటరుకు స్వల్పకాలిక రకాలైతే 44 కుదుళ్లు ఉండే విధంగా నాటాలని, నాటే లోతు రెండు అంగుళాలకు మించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎరువుల వినియోగంపై మాట్లాడిన అధికారులు, కాంప్లెక్స్ ఎరువులను చివరి దమ్ములోనే వేయాలని, వరి పిలక కట్టే దశలో యూరియాతో పాటు పొటాష్ ఎరువులు వేస్తే మంచి పిలకలు వస్తాయని తెలిపారు. జింకులోపం కనిపించిన



సందర్భంలో లీటర్‌కు 2 గ్రాముల జింకు సల్ఫేటు పిచికారి చేయాలని సూచించారు. దీంతో పంట దిగుబడి పెరుగుతుందని రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మణుగూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు, మండల వ్యవసాయ అధికారి రాహుల్ రెడ్డి, రైతులు బానోతు కోటేశ్వరరావు, తెల్లబోయిన సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా ఆరిఫా అండ్ రోషిని వృద్ధాశ్రమంలో మెడికల్ క్యాంప్

- సిడిపిఓ రేవతి ని వృద్ధులు శాలువాతో సత్కారం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ నవంబర్ 13 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం వయోవృద్ధుల వారోత్సవాల సందర్భంగా ఈరోజు ఆరిఫా అండ్ రోషిని రీమా వృద్ధాశ్రమంలో వృద్ధుల కోసం ప్రత్యేక మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెయింటినెన్స్ ఆఫీసర్‌గా సిడిపిఓ రేవతి హాజరయ్యారు.రేవతి ఆశ్రమంలోని రికార్డులు, గదులు, భోజన విధానం, వృద్ధులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం ఆమె ఆధ్వర్యంలో డాక్టర్ నాగరాజు చే వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వృద్ధులకు ఆరోగ్యంపై తగిన సలహాలు, సూచనలు అందించారు. ఈ



కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు, గవర్నమెంట్ హాస్పిటల్ ఏఎన్ఎమ్స్ వెంకట నరసమ్మ, లక్ష్మీ కుమారి, ఆశా వర్కర్ సావిత్రి పాల్గొన్నారు. ఆశ్రమ నిర్వాహకులు షహనాజ్ బేగం, మెహరాజ్ దంపతులు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన సిడిపిఓ రేవతి ని వృద్ధులు శాలువాతో ఘనంగా సత్కరించారు.



# న్యూడెమోక్రసీ,రైతు కూలీ సంఘం ఏఐకేయంఎస్ నాయకులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

**- న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అవునూరి మధు**

తిరుమలాయపాలెం నవంబర్ 14 నిజం చెప్పుతం న్యూస్,,- ఈనెల 13న రైతాంగ సమస్యలు పరిష్కారం కోరుతూ ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు శాంతియుతంగా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టిన అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులపై రఘునాధపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో కేసులు పెట్టడాన్ని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తీవ్రంగా ఖండిస్తుంది. తిరుమలాయపాలెం నవంబర్ 14 (మనం న్యూస్ )తిరుమలాయపాలెం మండలంలో పత్రిక విలేకరుల సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అవునురి మధు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణి అవలంబిస్తూ రైతులకి అందవలసిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక మద్దతు ధరలు లేక అనేక ఇబ్బందులు పడుతూ వారం రోజుల క్రితం కురిసిన ముంతా తుఫాను కారణంగా చేతికొచ్చిన పంట నేలపాలై తడిసి ముద్దయి రైతులు ఇబ్బంది పడుతుంటే అఖిల భారత రైతు కూలీ సంఘం



వారం రోజులుగా పంటలను పరిశీలన చేసి మండల కేంద్రాలలో రెవిన్యూ అధికారులను కలిసి జిల్లా కేంద్రంలో కలెక్టర్ గారిని కలిసి వ్యక్తిగత దరఖాస్తులతో నిన్న 13వ తారీకు నాడు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులను గాని పోలీస్ అధికారులను గాని ప్రభుత్వ కార్యాలయాలను గాని ధ్వంసం చేసినటువంటిది ఏమీ లేదు మా కార్యకర్తల పైన మా రైతాంగం నాయకత్వం పైన అక్రమంగా అన్యాయంగా కేసులు పెట్టి చట్టాన్ని తన చేతిలోకి తీసుకోవడం సరైనది కాదు అని ప్రజల పక్షాన రైతుల పక్షాన నిలబడి కొట్లాడే ఎర్రజెండా లాంటి పార్టీలకు మద్దతు తెలియజేయాల్సింది పోయి అక్రమంగా దౌర్జన్యంగా కేసులు పెట్టి నిర్బంధిస్తామని అంటే ప్రజా ఉద్యమాలను అనేక పార్టీలను కలుపుకొని ప్రజా సంఘాలను కలుపుకొని రైతు సంఘాలను కలుపుకొని రానున్న రోజులలో మరో ఉద్యమం చేయటం కూడా సిద్ధం అవుతామని వారు అన్నారు దేశరతగా మా నాయకత్వం పై పెట్టిన కేసులను ఎలాంటి షరతులు లేకుండా ఎత్తివేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ తిరుమలయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ డివిజన్ నాయకులు పోలే పొంగు నాగయ్య,గొర్రెపాటి వీరస్వామి,అచ్చా ఉప్పలయ్య,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు సుభహాన్ నాయకులు బ్రహ్మచారి,వెంకటేశ్వర్లు, షబ్బీర్,మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

# నేడు పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పర్యటన

తిరుమలాయపాలెం నిజం చెబుతాం న్యూస్,,మధ్యాహ్నం 12.00 గం.లకు సూర్యాపేట లోగల మన్నెం సదా శివ రెడ్డి గార్డెన్స్ లో వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదిస్తారు.తిరుమలాయపాలెం మండలం మధ్యాహ్నం 01.00 గం.లకు సుబ్లేడు క్రాస్ రోడ్ వద్ద నూతన షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 01.20 గం.లకు తెట్టెలపాడు గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శిస్తారు.మధ్యాహ్నం 01.45 గం.లకు ఎదుల్లచెరువు గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శిస్తారు.కూసుమంచి మండలంమధ్యాహ్నం 02.30 గం.లకు మంగళితండ గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శిస్తారు.మధ్యాహ్నం 02.45 గం.లకు రాజుపేట గ్రామంలో పలు కుటుంబాలను వ రా వు ర్శి స్తా రు . నే ల కొం డ వ ల్లి మండలంసాయంత్రం 03.10 గం.లకు రాజేశ్వరపురం గ్రామంలో నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారు.ఖమ్మం రూరల్ మండలం సాయంత్రం 03.40 గం.లకు గుర్రాలపాడు గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శిస్తారు.సాయంత్రం 04.00 గం.లకు మద్దులపల్లి గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శిస్తారు.సాయంత్రం 04.10 గం.లకు పొన్నేకల్ గ్రామంలో పలు కుటుంబాలను



పరామర్శిస్తారు.సాయంత్రం 04.25 గం.లకు కొండాపురం గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శిస్తారు.సాయంత్రం 04.40 గం.లకు ఆరెంపుల గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శిస్తారు.సాయంత్రం 04.50 గం.లకు బారుగూడెం గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శిస్తారు.సాయంత్రం 05.15 గం.లకు గొల్లగూడెం గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శిస్తారు.కనుక ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మీడియా ప్రతినిధులు హాజరు కాగలరు.

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

తుర్కపల్లి, నవంబర్ 14 (నిజం చెపుతాం) : ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు.శుక్రవారం తుర్కపల్లి మండలంలోని ములకలపల్లి గ్రామంలోని పిఎసిఎస్ వద్ల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సొసైటీలు ఐకెపి సెంటర్లను ప్రారంభించి ఇప్పటికీ వరి ధాన్యం కొనుగోలు నత్తనడకన నడుస్తున్నాయని వెంటనే వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్,



తలారి మాతయ్య, గుండెబోయిన వెంకటేశం, సిల్వేరు పెంటయ్య, జేరుపోతుల కరుణాకర్, కోట నాగరాజు, రైతులు గుండెబోయిన బాల మల్లయ్య, భూక్య బాలు, భూక్య లక్ష్మీ, భూక్య సాయి, పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ను అందజేసిన ఎస్సై




తుర్కపల్లి, నవంబర్ 14(నిజం చెపుతాం) :తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలోని ఆదరణ చిల్డ్రన్స్ హోమ్స్ లో బాలల దినోత్సవం సందర్భంగా ఎస్సై మహమ్మద్ తక్యుద్దీన్ విద్యార్థులతో కేక్ కట్ చేయించి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం పిల్లలకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేశారు పిల్లలు బాగా చదువుకొని సమాజంలో మంచి పేరు మంచి స్థాయిలో ఉండేలా భావి భవిష్యత్తుకు అడుగులు వేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గుగులోతు రవి, షేక్ మీరా హుస్సేన్, చేతరాజు శ్రీను, నరసింహులు,, విద్యార్థులు పాల్గొన్నారు.

# కివీస్‌పై భారత్ ఘన విజయం.. సెమీ ఫైనల్ బెర్త్ ఖరారు

**డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 53 పరుగుల తేడాతో గెలుపు**
**ఈ గెలుపుతో సెమీ ఫైనల్‌కు అర్హత సాధించిన టీమిండియా**
**పోరాడిన కివీస్ బ్యాటర్లు హాలిడే, గేజ్.. వృథా అయిన అర్ధ శతకాలు**
**శతకాలతో కదం తొక్కిన స్మృతి మంధాన, ప్రతీక రావల్**

మహిళల ఐసీసీ వన్డే ప్రపంచకప్‌లో భారత జట్టు అదరగొట్టింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో సమష్టిగా రాణించి న్యూజిలాండ్‌పై ఘన విజయం సాధించింది. వర్షం కారణంగా ఓవర్లు కుదించిన ఈ మ్యాచ్‌లో డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం 53 పరుగుల తేడాతో గెలిచి సెమీ ఫైనల్‌లో అడుగుపెట్టింది. భారత బ్యాటర్లు స్మృతి మంధాన (109), ప్రతీక రావల్ (122) శతకాలతో చెలరేగగా, కివీస్ బ్యాటర్లు బ్రూక్ హాలిడే (81), ఇసబెల్లా గేజ్ (65 నాటౌట్) పోరాడినా ఫలితం లేకపోయింది.ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత 49 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 340 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్ స్మృతి మంధాన కేవలం 95 బంతుల్లో 109 పరుగులు చేయగా, ప్రతీక రావల్ 134 బంతుల్లో 122 పరుగులతో నిలకడగా ఆడింది. చివర్లో జెమీమా రోడ్రిగ్స్ కేవలం 55 బంతుల్లోనే 76 పరుగులు చేసి అజేయంగా నిలవడంతో భారత్ భారీ స్కోరు సాధించింది.భారత ఇన్నింగ్స్ 48వ ఓవర్ తర్వాత వర్షం అంతరాయం కలిగించడంతో మ్యాచ్‌ను 49 ఓవర్లకు కుదించారు. అనంతరం న్యూజిలాండ్ లక్ష్య ఛేదనకు ముందు మరోసారి వర్షం పడటంతో డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం లక్ష్యాన్ని 44 ఓవర్లలో 325 పరుగులుగా నిర్ధారించారు.భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ సుజీ బేట్స్ (1) వికెట్‌ను క్రాంతి గౌడ్ తీయగా, దూకుడుగా ఆడుతున్న జార్జియా ప్లిమ్మర్ (30)ను రేణుకా సింగ్ పెవిలియన్ పంపింది. ప్రపంచకప్ తర్వాత రిటైర్ కానున్న కెప్టెన్ సోఫీ డివైన్ (6) కూడా విఫలం కావడంతో కివీస్ 59 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అమేలియా కెర్ (45) కాసేపు పోరాడినా, ఆమె ఔటయ్యాక జట్టు పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది.ఈ దశలో బ్రూక్ హాలిడే (81), ఇసబెల్లా గేజ్ (65 నాటౌట్) అద్భుతంగా పోరాడారు. ముఖ్యంగా గేజ్ కేవలం 39 బంతుల్లోనే తన తొలి వన్డే అర్ధ శతకాన్ని నమోదు చేసింది. వీరిద్దరూ పోరాడినప్పటికీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. చివర్లో భారీ షాట్‌కు యత్నించి హాలిడే ఔట్ కావడంతో కివీస్ ఆశలు ఆవిరయ్యాయి. దీంతో న్యూజిలాండ్ 44 ఓవర్లలో 8 వికెట్లకు 271 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత బౌలర్లలో రేణుకా సింగ్, క్రాంతి గౌడ్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు.

# ప్రయి'వేటు'కు పగ్గాలు!




ఎలాంటి అడ్డదారులు తొక్కయినా ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రయివేటుపరం చేయాలని పగ పట్టినట్టు పన్నాగాలకు తెగిస్తోంది కేంద్ర ప్రభుత్వం! ఈ ప్రయత్నాల వరసలో తాజా కుతంత్రమే బ్యాంకుల ఉన్నత స్థానాల్లో ప్రయివేటు వ్యక్తులను కూర్చోబెట్టాలని చేసిన నిర్ణయం. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ)లో మేనేజింగ్ డైరెక్టర్ (ఎమ్డీ) పదవిలోకి నేరుగా ప్రయివేటు వ్యక్తిని నియమించటం ద్వారా ఈ ప్రక్రియను ఆరంభించాలని కేంద్రం మార్గదర్శకాలు జారీ చేసింది. ఏ సంస్థలోనైనా దశాబ్దాలు తరబడిన అనుభవమూ, సంస్థాగతమైన అనుబంధమూ ఉన్న నిపుణులు ఉన్నత స్థానాల్లో నియమితులై, సంస్థ అభివృద్ధికి పాటు పడడం సహజం. మన ప్రభుత్వ బ్యాంకింగు రంగమూ ఇన్నేళ్లూ అలాగే నడుస్తూ, ఎదుగుతూ వచ్చింది. అలాంటి చోట ఆ సంస్థతో ఎలాంటి సంబంధమూ లేని వ్యక్తులను తీసుకొచ్చి, ఉన్నత స్థానాల్లో ఆసీనులను చేయటం ఎవరిని ఉద్ధరించటానికి? ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రయివేటు పెత్తనానికి గొడుగులెత్తటం ఎవరి ప్రయోజనాలు నెరవేర్చటానికి? మోడీ ప్రభుత్వం చాలా కాలంగా ప్రభుత్వ బ్యాంకులను ప్రయివేటుపరం చేయటానికి ఉబలాటపడుతోంది. మన దేశ నిర్దేశిత విధానాలు, బ్యాంకు ఉద్యోగ సంఘాలు అడ్డుపడుతుండటంతో- ఏదో ఒక రూపంలో తన పంతం నెగ్గించుకోవటానికి ఇప్పుడు కొత్త ఎత్తుగడ వేసింది. విదేశీ ఫైనాన్స్ సంస్థలకు, కార్పొరేటు శక్తులకు మన బ్యాంకులను అనుకూల వేదికలుగా మార్చటానికే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్న చట్టాల్లో ఎలాంటి మార్పులూ చేయకుండానే ఏకపక్షంగా ఉత్తర్వులివ్వటం రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందని బ్యాంకు సంఘాలు పేర్కొంటున్నాయి.దేశ సామాన్య ప్రజల వ్యాపార, వ్యవసాయ, మదుపు పొదుపు అవసరాలన్నిటినీ- అత్యంత ఆవశ్యకంగా నెరవేర్చే ఉద్దేశంతోనే బ్యాంకుల జాతీయాకరణ జరిగింది. ఆ దిశగా కృషి చేస్తూ జాతీయ బ్యాంకులు అంచెలంచెలుగా విస్తరించాయి. ఏటా రూ.250 లక్షల కోట్ల వ్యాపార లావాదేవీలను నిర్వహిస్తున్నాయి. ఇంత బలంగా, స్థిరంగా నడుస్తున్న బ్యాంకింగు రంగాన్ని నిర్వీర్యం చేయటానికి నయా ఉదారవాద కాలంలో చాలా అడ్డగోలు విధానాలు ప్రవేశించాయి. అనేక ప్రయివేటు, కార్పొరేటు బ్యాంకులు రంగంలోకి వచ్చాయి. అవన్నీ బడా బాబుల సేవలో తరిస్తుంటే- ఇప్పటికీ మధ్య తరగతికి, రైతాంగానికి, మహిళలకు తక్కువ వడ్డీ రుణాలను ప్రభుత్వ రంగ బ్యాంకులే సమకూరుస్తున్నాయి. వివిధ ప్రభుత్వ, ప్రయివేటు వ్యవస్థల స్థాపనకు, నిర్వహణకూ నిధులను అందిస్తున్నాయి. రాజకీయ అండ ఉన్న పారిశ్రామికవేత్తలు వేల కోట్ల రుణాలను ఎగవేయటం, ఆ మొత్తాలను బ్యాంకులు మాఫీ చేసి, ఉపశమనం కలిగించటం పాలక పెద్దల ఒత్తిళ్లతో సాగుతోంది. అలాంటి నిర్ణయాలకు ఎలాంటి అడ్డంకీ లేకుండా ఇప్పుడు తీసుకొచ్చిన ప్రయివేటు పెత్తనం ఉపయోగపడుతుంది.వడ్డించిన విస్తరి లాంటి ప్రభుత్వరంగ బ్యాంకింగ్‌లోకి ప్రవేశించటానికి విదేశీ ఫైనాన్స్ సంస్థలు చాలా కాలంగా ఆత్రుత పడుతున్నాయి. మన బ్యాంకింగ్‌లో విదేశీ సంస్థలకు 15 శాతం వరకూ వాటా ఉండొచ్చనన్న సడలింపును ఉదారవాద విధానాల్లో భాగంగా తీసుకొచ్చారు. ఇప్పుడు దానిని కూడా తోసిరాజని ఐడిబిడిని ఒక విదేశీ సంస్థకు అమ్మటానికి ఇటీవల ప్రయత్నాలు జరిగాయి. కేథలిక్ సిరియన్ బ్యాంకులో 51 శాతం వాటాలను ఫెయిర్ ఫాక్స్ అనే విదేశీ సంస్థ రూ.1200 కోట్లకు కైవశం చేసుకొంది. కొద్ది రోజులకే తన వాటాలో 9.72 శాతాన్ని రూ.600 కోట్లకు అమ్ముకొంది. లాభాల కోసమే పెట్టుబడి అన్న వ్యాపార సంచలత మన బ్యాంకింగ్ వ్యవస్థ సామాజిక బాధ్యతను చాలా వేగంగా నిర్వీర్యం చేసే ప్రమాదం ఉంది. 2008 నాటి అమెరికా సంక్షోభంలో బ్యాంకుల పతనం గురించి తెలిసిందే! అప్పట్లో ఆ సెగ ఎంతమాత్రం మన దేశానికి తగలకపోటానికి కారణం సుస్థిరమైన, భద్రమైన మన బ్యాంకింగ్ విధానమే! విదేశీ సంస్థలకు, కార్పొరేట్లకు స్థానం కల్పిస్తే ఆ భద్రతకు భంగం కలుగుతుంది. ప్రజలతో, రైతులతో, చిన్న వ్యాపారులతో ఉన్న సహకార బంధం తెగిపోయే ప్రమాదం కూడా ఉంది. కాబట్టి- బ్యాంకులను నిర్వీర్యం చేసే ప్రయివేటు చొరబాటును ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలి.మన దేశ నిర్దేశిత విధానాలు, బ్యాంకు ఉద్యోగ సంఘాలు అడ్డుపడుతుండటంతో- ఏదో ఒక రూపంలో తన పంతం నెగ్గించుకోవటానికి ఇప్పుడు కొత్త ఎత్తుగడ వేసింది. విదేశీ ఫైనాన్స్ సంస్థలకు, కార్పొరేటు శక్తులకు మన బ్యాంకులను అనుకూల వేదికలుగా మార్చటానికే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్న చట్టాల్లో ఎలాంటి మార్పులూ చేయకుండానే ఏకపక్షంగా ఉత్తర్వులివ్వటం రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందని బ్యాంకు సంఘాలు పేర్కొంటున్నాయి.దేశ సామాన్య ప్రజల వ్యాపార, వ్యవసాయ, మదుపు పొదుపు అవసరాలన్నిటినీ- అత్యంత ఆవశ్యకంగా నెరవేర్చే ఉద్దేశంతోనే బ్యాంకుల జాతీయాకరణ జరిగింది. ఆ దిశగా కృషి చేస్తూ జాతీయ బ్యాంకులు అంచెలంచెలుగా విస్తరించాయి. ఏటా రూ.250 లక్షల కోట్ల వ్యాపార లావాదేవీలను నిర్వహిస్తున్నాయి. ఇంత బలంగా, స్థిరంగా నడుస్తున్న బ్యాంకింగు రంగాన్ని నిర్వీర్యం చేయటానికి నయా ఉదారవాద కాలంలో చాలా అడ్డగోలు విధానాలు ప్రవేశించాయి. అనేక ప్రయివేటు, కార్పొరేటు బ్యాంకులు రంగంలోకి వచ్చాయి. అవన్నీ బడా బాబుల సేవలో తరిస్తుంటే- ఇప్పటికీ మధ్య తరగతికి, రైతాంగానికి, మహిళలకు తక్కువ వడ్డీ రుణాలను ప్రభుత్వ రంగ బ్యాంకులే సమకూరుస్తున్నాయి.

# ఆఖరికి దీనిపైనా వైసీపీ ఫేక్ ప్రచారం చేస్తోంది: మంత్రి పయ్యావుల

ర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ప్రతిపక్ష వైసీపీ నీచ రాజకీయాలు చేస్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బాధిత కుటుంబాలు తీవ్ర దుఃఖంలో ఉంటే, వైసీపీ మాత్రం శవ రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. శుక్రవారం అనంతపురంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రమాదానికి గురైన బస్సు ఫిట్‌నెస్, పర్మిట్లపై వైసీపీ నాయకులు నకిలీ పత్రాలను సృష్టించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కేశవ్ విమర్శించారు. మార్చి నెలలో ఇచ్చిన ఒక సర్టిఫికెట్‌ను చూపిస్తూ, బస్సుకు అర్హత లేదని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. వాస్తవానికి ఆ బస్సుకు 2027 వరకు పర్మిట్ చెల్లుబాటులో ఉందని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన అసలు పత్రాలను ఆయన మీడియా ముందు ప్రదర్శించారు."బాధిత కుటుంబాలు కన్నీరుమున్నీరుగా విలపిస్తుంటే, వారికి అండగా నిలవాల్సింది పోయి.. ఇలాంటి సమయంలో రాజకీయ లబ్ధి కోసం పాకులాడటం సిగ్గుచేటు" అని పయ్యావుల కేశవ్ ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ చేస్తున్న ఈ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆ రెండు తప్ప, గూగుల్ ఎకోసిస్టం ఉత్పత్తులు అసాధ్యమేమీ కాదు:

# పర్‌ప్లెక్సిటీ సీఈవో అరవింద్ శ్రీనివాస్

**- స్పందించిన అరవింద్ శ్రీనివాస్**
**- గూగుల్ మ్యాప్స్, యూట్యూబ్‌ను దాటడం అత్యంత కష్టం, అసాధ్యమని వెల్లడి**
**- మిగతా ఉత్పత్తులు కష్టమైనా అసాధ్యమేమీ కాదన్న అరవింద్ శ్రీనివాస్**

గూగుల్ ఎకోసిస్టంలోని పలు ఉత్పత్తులను మళ్లీ క్రియేట్ చేయడం కష్టమే అయినప్పటికీ, అసాధ్యం కాదని ఏఐ ఆధారిత సెర్చింజన్ 'పర్‌ప్లెక్సిటీ' సీఈవో అరవింద్ శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. అయితే, గూగుల్ మ్యాప్స్, యూట్యూబ్‌లను అధిగమించడం మాత్రం అత్యంత కష్టమని, అది అసాధ్యం కూడా కావచ్చని ఆయన పేర్కొన్నారు.మిగిలిన గూగుల్ ఉత్పత్తులు కష్టమైనప్పటికీ అసాధ్యం కాదని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. గూగుల్ ఉత్పత్తులను ఉద్దేశించి ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.గూగుల్ ఎకోసిస్టంలోని యాప్స్ జాబితాను ఒక యూజర్ పోస్ట్ చేస్తూ, ఏ స్టార్టప్ కూడా వీటిని ఓడించలేదని పేర్కొన్నాడు.దీనికి సమాధానంగా అరవింద్ శ్రీనివాస్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. దీనిపై నెటిజన్లు భిన్నంగా స్పందించారు. కొంతమంది గూగుల్ ఎకోసిస్టంను ఎందుకు భర్తీ చేయలేమో వివరిస్తే, మరికొందరు భవిష్యత్ టెక్ మార్పులపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.





## ఆ సినిమా తర్వాత దేశంలో సగం మంది
# నన్ను చంపాలనుకున్నారు

విలక్షణమైన కథలతో ప్రేక్షకులను ఆకట్టుకునే నటి అదా శర్మ తాను ఎదుర్కొన్న తీవ్రమైన బెదిరింపుల గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. 2023లో విడుదలై దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన 'ది కేరళ స్టోరీ' సినిమా తర్వాత దేశంలో సగం మంది తనను చంపాలని చూశారని ఆమె తాజాగా వెల్లడించారు. ఆ సమయంలో మిగతా సగం మంది తనకు మద్దతుగా నిలిచి కాపాడారని తెలిపారు. ఈ విషయంపై అదా శర్మ మాట్లాడుతూ, "రిస్క్‌తో కూడిన పాత్రలు చేసినప్పుడే కెరీర్‌కు విలువ వస్తుంది. నేను '1920' సినిమాతో పరిశ్రమలోకి వచ్చాను. నా తొలి చిత్రమే ఒక పెద్ద సాహసం.

# పెళ్లికి ఎక్స్‌పైరీ డేట్ ఉండాలి: కాజోల్ సంచలన వ్యాఖ్యలు



సీనియర్ బాలీవుడ్ నటి కాజోల్ వివాహ వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారితీశాయి. పెళ్లికి కూడా ఓ 'ఎక్స్‌పైరీ డేట్' (గడువు తేదీ), 'రెన్యువల్ ఆప్షన్' (పునరుద్ధరణ అవకాశం) ఉండాలని ఆమె పేర్కొనడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ముఖ్యంగా 26 ఏళ్లుగా వైవాహిక బంధంలో కొనసాగుతున్న ఆమె ఇలాంటి అభిప్రాయం వ్యక్తం చేయడం హాట్ టాపిక్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. ట్వింకిల్ ఖన్నా, కాజోల్ కలిసి నిర్వహిస్తున్న 'టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్' అనే సెలబ్రిటీ టాక్ షో తాజా ఎపిసోడ్‌కు నటులు విక్కీ కౌశల్, కృతి సనన్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్వింకిల్ ఖన్నా "వివాహానికి గడువు తేదీ, రెన్యువల్ ఆప్షన్ ఉండాలా?" అని ప్రశ్నించారు. దీనికి విక్కీ, కృతి, ట్వింకిల్ 'వద్దు' అని చెబుతూ రెడ్ జోన్‌లో నిలబడగా, కాజోల్ మాత్రం 'అవును' అంటూ గ్రీన్ జోన్‌లోకి వెళ్లి అందరినీ ఆశ్చర్యపరిచారు.వెంటనే ట్వింకిల్ ఖన్నా సరదాగా "అది పెళ్లి.. వాషింగ్ మెషీన్ కాదు కదా!" అని చమత్కరించారు. దీనికి కాజోల్ బదులిస్తూ, "నేను నిజంగానే అలా అనుకుంటున్నాను. మనం సరైన సమయంలో సరైన వ్యక్తినే పెళ్లి చేసుకుంటామని ఎవరు హామీ ఇస్తారు? గడువు ఉంటే ఎక్కువ కాలం బాధపడాల్సిన అవసరం ఉండదు. అలాగే, రెన్యువల్ ఆప్షన్ ఉంటే ఆ బంధానికి కొత్త అర్థం వస్తుంది" అని తన అభిప్రాయాన్ని స్పష్టంగా వివరించారు.


# తపనతో చేసిన సినిమా ఇది

కృష్ణ బురుగుల, ధీరజ్ ఆత్రేయ, మణి వక్కా, రామ్ నితిన్ ప్రధాన పాత్రల్లో మౌంట్ మెరు పిక్చర్స్ నిర్మిస్తున్న యూత్‌ఫుల్ క్రేజీ ఎంటర్‌టైనర్ 'జిగ్రీస్'. హరీశ్‌రెడ్డి ఉప్పుల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి కృష్ణ వోడపల్లి నిర్మాత. ఈ సినిమా నవంబర్ 14న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గురువారం ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ ఈవెంట్‌కు సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సందీప్‌రెడ్డి వంగా మాట్లాడుతూ.. "ఇలాంటి సినిమా చేయడానికి యూనిట్ అందరికీ ఒక పిచ్చి కావాలి. సినిమా మ్యూజిక్ చార్ట్ బస్టర్ అయ్యింది. సినిమా కూడా చాలా బాగుంటుందని అనుకుంటున్నా. సెన్సార్, ప్రివ్యూ రిపోర్ట్స్ జనరల్ చాలా జెన్యూన్‌గా అనిపించింది. ఆ ఆదరణ థియేటర్లలో కూడా లభించాలని కోరుకుంటున్నా. చాలా పిచ్చితో కష్టపడి తీశారు. 'అర్జున్‌రెడ్డి' నేను ఎలా తీశానో అంతకంటే ఎక్స్‌ట్రీమ్‌గా తీశారు.దానికోసం అయినా సినిమా బాగా ఆడాలి. హీరో డైరెక్టర్‌తో సంబంధం లేకపోయినా ఏదో ఒక ఎలిమెంట్ నచ్చితే ఆడియన్స్ థియేటర్స్‌కి వెళ్లి చూస్తారు. అది మన తెలుగు ఆడియన్స్ స్పెషాలిటీ. ఈ సినిమా కూడా థియేటర్స్‌కి వెళ్లి చూడాలని కోరుకుంటున్నా" అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో యాక్టర్స్ కృష్ణ బురుగుల, ధీరజ్, మణి, డైరెక్టర్ హరీశ్‌రెడ్డి, ప్రొడ్యూసర్ కృష్ణ, చిత్రబృందం పాల్గొన్నారు.



# కొత్తగా మరో బిజినెస్ ప్రారంభించిన సమంత

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ఒకవైపు నటిగా రాణిస్తూనే, మరోవైపు వ్యాపార రంగంలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. అనారోగ్యం కారణంగా కొంతకాలం సినిమాలకు విరామం తీసుకున్న ఆమె, ఇప్పుడు మళ్లీ కెరీర్‌లో దూసుకెళ్తున్నారు. వరుసగా చిత్రాలకు సంతకాలు చేయడమే కాకుండా, నిర్మాతగానూ మారారు. తాజాగా వ్యాపార రంగంలో మరో కొత్త అడుగు వేశారు.సమంత తాజాగా 'ట్రూలీ స్మా' పేరుతో తన కొత్త క్లాతింగ్ బ్రాండ్‌ను ప్రారంభించారు. ఈ



విషయాన్ని ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు. 'ఒక కొత్త అధ్యాయం మొదలైంది' అనే క్యాప్షన్‌తో ఓ ప్రమోషనల్ వీడియోను పంచుకున్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ కామెంట్లు పెడుతున్నారు "వ్యాపారవేత్తగా కూడా సమంత విజయం సాధించాలి" అంటూ తమ మద్దతు ప్రకటిస్తున్నారు.

# ప్రదీప్ రంగనాథన్ హీరోగా 'డ్యూడ్'

ప్రేమకథలకు యూత్ ఆడియన్స్ సపోర్ట్ ఎప్పుడూ ఉంటుంది. ప్రేమకథలో ఫీల్ ఉండాలే గానీ, వాళ్లు ఆ కంటెంట్ కి కటౌట్ పెట్టేస్తారు. వందల కోట్ల వసూళ్లను ముట్టజెప్పేస్తారు. అలాంటి సినిమాల జాబితాలోనే 'డ్యూడ్' కూడా చేరిపోయింది. ప్రదీప్ రంగనాథన్ .. మమిత బైజు జంటగా నటించిన ఈ సినిమా, అక్టోబర్ 17వ తేదీన థియేటర్లకు వచ్చింది. 35 కోట్లతో నిర్మించిన ఈ సినిమా, చాలా తేలికగా 100 కోట్లను వసూలు చేసి పెట్టింది.



కీర్తీశ్వరన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను, కొత్త కోణంలో ఆవిష్కరించారు. కథలోని కొత్త పాయింట్ యూత్ కి ఎక్కేసింది. అలాంటి ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ ఫ్లాట్ ఫామ్ పైకి రావడానికి సిద్ధమవుతోంది.



## వివాదాస్పద సినిమాపై
# అక్కినేని కోడలు శోభిత ప్రశంసలు

టాలీవుడ్ హీరో అక్కినేని నాగచైతన్య భార్య, నటి శోభిత ధూళిపాళ ఇటీవల ఓటీటీలో విడుదలైన ఓ వివాదాస్పద తమిళ చిత్రంపై ప్రశంసల వర్షం కురిపించారు. సినిమా చూసి తాను ఎంతో చలించిపోయానని, ముఖ్యంగా అమ్మాయిలందరూ తప్పకుండా చూడాలని కోరుతూ తన సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. వివరాల్లోకి వెళ్తే, ప్రముఖ కోలీవుడ్ దర్శకుడు వెట్రిమారన్ నిర్మాణంలో 'బ్యాడ్ గర్ల్' అనే చిత్రం తెరకెక్కింది. వర్ష భరత్ కుమార్ ఈ సినిమాతో దర్శకురాలిగా పరిచయమయ్యారు. సామాజిక కట్టుబాట్ల మధ్య స్వేచ్ఛగా జీవించాలని ఆరాటపడే ఓ మధ్యతరగతి యువతి కథగా ఈ చిత్రాన్ని రూపొందించారు అయితే, టీజర్ విడుదల సమయంలో బ్రాహ్మణ సమాజాన్ని కించపరిచేలా సన్నివేశాలు ఉన్నాయంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి.



# ఇకపై అలాంటి పాత్రలు చేయను: మీనాక్షి చౌదరి

టాలీవుడ్‌లో వరుస అవకాశాలతో దూసుకెళుతున్న యువ హీరోయిన్ మీనాక్షి చౌదరి తన కెరీర్ విషయంలో ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. భవిష్యత్తులో పిల్లల తల్లిగా కనిపించే పాత్రలు చేయబోనని ఆమె తేల్చి చెప్పారు. 'హిట్ 2' చిత్రంతో భారీ విజయాన్ని అందుకుని, ఆపై 'గుంటూరు కారం'లో మహేశ్ బాబు సరసన మెరిసిన ఈ బ్యూటీ, ప్రస్తుతం ఇండస్ట్రీలో బిజీగా రాణిస్తున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన మీనాక్షి, తన సినీ ప్రయాణం గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.